ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం 2లో

లోక్‌సభ ఎన్నికలకు బిజెపి ఇన్‌చార్జిల నియామకం 7లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ f: fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 340 పేజీలు : 10+4 వెల : 6.50




భారీగా ఉద్యోగాలు..

# త్వరలోనే మెగా డీఎస్సీ



## 11,700 పోస్టుల భర్తీకి కసరత్తు

### ఎన్నికలకు ముందే అదనపు నోటిఫికేషన్

### సంవత్సరాంతానికి ఎంపిక ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టుల కోసం మెగా డీఎస్సీని నిర్వహించడానికి సిద్ధమవుతోంది. సుమారు 11,700 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమయింది. అయితే ఇప్పటికే 5089 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి గతంలో నోటిఫికేషన్‌ను జారీ చేశారు. దీంతో అదనంగా పోస్టులను చేర్చనున్న నేపథ్యంలో అదనపు నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన అదనపు నోటిఫికేషన్‌ను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వాస్తవంగా రాష్ట్రంలో 1.20 లక్షల టీచర్ పోస్టులు మంజూరు అయ్యాయి. వాటిలో ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. సుమారు17వేల పోస్టులు మంజూరు పోస్టులు ఖాళీగాఉన్నాయి. అయితే ఈమొత్తం పోస్టులను భర్తీ చేయడం లేదు. అందుకు కారణంగా రాష్ట్రంలో విద్యార్థి, ఉపాధ్యాయుల రేషియో ప్రకారంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న 28వేలకు పైగాస్కూల్స్‌లో ప్రస్తుతం 23 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 23 లక్షల మంది విద్యార్థులకు రేషియో ప్రకారం 1.15లక్షల మంది ఉపాధ్యాయులు అవసరం. ప్రస్తుతం 1.03 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వారు కాకుండా అదనంగా మరో 12 వేల మంది ఉపాధ్యాయులు అవసరం ఉంటారు. కాబట్టి వారి భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఉపాధ్యాయుల భర్తీకి సంబంధించిన అదనపు నోటిఫికేషన్‌ను పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపుగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంటే ఫిబ్రవరి నెలాఖరులోగా ఉపాధ్యాయుల భర్తీకి సంబంధించిన అదనపు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ముందుగా నోటిఫికేషన్‌ను ≫2

# 'గ్యారంటీ'ల సబ్‌కమిటీ

### చైర్మన్‌గా డిప్యూటీ సిఎం భట్టి, సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి

### దరఖాస్తుల డేటా ఎంట్రీ, విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ ఆమోదం

### వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు, 40 రోజుల్లో అమలు చేస్తామని చెప్పలేదు

### ఈ నెలాఖరు వరకు దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి: మంత్రి పొంగులేటి



సోమవారం హైదరాబాద్‌లో ప్రజా పాలనపై నిర్వహించిన సమీక్షలో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 8:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల అమలు చేసే నిమిత్తం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మంత్రివర్గ ఉప సంఘానికి చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. కాగా గతనెల 28వ తేదీ నుండి ఈ నెల 6వ తేదీవరకూ రాష్ట్ర వ్యాప్తంగా 16,392 పంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలనలో 1,24,85,383 దరఖాస్తులువచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు ఉన్నాయి. ఈ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన ఆన్ లైన్‌లో డేటా ఎంట్రీ ప్రక్రియ సాగుతోంది. ఈ డేటా ఎంట్రీ కార్యక్రమంలో ఈ నెల 30వ తేదీ వరకూ కొనసాగనుంది. కాగా, అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. సోమవారం ప్రజాపాలనపై సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కేబినెట్ సమీక్ష ముగిసిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని తాము ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేలమంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ ≫2



# బరిలోకి సోనియా!

### గట్టిపట్టుతో రాష్ట్ర కాంగ్రెస్

### గాంధీ కుటుంబసభ్యులు మళ్లీ తెలంగాణకు రావాలని డిమాండ్

### నల్లగొండ, ఖమ్మం సెగ్మెంట్లను ఎంపిక చేసిన పిసిసి

### కరీంనగర్ వేదికగా తెలంగాణ సెంటిమెంట్ రగిలించడానికి కసరత్తు

**హైదరాబాద్,జనవరి 8,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీని ఎలాగైనా లోక్‌సభ ఎన్నికలలలో తెలంగాణ రాష్ట్రం నుంచి బరిలో దింపాలని పట్టుదలతో ఉన్నది. సోనియగాంధీని మెప్పించి ఒప్పించగలిగితే తెలంగాణ ప్రదేశ్ కోరిక ఫలించవచ్చు. తెలంగాణ కాంగ్రెస్ ఒత్తిడికి తలొగ్గి సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే గాంధీ కుటుంబం నుంచి తెలంగాణలో పోటీ చేసిన రెండో వ్యక్తిగా ఆమె పేరు కూడా చరిత్రలో నిలిచిపోతుంది. ఇందిరాగాంధీ మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 1980లో ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు కీలక భూమిక నిర్వహించిన సోనియాగాంధీ పట్ల తెలంగాణ ప్రజలకు అనురాగం వుంది.సోనియాగాంధీ పట్టుదలగా వ్యవహరించకపోతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదని ప్రజల్లో బలమైన నమ్మకం ఉంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కూడా అసెంబ్లీలో సోనియాగాంధీ చొరవ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఉద్యమంలో వ్యవహరించిన ఉదారత కారణంగా సునాయాసంగా తెలంగాణలో ఎక్కడి నుంచైనా గెలిచే అవకాశాలు వున్నాయని రాజకీయ పరిశీలకులు కూడా భావిస్తున్నారు. 2024లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని టిపిసిసి కోరడానికి ఇదే బలమైన కారణం కూడా. ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏళ్ళు పోరాటం చేసినా ఫలించలేదని సోనియాగాంధీ కృషివల్లనే ఇది సాధ్యమైందని ఆమెకు తెలంగాణ ప్రజలు కృతజ్ఞత చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వడానికి ఆమె ఇక్కడి నుంచి పోటీ చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి కూడా వ్యక్తం అవుతున్నది. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటి, టిపిసిసి కార్యనిర్వాహక కమిటి సమావేశంలో కూడా ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏకగ్రీవ తీర్మాణం చేశారు. కాంగ్రెస్ మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలని భావిస్తే సోనియాగాంధీ గుండెల్లో ప్రత్యేక స్థానం ఉన్న కరీంనగర్ నియోజకవర్గం కూడా ఎంచుకోవచ్చు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ఇస్తామని బలమైన సందేశం అంబెద్కర్ స్టేడియం నుంచి పంపారు. సోనియా గాంధీకి రాయబరేలీ లోక్‌సభ స్థానంపై ఉన్న సెంటిమెంట్ కుటుంబ అనుబంధం వల్ల ఆమె తెలంగాణలో పోటీ చేసేందుకు వెనుకాడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. అయితే తెలంగాణ కాంగ్రెస్ ఒత్తిడికి తలవొగ్గిన సోనియాగాంధీ ప్రియాంక గాంధీని తెలంగాణకు పంపే అవకాశం ఉంది. తెలంగాణలో పోటీ చేసే ప్రతిపాదనపై సోనియాగాంధీ ఇంకా స్పష్టమైన నిర్ణయం చెప్పకపోవడంతో కాంగ్రెస్‌లో అనిశ్చితి నెలకొంది. మొత్తానికి 2024లో ఇందిరాగాంధీ తరువాత ఆమె కుటుంబసభ్యులు ఎవరో ఒకరు తెలంగాణలో పోటీ చేయడం ఖాయమనీ సంకేతాలు వెలువడ్డాయి.దీనితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతర సీనియర్ మంత్రులు కలిసి ప్రస్తుతానికి రెండు సురక్షితమైన లోక్‌సభ స్థానాలు గాంధీ కుటుంబం కోసం ఎంపిక చేసి పెట్టారు. ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గాలలో ఏదో ఒకటి గాంధీ ≫2



బిల్కిస్‌బానో కేసు

# 11 మంది క్షమాభిక్ష రద్దు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 8:** గుజరాత్‌లో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబసభ్యుల హత్య కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ ఖైదీలకు రెమిషన్ (శిక్షాకాలం తగ్గింపు) మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఆ 11 మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బివి నాగరత్న, ≫2

# 26 నుంచి రేవంత్ మళ్లీ జిల్లాల బాట

### ఇంద్రవెల్లి నుంచి ఎన్నికల శంఖారావం

### ఐదు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జనవరి 8,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లోక్‌సభ ఎన్నికల శంఖారావం ఇంద్రవెళ్ళి నుంచి పూరించనున్నది. గతంలో టిపిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ బహిరంగసభ రేవంత్‌రెడ్డి నిర్వహించారు.సోమవారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో ఆదిలాబాద్,నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్,హైదరాబాద్ నేతలు ఐదు జిల్లాల ఇంచార్జీ మంత్రులు, ఎమ్మెల్యేలతో టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమైనారు. నేతలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీగెలుపుకు టీమ్‌వర్క్ చేయాలని బూత్‌లెవల్ కార్యకర్తలతో సమన్వయంతో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో కనిష్టం 12 లోక్‌సభ ఎంపి స్థానాలు గెలుచుకోవాలని ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లక్ష్యంగా నిర్ధేశించారు. ఆదిలాబాద్ జిల్లాలో తొలి బహిరంగసభ నిర్వహించడంతోపాటు ఇంద్రవెల్లి అమర వీరుల స్మారక స్మృతి వనం కోసం శంఖుస్థాపన చేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు సూచనలు చేశారు. ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామని సిఎం తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యత ఉమ్మడిజిల్లాల ఇంచార్జీ మంత్రులదే అని ఆయన అన్నారు.సంక్షేమం అభివృద్ధిలో అందరు భాగస్వాములే అని సిఎం బాధ్యతలు పంపిణీ చేశారు.26తరువాత ఎమ్మెల్యేకు కూడా అందుబాటులో వుంటానని అన్నారు. వారానికి మూడు రోజులు సాయంత్రం 4నుంచి 6గంటల వరకు ఎమ్మెల్యేలకు అందుబాటులో వుంటానని ఆయన తెలిపారు. గత సిఎంలా నేను ప్రజలకు ప్రజాప్రతినిధులకు దూరంగా వుండనని ప్రజల్లో ఉంటూ వారికి సేవలు చేస్తానని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కార్యకర్తలను కోరారు. అసెంబ్లీ కంటే ఎక్కు ఓట్లశాతం పొందాలని ఆయన దిశనిర్ధేశించారు.

**ఏడు పార్లమెంట్ స్థానాలపై సమీక్ష : సీతక్క**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడు లోక్‌సభ స్థానాలపై సమీక్ష చేశారని ఈనెల 26 నుంచి జిల్లాల పర్యటన ఇంద్రవెల్లితో ప్రారంభిస్తారని తెలిపారు. మొదట ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో చర్చ జరిగిందని బలాలు బలహీనతలపై కూలంకశంగా చర్చించడమే కాకుండా ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు వివరించారని సమావేశం అనంతరం ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ మహిళాశిశుసంక్షేమం మంత్రి సీతక్క తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాపై రేవంత్‌కు ప్రత్యేక ప్రేమ ఉందని ఆమె తెలిపారు. అభివృద్ధికి ఆమడదూరంలో వున్న ఆదిలాబాద్‌ను అభివృద్ధిచేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు ≫2

# వేగంగా బియ్యం పంపిణీ

### 31లోగా లక్ష్యం పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ)కు జనవరి 31వ తేదిలోగా బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో సచివాలయంలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టిసారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలన్నారు. పౌరసరఫరాల శాఖ నుంచి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడి కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని ≫2



# లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు

### నిజామాబాద్ సెగ్మెంట్ సన్నాహక సమావేశంలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం, ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండాల్సిందేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రమారావు అన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే,నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో ఓట్ల పరంగా బిఆర్ఎస్ మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉందని, గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలమని వివరించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు,కార్యకర్తలకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, ప్రాతినిధ్యం కోసం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా కొట్లాడితే విజయం సాధించగలమని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్‌కు గెలుపు ఓటములు కొత్త కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చి, ఇప్పటికే పలు హామీలపై మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేశారనే కెటిఆర్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు,శ్వేతపత్రాల పేరుతోమ తప్పించుకునే ≫2

# నల్లగొండ 'హస్త'గతం

### మున్సిపల్ చైర్మన్ మందడిపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### కొత్త చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్ గౌడ్

### తాత్కాలిక చైర్మన్‌గా రమేష్‌గౌడ్



సోమవారం నల్లగొండ మున్సిపల్ సమావేశ దృశ్యం

**నల్లగొండ అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త:** నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు సమక్షంలో సోమవారం నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బిఆర్ఎస్‌కు 5ఓట్లు వచ్చాయి. పట్టణానికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పిల్లిరామరాజు యాదవ్ తటస్థంగా ఉండగా, బిజెపిఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో బిఆర్ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బిజెపి 6, ఎంఐఎం ఒకటి, స్వతంత్రులు ఒకరు చొప్పున కౌన్సిలర్లు, 2020 మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందారు. అయితే గత నెలలో నిర్వహించిన శాసన సభ ఎన్నికల తరువాత మరో ఆరుగురితో పాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్ సైదిరెడ్డి పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై సోమవారం నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు ≫2


రాజ్యసభ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా సోమవారం నామినేషన్ దాఖలు చేసిన స్వాతి మలివాల్

# లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు

డ్రామాలు చేస్తున్నారని కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ప్రజల కోసం ఉద్దేశించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను,వాస్తం పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. దళితబంధు,బీసీ బంధు,గృహలక్ష్మీ,ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే,ఆయా లబ్ధిదారులతో కలిసి తమ పార్టీ పోరాటం చేస్తుందని కెటిఆర్ తెలిపారు. పేదలు,దళితులు,బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే,బిఆర్ఎస్ తరఫున కార్యకర్తలు కొట్లాడదామని కెటిఆర్ పేర్కొన్నారు. రైతుబంధు డబ్బులు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను ఇబ్బంది పెట్టేలా లైన్లలో నిలబెట్టే దుస్థితి ఆ పార్టీ తీసుకొచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరు, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని కెటిఆర్ సూచించారు. పార్టీ పనితీరు పరంగా కూడా కొన్ని మార్పులు,చేర్పులు అవసరమని కెటిఆర్ తెలిపారు. ఈ మేరకు కార్యకర్తల ఆకాంక్షలను అనుగుణంగా ఖచ్చితంగా మార్పుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం గతంలో అయినా,భవిష్యత్‌లోనైనా కొట్లాడేది భారత రాష్ట్ర సమితి మాత్రమేనని కెటిఆర్ స్పష్టం చేశారు.

అప్పులు శ్వేతపత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తున్నారని ఆక్షేపించారు. పేదల కోసం ఉద్దేశించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. దళితబంధు,బీసీ బంధు,గృహలక్ష్మీ,ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్ధిదారులతో బిఆర్ఎస్ పోరాటం చేస్తోందని హెచ్చరించారు. రైతుబంధు డబ్బులు వేయకుండా ప్రభుత్వం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ,వాటిని ప్రజలలోకి తీసుకెళ్లాలని నేతలను,కార్యకర్తలను కెటిఆర్ కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కె.కేశవరావు,మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి మాజీ చైర్మన్ మధుసూదనాచారి, ఎంపీ కెఆర్ సురేష్‌రెడ్డి,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలతో పాటు నిజామాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు,నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు,పార్టీ ప్రజాప్రతినిధులు,ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** ఎమ్మెల్యే కోటాలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ దూరంగా ఉండాలని నిర్ణయించింది. కౌశిక్‌రెడ్డి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ స్థానానికి, కడియం శ్రీహరి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ స్థానానికి వేర్వేరుగా పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో రెండు స్థానాల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ 65 మంది ఎమ్మెల్యేలు ఉండటంతో గెలుపు సాధ్యం కానుంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం ఉండనుంది. ఈనెల 11న ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.

## వారం - వర్జ్యం

తేది : 09-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మార్గశిర మాసం, దక్షిణాయనం హేమంత ఋతువు, బహుళపక్షం త్రయోదశి రా.9.25, జ్యేష్ఠ రా.9.11, వ.తె.4.40-6.10, ఉత్తరాషాఢ కార్తె దు.ఉ.9.01-9.46, 2) 10.24-11.09 శుభసమయం-ఉ.7.30-8.20, రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం :** నూతన విద్యా అవకాశాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థికంగా బాగుంది.

**సింహం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ రంగంలో రాణిస్తారు.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం :** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టిన ముందుకు సాగవు. దైవదర్శనం.

**ధనుస్సు :** గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. వాహన యోగం.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. వస్తు లాభం.

**మీనం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 823286
2nd Prize Rs.7000/- 69876
3rd Prize Rs.3500/-
10504 23975 26389 34374 35975 59081 65882 74148 90929 96819
4th Prize Rs.200/-
0315 0583 3515 4703 5269 7644 7929 8332 8617 9173
5th Prize Rs.100/-
0762 1972 2067 5075 5811 7246 7363 7660 8170 8178
6th Prize Rs.50/-
0027 1539 3537 4829 6292 7779 8879
0060 1928 3558 4917 6501 7795 8908
0324 2041 3622 5050 6585 7836 9037
0455 2081 3714 5091 6785 7908 9047
0557 2151 3874 5213 6824 7952 9684
0702 2191 3969 5295 6848 7979 9699
0714 2337 4078 5455 6888 8065 9770
0785 2397 4092 5490 7039 8081 9807
0816 2453 4095 5552 7063 8182 9812
0872 2455 4189 5588 7174 8266 9862
0938 2476 4391 5756 7320 8329
0978 2796 4628 5989 7349 8701
1182 2877 4717 6116 7533 8722
1210 3020 4752 6175 7583 8740
1349 3185 4777 6177 7608 8832

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 346646
2nd Prize Rs.7000/- 57748
3rd Prize Rs.3500/-
01218 06196 08082 21212 49302 50291 61427 67425 76057 87679
4th Prize Rs.200/-
0526 0776 1702 2248 2399 2907 5425 6713 9687 9853
5th Prize Rs.100/-
0782 1087 1486 1630 2859 5666 7178 7402 7903 7923
6th Prize Rs.50/-
0206 1639 3231 4268 5781 7020 9214
0282 1922 3350 4419 5880 7144 9337
0336 1935 3365 4480 6273 7276 9401
0382 2021 3418 4529 6274 7288 9412
0701 2025 3504 4812 6391 7335 9526
0876 2171 3634 4836 6541 7408 9535
0977 2325 3694 4843 6565 7664 9549
1028 2447 3743 4935 6598 7710 9668
1221 2548 3788 4940 6600 7758 9772
1240 2731 3922 5413 6629 7912 9792
1272 2743 3929 5427 6642 8317
1303 2803 3942 5428 6683 8373
1475 2884 3978 5548 6691 8391
1547 3041 4160 5553 6870 8432
1617 3087 4164 5649 6951 8859

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:08/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 142610
2nd Prize Rs.7000/- 85641
3rd Prize Rs.3500/-
07935 11882 15630 23259 25653 29447 44247 63638 74664 77209
4th Prize Rs.200/-
0235 0820 2639 4793 6199 6515 8336 9323 9587 9692
5th Prize Rs.100/-
1015 1496 2122 2262 5912 5930 6022 6410 8587 9700
6th Prize Rs.50/-
0651 1570 3124 4761 6751 8322 9328
0664 1713 3232 5198 6780 8368 9443
0681 1748 3316 5234 6782 8462 9523
0862 1793 3391 5493 6865 8481 9554
0907 1842 3403 5506 6945 8510 9607
0985 1849 3532 5709 7288 8591 9631
1094 2072 3577 5744 7371 8718 9637
1095 2194 3599 5905 7375 8747 9686
1140 2223 3642 6079 7408 8930 9850
1157 2260 3675 6268 7691 8995 9919
1205 2327 3780 6402 7711 9016
1354 2502 4579 6532 7850 9025
1397 2515 4701 6640 7911 9078
1459 2638 4724 6722 8179 9245
1540 2983 4757 6742 8292 9268

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 961297
2nd Prize Rs.7000/- 10859
3rd Prize Rs.3500/-
06152 17965 23778 33376 36306 38215 45664 53520 58248 85948
4th Prize Rs.200/-
0858 2054 4411 4543 6321 7184 8115 8492 9864 9932
5th Prize Rs.100/-
1387 2759 3072 3075 3689 3800 3927 5590 6372 9302
6th Prize Rs.50/-
0053 1728 3541 4547 6080 7941 8914
0140 1806 3611 4604 6082 7981 8933
0152 1825 3642 4654 6328 7992 9017
0750 1888 3656 4731 6413 8037 9086
0796 1892 3660 4930 6676 8118 9210
0836 1946 3757 4994 6741 8120 9485
0934 2208 3860 5038 6907 8163 9595
1020 2258 3910 5166 7085 8196 9775
1162 2372 3914 5203 7147 8291 9816
1187 2439 4070 5246 7268 8303 9942
1266 2567 4077 5282 7435 8663
1355 2693 4078 5447 7487 8728
1441 2767 4139 5457 7589 8765
1558 2979 4243 5568 7639 8813
1724 3314 4407 5780 7901 8845

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 285642
2nd Prize Rs.7000/- 68481
3rd Prize Rs.3500/-
12595 35726 45551 65531 68793 72284 78525 90887 96720 99726
4th Prize Rs.200/-
0524 0933 1083 2365 3696 3979 5478 7615 7792 8453
5th Prize Rs.100/-
1280 2191 3993 5587 6490 6959 7445 7721 8759 9819
6th Prize Rs.50/-
0029 2286 3450 4524 5888 7480 8439
0096 2339 3478 4543 6111 7487 8474
0256 2461 3679 4793 6205 7494 8754
0522 2540 3682 4851 6255 7570 8880
0579 2545 3693 4943 6273 7571 9041
0678 2582 3694 5060 6274 7592 9267
0861 2627 3766 5073 6290 7961 9319
0866 2682 3771 5078 6321 7979 9667
1100 2893 3785 5096 6346 8091 9674
1374 2910 3793 5125 6596 8109 9779
1485 3195 3798 5269 6691 8157
1526 3286 3900 5276 6705 8210
1606 3353 4000 5415 6946 8232
1775 3372 4218 5622 7068 8400
2137 3425 4439 5807 7231 8426

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 795784
2nd Prize Rs.7000/- 53209
3rd Prize Rs.3500/-
05605 11034 30470 58603 61125 62704 71419 83275 87888 91894
4th Prize Rs.200/-
0361 0806 1011 3988 4246 4958 6774 6877 8359 9972
5th Prize Rs.100/-
0435 1218 2096 2634 5557 6234 8222 8538 8902 9773
6th Prize Rs.50/-
0264 1684 3251 4579 6119 7087 8517
0300 1746 3257 4791 6176 7136 8788
0353 1759 3288 4932 6239 7203 9209
0379 1943 3423 4988 6250 7236 9319
0425 2124 3623 5235 6336 7383 9329
0635 2312 3645 5251 6400 7399 9619
0865 2326 3691 5321 6451 7726 9877
0944 2473 3813 5381 6598 7734 9942
0949 2572 3865 5523 6654 7832 9973
0962 2644 3923 5720 6722 7860 9993
0978 2783 4168 5731 6725 7962
1081 3093 4439 5743 6861 7976
1384 3129 4442 5759 7009 8088
1511 3138 4573 5962 7034 8218
1526 3199 4578 6037 7056 8468

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 531580
2nd Prize Rs.7000/- 50329
3rd Prize Rs.3500/-
00963 28617 30653 40818 42162 49648 65807 67220 75694 78725
4th Prize Rs.200/-
0136 0679 2817 4328 5103 5546 5552 8397 8913 9295
5th Prize Rs.100/-
1041 1064 1475 3354 4260 4571 4647 6243 7826 9698
6th Prize Rs.50/-
0143 1356 2523 4652 6022 7920 8904
0225 1359 2689 5041 6119 7931 8998
0315 1432 2747 5130 6295 8056 9369
0326 1490 2766 5164 6393 8097 9393
0336 1518 3321 5322 6636 8183 9605
0347 1535 3474 5505 7053 8259 9618
0605 1540 3755 5513 7092 8357 9731
0773 1633 3777 5576 7184 8423 9844
0800 1683 3799 5605 7234 8471 9917
0868 1958 3857 5622 7253 8559 9987
0894 2104 4037 5655 7315 8560
1109 2139 4078 5773 7400 8630
1121 2262 4144 5809 7407 8689
1192 2358 4181 5951 7635 8836
1202 2401 4548 5993 7830 8870

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 449439
2nd Prize Rs.7000/- 06647
3rd Prize Rs.3500/-
00019 05567 20248 22754 25951 27937 30912 71593 72806 77385
4th Prize Rs.200/-
0668 4684 5793 5836 6774 6980 7255 7751 7993 9330
5th Prize Rs.100/-
0574 1275 1812 2603 4915 5069 5921 7378 8047 8939
6th Prize Rs.50/-
0095 1398 2502 4467 5663 7774 9206
0234 1456 2536 4522 5678 7874 9249
0477 1583 2573 4658 6193 7903 9316
0488 1673 3061 4731 6252 7952 9515
0696 1851 3270 4990 6362 7966 9547
0759 1926 3353 5059 6458 7979 9614
0768 2124 3393 5077 6470 8065 9771
0793 2222 3408 5090 6700 8082 9960
0797 2249 3680 5117 6933 8084 9979
0886 2251 3713 5186 6976 8329 9996
0911 2332 3751 5351 7278 8522
0921 2359 3989 5412 7359 8944
0963 2392 4135 5454 7454 8977
0992 2406 4208 5493 7613 8978
1317 2428 4371 5520 7746 9186

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 842256
2nd Prize Rs.7000/- 28577
3rd Prize Rs.3500/-
16475 44729 58576 59668 72167 72188 75357 78739 90324 93073
4th Prize Rs.200/-
0356 0497 2087 4685 4774 5017 7123 7572 7661 8718
5th Prize Rs.100/-
0779 0798 0856 3457 4589 4763 6561 7099 8244 9927
6th Prize Rs.50/-
0258 1871 3130 3941 6320 7997 9281
0284 1872 3356 4265 6348 8080 9292
0318 1892 3398 4310 6540 8275 9314
0426 1928 3445 4429 6555 8307 9357
0535 2207 3491 4444 6699 8311 9576
0608 2265 3495 4585 6957 8343 9833
0673 2333 3529 4602 6978 8477 9845
1020 2338 3536 4638 7068 8500 9867
1072 2644 3564 4861 7200 8505 9930
1143 2645 3631 5410 7424 8627 9994
1202 2880 3641 5444 7432 8660
1245 2885 3726 5509 7579 8910
1335 2892 3845 5617 7602 9212
1480 2906 3850 5985 7692 9238
1530 3065 3895 6048 7845 9258

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 667134
2nd Prize Rs.7000/- 37933
3rd Prize Rs.3500/-
07441 14375 20725 24555 53659 54885 55341 73192 88803 97488
4th Prize Rs.200/-
2123 2693 2840 3714 5260 5275 6241 7141 8370 9728
5th Prize Rs.100/-
0687 1381 3232 4588 5322 5405 5613 6049 7563 7850
6th Prize Rs.50/-
0001 1141 2852 4698 6141 7279 9187
0165 1241 3122 4780 6280 7423 9278
0179 1253 3296 4824 6317 7529 9430
0190 1372 3397 4865 6367 7679 9477
0365 1383 3435 5049 6455 7847 9535
0580 1713 3494 5158 6525 7939 9584
0617 1760 3586 5372 6544 7964 9631
0635 1826 3611 5389 6586 7967 9796
0639 1937 3667 5447 6589 8055 9864
0680 2171 3696 5448 6619 8061 9962
0713 2183 4023 5481 6859 8273
0820 2288 4216 5576 6924 8356
0868 2398 4479 5808 6968 8386
0882 2646 4576 5950 6976 8614
1066 2742 4696 5974 7027 8619

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 952129
2nd Prize Rs.7000/- 74215
3rd Prize Rs.3500/-
17396 28630 39120 41392 52903 63111 74787 85361 85832 96257
4th Prize Rs.200/-
0817 5130 5234 6029 6338 6850 8183 9259 9313 9523
5th Prize Rs.100/-
1194 1419 1572 2824 5451 5674 6205 6743 6841 9107
6th Prize Rs.50/-
0158 1745 3819 4942 6562 7872 9045
0345 1748 3961 5144 6582 7991 9108
0363 1843 3968 5332 6609 8068 9157
0591 1931 3986 5368 6675 8075 9192
0727 2118 4057 5384 6809 8131 9209
0827 2143 4075 5508 6939 8516 9658
0900 2163 4217 5565 6995 8533 9720
1175 2184 4334 5582 7144 8543 9785
1248 2189 4429 5694 7150 8570 9806
1344 2218 4445 5895 7154 8589 9870
1376 2619 4546 5990 7290 8699
1413 2741 4553 6012 7431 8780
1669 3183 4610 6106 7434 8896
1734 3224 4774 6382 7460 8966
1743 3544 4888 6547 7839 9018

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 638143
2nd Prize Rs.7000/- 51472
3rd Prize Rs.3500/-
16668 27634 38314 49726 51675 62492 73423 84778 95396 95834
4th Prize Rs.200/-
3692 4573 5496 7595 7806 8062 8674 8980 9526 9865
5th Prize Rs.100/-
2651 2911 3201 3976 4081 5647 5689 7596 9035 9818
6th Prize Rs.50/-
0123 1207 2718 4323 5848 7267 8929
0158 1239 2912 4336 5946 7449 9018
0216 1245 2975 4430 5967 7497 9019
0286 1384 3049 4440 6097 7529 9436
0325 1617 3356 4758 6107 7724 9450
0530 1763 3402 4791 6108 7836 9656
0609 1764 3410 4810 6122 7894 9696
0870 1959 3536 4811 6542 7902 9721
0918 2069 3668 4872 6650 8043 9724
0957 2125 3918 4929 6686 8050 9971
0987 2193 3956 5021 6705 8390
1053 2306 4148 5388 7027 8491
1115 2405 4157 5437 7080 8512
1138 2505 4253 5610 7144 8765
1177 2649 4257 5624 7206 8793

# 'గ్యారంటీ'ల సబ్‌కమిటీ

సిఎం భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను(పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి), మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. కేబినెట్ సబ్ కమిటీలో విధివిధానాలు రూపొందిస్తామన్నారు. విధి విధానాల తర్వాత మంత్రివర్గ భేటీలో చర్చిస్తామన్నారు. రేషన్‌కార్డులకు సంబంధించి త్వరలో స్పష్టత ఇస్తామన్నారు. ప్రజాపాలన కింద దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని గుర్తు చేశారు. అర్హులు ఉంటే తహశీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నారని అయినా దరఖాస్తుల డేటా ఎంట్రీ ఆగదేని తెలిపారు. ఇప్పటికే 13 శాతం నుంచి 14శాతం వరకు డేటా ఎంట్రీ అయిందని, జనవరి 30 వరకు డేటా ఎంట్రీ పూర్తయిందన్నారు. .

**అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రతి గ్రామం, తండా నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని, అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని, ఇతర అంశాలకు సంబంధించి మరో 20లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. అతి తక్కువ సమయంలో విజయవంతంగా 1.25 కోట్ల దరఖాస్తులు స్వీకరించామని,. యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తుల డేటా ఎంట్రీ జరుగుతోందని,. ఈనెల 30 వరకు దరఖాస్తుల డేటా ఎంట్రీ జరుగుతోందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ చేస్తున్నామని, ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పథకాలు అమలు కాలేదని నెల రోజులకే ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ వారు అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 11 మంది క్షమాభిక్ష రద్దు

జస్టిస్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం.. సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణ అర్హతలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. అంతేగాక, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలను పొందాడని పేర్కొంది.

2002లో గోద్రా రైలు దహనకాండ తర్వాత గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేకకోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు కూడా దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్ళ కారాగారంలో గడిపారు.

తర్వాత తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో నిందితులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ సర్కారు రెమిషన్ మంజూరు చేయడంతో 2022 ఆగస్టు 15న వారంతా విడుదలయ్యారు.

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

కాగా, సర్వోన్నత న్యాయస్థానం తీర్పును విపక్ష పార్టీలు స్వాగతించాయి. ఇది న్యాయం సాధించిన విజయమని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. నేరస్తులను కాపాడేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను రాహుల్ ఎండగట్టారు. అహంకార పూరిత బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిల్కిస్‌బానో చేసిన సుదీర్ఘ పోరాటానికి ఫలితంగా న్యాయం గెలిచిందనేందుకు ఈ తీర్పు సంకేతమని రాహుల్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.


వికసిత్ భారత్ లబ్ధిదారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# నల్లగొండ 'హస్త'గతం

వచ్చాయి. అయితే బిఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆపార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది. అవిశ్వాసతీర్మానం నెగ్గడంతో నూతనంగా మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరుగాంచిన బుర్రి శ్రీనివాస్‌రెడ్డి నూతన చైర్మన్‌గా అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించనుంది.

**తాత్కాలిక చైర్మన్‌గా అబ్బగోని రమేష్‌గౌడ్**

మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కౌన్సిలర్‌లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న అబ్బగోని రమేష్‌గౌడ్ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం నూతన అధ్యక్షుడు ఎన్నిక అయ్యేంతవరకు అధ్యక్షునిగా కొనసాగుతారని నల్లగొండ ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ తెలిపారు. సోమవారం నల్లగొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన సమావేశంలో మొత్తం కౌన్సిలర్లు 46 మంది హాజరయ్యారని దీనిలో 41 మంది సైదిరెడ్డి అవిశ్వాస తీర్మానం అనుకూలంగా ఓటువేశారని, టిఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి 8వ వార్డు కౌన్సిలర్ పిల్లిరామరాజు యాదవ్ తటస్థంగా ఓటు వేశారని, బిజెపి మున్సిపల్ ఫ్లోలీడర్ బండారు ప్రసాద్ సమావేశానికి హాజరు కాకుండా గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి నిర్ణయించిన తేదీలలో చైర్మన్ ఎన్నిక నిర్వహించినట్లు ఇంచార్జికలెక్టర్ తెలిపారు.అవిశ్వాస సమయంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తనకనుకూలంగా తానే ఓటు వేసుకోలేపోయారు. గత రెండు రోజుల క్రితం క్యాంపుకు వెళ్ళిన కౌన్సిలర్లు నేరుగా మున్సిపాలిటీకి చేరుకున్నారు. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి అనేక వేధింపులకు అవమానాలను గురిచేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అహంకారపూరిత వైఖరికినిరసనగానే తామే అవిశ్వాసతీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు. ఒక మహిళా కౌన్సిలర్ ఇంటిపైన దాడిచేసినదుర్మార్గులు గత పాలకులన్నారు. ఉన్న 21మంది కౌన్సిలర్లు, 16 మంది వారికి వ్యతిరేకంగా ఉన్నారని, ఇలాంటి సందర్భంలో విప్ ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు.మొత్తం ఉన్న సభ్యుల్లో 41 మంది ఆయనకి వ్యతిరేకంగా ఓటు వేశారని తెలిపారు. సహకరించిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డికి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బుర్రిశ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగేండ్లుగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో వందల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అవినీతి చేస్తే అవిశ్వాసం పెట్టారని పేర్కొన్నారు. కొందరు కౌన్సిలర్లు, ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ ఉంటారని, డబ్బుకు అమ్ముడుపోయిన వారు మళ్ళీ ఎలా ప్రజలకు న్యాయం చేస్తారో పట్టణ ప్రజలు అలోచించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ విధించిన విప్‌ను దిక్కరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని తెలిపారు. బిఆర్ఎస్ గతంలో రాజకీయ విలువలతో మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మిపై అవిశ్వాసం తీర్మనంపెట్టలేదని గుర్తు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఇలాంటి రాజకీయాలు తగదని హితువు పలికారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న 20ఏళ్ళ కాలంలో నల్లగొండ మున్సిపాలిటీలో ఏం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కనీసం ఇప్పుడైనా నల్లగొండ పట్టణం అభివృద్ధి మీద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టి పెట్టాలన్నారు. కుట్రలు కుతంత్రాలతో బిఆర్ఎస్ పార్టీ అన్యాయంచేసిన కౌన్సిలర్లపై అనర్హత వెయిట్ వేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# వేగంగా బియ్యం పంపిణీ

వివరించారన్నారు. పౌరసరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాల ఆలస్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజుల్లో దాదాపు 42లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్త రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐ బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని, జాప్యం జరిగితే కార్పోరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందన్నారు. గత 9-10 సంవత్సరాలలో రూ.58000కోట్లు అప్పులు, రూ.11000కోట్ల నష్టాల వల్ల సివిల్ సప్లైపై భారం పడిందన్నారు. ఆలస్యం చేయడం వల్ల రూ.3000కోట్ల వడ్డీ భారం పడుతుందన్నారు. ఎఫ్‌సిఐకి నిర్ణీత పరిమాణంలో సిఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణాకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయ్దని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపినీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలన్నారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు సాధించిన విజయాలను సిఎస్, కమిషనర్ ఇతర అధికారులు, కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సిఐకి పంపిణీ చసేఏ బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీలను ఆధార్, రేషన్ కార్డులలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. ఈ సమావేశంలోన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్‌మిట్టల్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బరిలోకి సోనియా!

కుటుంబం ఎంచుకునే అవకాశం బీపీసీసీ వారికి ఇచ్చింది. మహబూబ్‌నగర్ కూడా మూడో ప్రాధాన్యత లోక్‌సభ నియోజకవర్గంగా ఎంపిక చేసి రిజర్వు చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోనియాగాంధీ పోటీ విషయంలో మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడి నుంచి సోనియాగాంధీ పోటీ చేసినా ఆమె సునాయాసంగా భారీ మెజార్టీతో గెలుస్తుంది ఆమె గెలవడంలో నియోజకవర్గం ఏదీ లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మెదక్ లోక్‌సభ స్థానం కూడా గాంధీ కుటుంబం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అత్యంత క్లిష్టపరిస్థితిలో కూడా ఇందిరాగాంధీని మెదక్ ప్రజలు అక్కున చేర్చుకున్న చారిత్రక ఘట్టం కూడా ఉండటంతో ఆ నియోజకవర్గంపై కూడా వారు దృష్టిసారించి నట్టు తెలిసింది. ఇక్కడ సోనియాగాంధీ లేదా ప్రియాంకగాంధీ పోటీ చేస్తే తెలంగాణలోని 17 నియోజకవర్గాలపై దాని ప్రభావం ఉంటుందని మొత్తం తెలంగాణలను క్లీన్‌స్వీప్ చేసే అవకాశం వుంటుందని అన్నారు. కాంగ్రెస్ మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలని భావిస్తే కరీంనగర్ నియోజకవర్గం కూడా గాంధీ కుటుంబం ఎంచుకునే అవకాశం కూడా ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు.2004 ఎన్నికల్లో కరీంనగర్ బహిరంగసభలో ఆమె మాట్లాడుతూ మీ ఆకాంక్ష నాకు తెలుసు వాటిని సాకారం చేస్తా అని హామీఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ స్వప్నం సాకారం చేస్తానని అనడం సంకేతం కరీంనగర్ వేదిక నుంచి సోనియాగాంధీ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ కోటగా ఉండే కరీంనగర్ జిల్లాలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోవడంతో ఆ నియోజకవర్గం కూడా ఎంపిక చేసుకోవచ్చనేది గాంధీ కుటుంబానికి అవకాశం కలిగింది.

# మెగా డిఎస్సీ

జారీ చేస్తే నిరుద్యోగులు డీఎస్సీ పరీక్ష కోసం సిద్ధమవుతుంటారని.. వారికి మే లేదా జూన్‌లో పరీక్షను నిర్వహించడానికి విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. జూన్‌లో పరీక్షను నిర్వహించిన అనంతరం ఫలితాలను ఇచ్చి భర్తీ ప్రక్రియను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయడానికి అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్రతి డీఎస్సీ కూడా ప్రారంభమై పూర్తి కావడానికి కనీసం 10 నెలలకు పైగా కాలం పడుతుంది. గతంలో నిర్వహించిన డీఎస్సీలను పరిశీలించిన అధికారులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మెగా డీఎస్సీని నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే మరోసారి ఈ ఏడాది ఏప్రిల్‌లో టెట్‌ను నిర్వహించడానికి సర్కార్ సమాయత్తం అవుతోంది. టెట్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌తోపాటు.. మెగా డీఎస్సీకి సంబంధించిన అదనపు నోటిఫికేషన్ కూడా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే కంటే ముందు ఫిబ్రవరి నెలాఖరులోగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# మళ్లీ జిల్లాల బాట

కూల్చుడంకాల్చుడం వంటి దుర్మార్గపు ఆలోచనలు మానుకోవాలని రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌కు హితువ పలికారు అని సీతక్క తెలిపారు..బిఆర్ఎస్ నేతలు పదవులు లేక పోవడంతో తట్టుకోలేక సెటైర్లు వేస్తున్నారని ఆమె తెలిపారు. ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారని ఆమె ఆరోపించారు. మహిళకు 2500రూపాయలు , గ్యాస్500, ఫ్రీకరెంటు మలివిడుతలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారని సీతక్క వివరించారు. టీపిసిసి ఛీఫ్ ఆధ్వర్యంలో ఓడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సమావేశం కూడా ఏర్పాటు చేశామని సీతక్క తెలిపారు.

# బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం: -కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి8:** బిల్కిస్ బానో కేసు దోషుల ముందస్తు విడుదలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు కవిత ఎక్స్(ట్విట్టర్) వేదిక ద్వారా స్పందించారు. మహిళల పట్ల నిబద్ధత విషయంలో సుప్రీంకోర్టు తీర్పు బలమైన సందేశాన్ని ఇస్తోందని తెలిపారు. ఇలాంటి ప్రతి మహిళలకు అండగా నిలుస్తుందనడానికి ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు.

## ఆసిఫాబాద్ అటవీ ప్రాంతంలో
# రెండు పెద్దపులుల మధ్య ఘర్షణ.. ఆడపులి మృతి



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలం దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పెద్ద పులుల మధ్య ఆధిపత్యం కోసం జరిగిన ఘర్షణలో ఒక ఆడపులి తీవ్రగాయాలతో మృతి చెందింది. రెండు రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. ఆడపెద్దపులి కళేబరాన్ని అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అటవీ శాఖ అధికారులు సేకరించారు. గత కొంతకాలంగా మహారాష్ట్రలోని తడోబా - అంధారి అటవీ ప్రాంతం నుంచి పులుల రాకపోకలు పెరిగాయి. ఇందులో ప్రధానంగా ఆడపులులు ఆసీఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌లోని కడంబా రిజర్వ్ ప్రాంతాన్ని పులులు సంతాన కేందంగా ఉపయోగించుకుంటున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెండు ఆడపులుల మధ్య ప్రాదేశీక ఆధిపత్యం కోసం జరిగిన పోరాటంలో భాగంగానే దరిగాంలో పెద్దపులుల మధ్య ఘర్షణ చోటు చేసుకుని ఉంటుందని భావిస్తున్నారు. ఆటవీ శాఖ రాష్ట్ర సీసీఎఫ్ శాంతారం, ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అదధికారిక నీరజ్‌కుమార్ గుప్తాలు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పులుల మధ్య తరచూ ఆధిపత్య పోరు జరుగుతూనే ఉంటుందని, ఇది సర్వసాధారణ అంశమని వారు చెప్పారు. ఇందులో భాగంగానే రెండు ఆడపెద్దపులుల మధ్య ఘర్షణ జరిగి ఉంటుందని, ఈ ఘటనలో ఒక పులి మృతి చెందిందని అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన ఆడపులికి సంబంధించి ముందు కాళ్ల విరిగిపోయి ఉండటాన్ని బట్టి రెండు పులుల మధ్య భీకరపోరు జరిగి ఉంటుందని తెలుస్తోందని వారు చెప్పారు. అంతేకాకుండా పులి నోట్లో మరో పులికి చెందిన వెంట్రుకలు లభ్యం అయ్యాయని వారు వివరించారు. ఈ ఘటనలో వేటగాళ్ల ప్రమేయంగాని, ఉచ్చులు కాని పెట్టడం గాని, విద్యుత్ షాక్‌తో చంపిన దాఖలాలు లభ్యంకాలేదని అధికారులు స్పష్టంచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తరచూ పెద్ద పులులు స్థానికులకు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు పశువులపై దాడి చేసి గాయపరడం, చంపడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. గతంలో చెన్నూరు అటవీ ప్రాంతం పంగడి వద్ద కరెంటు తీగలు అమర్చడంతో ఒక పెద్దపులి ఉచ్చులో పడి మృతి చెందింది. ఉమ్మడిజిల్లాలో సుమారు 12 పెద్దపులులు ఉన్నాయని, సిర్పూరులో నాలుగు పులి పిల్లలతో ఒక పెద్దపులి సంచరిస్తోందని అధికారుల వద్ద సమాచారం ఉంది.

# భూకబ్జాదారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

## ఆక్రమణదారుల పిటిషన్ కొట్టివేత
## శంషాబాద్ భూములపై హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** శంషాబాద్ భూఆక్రమణ దారులకు సుప్రీం కోర్టులో చుక్కెదు ౦ంది. భూఆక్రమణ దారుల పిటిషన్‌ను సర్వోన్నత న్యాయ స్థానం కొట్టివేసింది.రూ. కోట్లు విలువైన ఈ భూములపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ సింగ్ నాథ్, జస్టిస్ సతీష్ చంద్రతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం తీర్పును ప్రకటించింది. శంషాబాద్ పరిధిలోని హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటి (హెచ్ఎండిఎ) భూములను కబ్జా చేసి తప్పుడు పత్రాలతో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వారి అక్రమాలపై హెచ్ఎండిఎ హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు కబ్జాదారులకు వ్యతిరేకంగా ఆ భూములు హెచ్ఎండిఎవేనని తీర్పు ఇచ్చింది. అక్రమణ దారులు అంతటితో ఆగలేదు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. ఈ భూములను ఎట్టి పరిస్థి తుల్లో కాపాడాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దానకిషోర్ పకడ్బందీగా ఫైలును అధ్యయనం చేసి సంబంధిత అధికారులకు బ్రీఫింగ్ ఇచ్చారు. స్వయంగా సుప్రీంకోర్టు న్యాయ వాదులతో కూడా మాట్లాడి కేసుకు సంబంధించి హెచ్ఎండిఎ మెరిట్ ్ ను వివరించారు. దానకిషోర్ పర్యవేక్షణలో అధికారులు స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. హెచ్ఎండిఎ తరఫున సీని యర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రాతో పాటు అడ్వకేట్ ఆన్ రికార్డు దేవీనా సక్సేనా వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహద్గీ వాదించారు. ఇరుపక్షాల వాదనలు వాడిగా జరిగాయి. హెచ్ఎండిఎ న్యాయవాదుల వాదనలను డివిజన్ బెంచ్ సమర్థించింది. ఆ భూములు హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటివేనని తేల్చిచెప్పింది.

## ట్రై కమిషనరేట్లలో 'సంక్రాంతి' ఆంక్షలు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సంకాంత్రి పండగ సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ఈ నెల 14, 15వ తేదీన ఆంక్షలు అమల్లో వుం టాయి. ఈ మేరకు పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. గాలిపటాలు ఎగుర వేయ డంలో జరిగే పోటీల సందర్భంగా ఎక్కడా లౌడ్ స్పీకర్లు వుండరాదని, ధ్వని కా లుష్యం వాణిజ్య ప్రాంతాలలో పగటి పూట 65 డిసెబుల్స్, రాత్రిపూట 55 డెసిబుల్స్‌కు మించరాదని, రెసిడెన్సియల్ జోన్‌లో పగటి పూట 55 డిసెబుల్స్, రాత్రిపూ ట 45 డెసిబుల్స్‌కు మించరాదని, సైలెంట్ జోన్‌లో పగటి పూట 50 డిసెబుల్స్, రాత్రిపూట 40 డెసిబుల్స్‌కు మించరాదని పోలీసు శాఖ జారీచేసిన ఆదేశాల్లో వుంది. ధ్వని కాలుష్యం వల్ల ఆయా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలిగే ప్రమాదం వున్నందున ఈ విషయంలో అందరు కచ్చితంగా ఆదేశాలను పాటించాలని పోలీసు శాఖ ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించింది. మరోవైపు గాలి పటాలు ఎగురవేసే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వుండాలని, ముఖ్యం గా భవనాల మీద, టెర్రస్‌ల వద్ద పిల్లలను వెళ్లకుండా నిరంతరం గమనిస్తూ వుండాలని పోలీసు అధికారులు సూచించారు.

# కొత్త ప్లాంట్‌పై కోకాకోలా ఆసక్తి

## సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు కూల్ డ్రింక్ తయారీ చేసే హిందుస్థాన్ కోకోకోలా బెవెరేజెస్ కంపెనీ ముందుకు వచ్చింది. కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సంప్రదింపులు జరిపింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు కోకో కోలా దాదాపు రూ.3000కోట్లకు పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లాలోని బండ తిమ్మాపూర్‌లో ఈ కంపెనీ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ఫ్లాంట్ నిర్మాణంతో ఉంది. తెలంగాణ ప్రాంతంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని కంపెనీ ప్రతినిధి బృందం సిఎంతో చర్చలు జరిపింది. పెట్టుబడులకు రక్షణ కల్పించటంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున తగినంత సహాయ సహాకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందన్నారు. కోకోకోలా బేవరేజెస్ పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శినితో పాటు పలువురు ఉన్నారు.

## సంక్రాంతికి మరిన్ని ప్రత్యేక రైళ్లు
### ద.మ.రైల్వే

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**తెలుగు రాష్ట్రాల్లోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో సంక్రాంతి రద్దీ మొదలైంది. వారం రోజులకు ముందే పలువురు తమ సొంత ఊళ్లకు బయలుదేరి వెళుతున్నారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇప్పటికే ద.మ.రైల్వే తెలుగు రాష్ట్రాల్లోని ప్రయాణికులకు లబ్ది చేకూరేలా ప్రత్యేక సంక్రాంతి రైళ్లను ప్రకటించింది. దీనికి కొనసాగింపుగా సోమవారం మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈనెల 10న తిరుపతి నుంచి బయలుదేరే ప్రత్యేక రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్ల ద్వారా మరుసటి రోజు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈనెల 11న సికింద్రాబాద్ నుంచి బయలుదేరే మరో ప్రత్యేక రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, నిడదవోలు, రాజమండ్రి, అనకాపల్లి, సామర్లకోట మీదుగా కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది.
ఈనెల 14న కాకినాడ టౌన్ నుంచి బయల్దేరే ప్రత్యేక రైలు సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్ల ద్వారా తిరుపతి చేరుకుంటుంది. అలాగే, ఈనెల 15న తిరుపతి నుంచి బయలుదేరే ప్రత్యేక రైలు రేణిగుండ, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, వనపర్తిరోడ్, మహబూబ్‌నగర్, జడ్జర్ల, షాద్‌నగర్, ఉందానగర్ రైల్వే స్టేషన్ల ద్వారా కాచిగూడ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది.

# హైకోర్టు పనివేళల్లో మార్పులు
## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పని వేళలు మారాయి. మారిన పనివేళలు ఈ నెల 22 నుంచి అమలులోకి వస్తాయి. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై ఉదయం 10.30 గంటలకు కోర్టు పని ప్రారంభించి మధ్యాహ్నం 1.30 గంటలకు ముగుస్తుంది. మధ్యాహ్న భోజనం (లంచ్ ) 1.30 గంటల నుంచి 2.15 గంటల వరకు ఉంటుంది. తిరిగి మధ్యాహ్నం 2.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు న్యాయమూర్తులు కూర్చునే వేళలుగా నిర్ణయించారు. మధ్యాహ్న భోజన విరామ సమయాన్ని ఈ సారి కుదించారు. గతంలో లంచ్ హావర్స్ 1.30 గంటలకే మొదలై 2.30 గంటల వరకు ఉండేది. గంట పాటు విరామం ఉండేది. నూతనంగా వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం మధ్యాహ్న భోజనం విరామ సమయాన్ని 1.30 గంటల నుంచి 2.15 గంటలుగా నిర్ణయించారు. భోజన విరామానికి 45 నిమిషాలు కేటాయించారు. సాయంత్రం 4.15 గంటలకు కోర్టు సమయం ముగియనుంది.

# బిల్ట్ మిల్లు పునరుద్ధరించాలి
## ఫిన్‌క్వెస్ట్, ఐటిసి ప్రతినిధులతో సిఎం సమావేశం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ములుగు జిల్లా కమలాపురంలో బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ పునరుద్ధరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మిల్లులో వస్త్రాల తయారీకి ఉపయోగించే కలప గుజ్జు తయారీ చేస్తారు. 2014లోనే ఈ మిల్లు మూతపడింది. దీంతో దాదాపు 750 కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. వీరందరికి ఉపాధి కల్పించటంలో పాటు స్థానికంగా ఉద్యోగ కల్పనకు వీలుగా ఈ మిల్లును తిరిగి తెరిపేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపించారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యులన్ తీర్పు ప్రకారం ప్రస్తుతం బిల్ట్ కంపెనీ ఆస్తులు ఫిన్‌క్వెస్ ఫైనాన్షియల్ సొల్యుషన్స్ ప్రైవేటీ లిమిటెడ్ ఆధీనంలో ఉన్నాయి. ఈ కంపెనీ ఎండి హార్దిక్ పటేల్, ఐటిసి పేపర్ బోర్డ్స్ డివిజన్ సిఈఓ వాదిరాజ్ కులకర్ణితో పాటు సంబంధిత అధికారులతో సచివాలయంలో సమావేశం అయ్యారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించాలనే ఆలోచనను వారితో పంచుకున్నారు. ప్రభుత్వం తరుపున తీసుకోవాల్సిన చర్యలు సాధ్యాసాధ్యాలను చర్చించారు.
మిల్లును తెరిపించే ప్రక్రియనే వేగవంతం చేయాలని ఫిక్‌క్వెస్ట్ బృందాన్ని కోరారు. బిల్ట్ ఆస్తులను కోనుగోలు చేసేందుకు ఐటిసి కంపెనీ ఆసక్తి చూపుతోంది. ఫిన్‌క్వెస్ట్ కంపెనీ ఐటిసితో చర్చల ప్రక్రియను వేగవంతం చేయాలని సిఎం కోరారు.
బిల్ట్ మిల్లును పునరుద్ధరించే ప్రక్రియలో ఐటిసికి అన్ని విధాలా ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఐటిసి చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపైన ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. సిఎంతో పాటు మంత్రులు అనసూయ, కొండాసూరేఖ, అధికారులు, ములుగు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. కాగా గత ప్రభుత్వం 2015, 2018లో ప్రోత్సాహకాలు పొడగించి, మూతపడిన ఈ యూనిట్‌ను పునరుద్ధరణ చేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

# టిఎస్‌పిఎస్‌సి స్కాంలో మరికొందరి అరెస్టుకు అవకాశం
## సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రెండేళ్ల వెలుగుచూసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ వన్ సహా పలు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల లీకేజి స్కాంలో మరికొందరు అరెస్టయ్యే వీలుందని సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ తెలిపారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు 109 మందిని అరెస్టు చేయడం విదితమే.
దీనిపై సోమవారం నాడు రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుపై లోతుగా విచారిస్తున్నామని, మరికొందరు అరెస్టయ్యే వీలుందని తెలిపారు. కమిషనర్ కస్టోడియన్ శంకర లక్ష్మిని గతంలోనే విచారించామని, ఈ కేసులో ఎవరి పాత్ర ఏమిటనేది తేలాల్సి వుంద ని ఆయన వెల్లడించారు. కొన్ని మిస్సింగ్ లింకులు వున్నాయని, తమ సిబ్బంది వాటిని తేల్చే పనిలో వున్నారని ఆయన చెప్పారు. త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

# ఉచిత ప్రయాణానికి ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరి
## టిఎస్‌ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవాలంటే మహిళలు ఒరిజినల్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాలని టీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. గుర్తింపు కార్డులో ప్రయాణికురాలి ఫోటో, అడ్రస్ స్పష్టంగా ఉండాలనీ, పాన్ కార్డు మినహా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఏ ఒరిజినల్ గుర్తింపు కార్డుయినా ఈ ఈస్కీంకు వర్తిస్తుందని పేర్కొంది. ఈ మేరకు సోమవారం టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఎక్స్‌వేదికగా ప్రకటన చేశారు. స్మార్ట్ ఫోన్లలో ఫోటో కాపీలకు, కలర్ జిరాక్స్ కాపీలు చూపిస్తే అనుమతి ఉండదని స్పష్టం చేశారు.ఎలాగూ ఉచితమే కదా జీరో టికెట్ తీసుకోవడం ఎందుకని కొందరు సిబ్బందితో వాదనకు దిగుతున్నారనీ, ఇది సరికాదన్నారు. జీరో టికెట్ల ఆధారంగానే ప్రభుత్వం ఆర్టీసీకి డబ్బును రీయింబర్స్ చేస్తుందనీ, జీరో టికెట్ లేకుండా ప్రయాణిస్తే సంస్థకు నష్టం చేసినవాళ్లవుతారని పేర్కొన్నారు. ఒకవేళ టికెట్ తీసుకోకుండా ప్రయాణిస్తే అది చెకింగ్‌లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగం ప్రమాదంలో పడుతుందనీ, సదరు వ్యక్తికి రూ.500 జరిమానా పడుతుందన్నారు. ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ విధిగా టికెట్ తీసుకుని సహకరించాలని ఈ సందర్భంగా సజ్జన్నార్ మహిళా ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# 17 లోక్‌సభ స్థానాల్లోనూ బిఎస్పీ పోటీ

## కాళేశ్వరం, టిఎస్‌పిఎస్‌సి కుంభకోణాలపై సిబిఐ విచారణ జరిపించాలి
## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం, టీఎస్‌పీఎస్‌సీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంలో వేల కోట్లకు టెండర్లు దక్కించుకొని నాసిరకంగా పనులు చేసిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ కంపెనీలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథలో జరిగిన కుంభకోణంపై దర్యాప్తు జరపాలన్నారు. టీఎప్‌పీఎస్‌సీ పరీక్ష పేపర్లు లీక్ చేసిన అప్పటి ఛైర్మన్, సభ్యులను కాపాడటం కోసమే గత ప్రభుత్వం సిట్ వేసిందని ఆరోపించిన ప్రవీణ్ కుమార్.. ఇప్పటి వరకు సిట్ ఎవరినీ ప్రశ్నించలేదన్నారు. టీఎస్‌పీఎస్‌సీని తక్షణమే ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్‌న చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ విపరీతంగా జరిగిందన్నారు. కేసీఆర్ దొరపాలన పోయి మరో దొర పాలన వచ్చిందే తప్ప బహుజనులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామన్న గత హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. 30వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా ప్రభుత్వం గుంజుకొని హైదరాబాద్ చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ పేరుతో బండా కంపెనీలకు ఎకరాకు రూ. 100 కోట్లకు అమ్ముకుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో బీఎస్‌పీ పోటీ చేస్తుందని, పొత్తులపై పార్టీ అధినేత్రి మాయావతి నిర్ణయమే తుది నిర్ణయమని ప్రకటించారు. బీఎస్‌పీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి గుణపాఠాలు తీసుకుంటామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి మెజారిటీ సీట్లు వస్తాయి

## రాష్ట్ర కార్యాలయంలో పార్లమెంటు సన్నాహక సమావేశం నిర్వహించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి మెజారిటీ సీట్లు వస్తాయన్న ఆశాభావాన్ని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి వ్యక్తం చేశారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా పార్లమెంటు సన్నాహక సమావేశం కార్యాచరణపై కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో శక్తిని కేంద్రీకరించేలా పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో వచ్చిన ఓటింగును సమీక్షించుకుని, పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసుకునేలా, పార్టీ శ్రేణులను సంసిద్ధం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. గ్రామ, మండల స్థాయిలో యువతను పార్టీలో చేర్చుకునేలా దృష్టి సారిస్తామన్నారు.

## మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశపరీక్షకు ఏప్రిల్ 7న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం పాఠశాల విద్యా శాఖ జారీ చేసింది.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం
PR డివిజన్, తాండూర్ వికారాబాద్ జిల్లా
ఇ-మెయిల్: eeprtandur@gmail.com, సంప్రదించవలసిన నం.లు: 9640661739
సంక్షిప్త టెండర్ ప్రకటన నం.DB / 01 నుండి 20 / 2023-24, తేది: 08.01.2024
పనుల సంఖ్య (20) తాండూర్ డివిజన్ పనులు. మొత్తం అంచనా ధర: రూ.178.00 లక్షలు. షెడ్యూల్స్ జారీ ప్రారంభ తేది: 09.01.2024 నుండి ముగింపు తేది: 18.04.2024.
తదుపరి వివరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR సబ్ డివిజన్ తాండూర్ నుండి పొందవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR సబ్ డివిజన్ తాండూర్
DIPR.No.2420-DP/CL/Advt/1/2023-24, తేది: 08.01.2024


# అప్పులెట్లా తీరుస్తారు? హామీలెట్లా అమలుచేస్తారు?

## డబ్బుతో పనిలేని హామీలను ఎందుకు అమలు చేయడం లేదు?
## 317 జిఒను ఎందుకు సవరించడం లేదు?
## తెలంగాణ బాగుపడాలంటే బిజెపికి ఓటేయండి
## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** అప్పుల పాలైన తెలంగాణాను రాష్ట్ర ప్రభుత్వం ఎట్లా గట్టెక్కుస్తుందో, ఇచ్చిన హామీలన్నీ ఎట్లా అమలు చేస్తుందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పైసా ఖర్చులేని హామీలు సైతం ఎన్నికల్లో ఇచ్చారని వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సోమవారం పార్టీ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. తనకు ఈటల రాజేందర్‌తో విభేదాలున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. బిజెపిలోకి వలస వచ్చి నాయకులు అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీని వీడి వెళ్లారని, కానీ ఈటల రాజేందర్ మాత్రం పార్టీని నమ్ముకుని పనిచేశారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి అత్యధిక ఎంపి సీట్లు సాధిస్తామని తెలిపారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అప్పుల పాలు చేసిందన్నారు. ఒక్కో మనిషి తలపై రూ.1.6లక్షల అప్పు మోపిందని కాంగ్రెస్ చెప్పిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. మరి అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి ఎట్లా గట్టెక్కిస్తారో, ఎట్లా అమలు చేస్తారో సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలన్నారు.
కాంగ్రెస్ తీరును చూస్తే పార్లమెంటు ఎన్నికల వరకు ఏదో విధంగా నాన్చి గట్టెక్కాలనుకుంటున్నట్లు కనిపిస్తుందన్నారు. ఇది సరికాదని, పదేపదే అప్పులయ్యాయని, అప్పులయ్యాయని చెప్పడం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పైసా డబ్బుల్లేకుండా అమలు చేసేవి ఉన్నాయన్నారు. 317 జిఒను సవరించి ఉద్యోగులను న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. వీటిపై పైసా ఖర్చు లేదన్నారు. రాష్ట్రానికి ఆదాయం వచ్చే మార్గాలు కూడా చాలా ఉన్నాయన్నారు. వాటిని ఎందుకు అన్వేషించడం లేదన్నారు. నయీం ఎన్‌కౌంటర్ సమయంలో అతను కూడబెట్టిన అక్రమాస్తుల డాక్యుమెంట్లు లారీల కొద్ది ఉన్నాయని, పెద్ద ఎత్తున డబ్బులు స్వాధీనం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారన్నారు.
బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారంపై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి దుష్ప్రచారం చేశారన్నారు. నిజానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. గతంలో కలిసి పనిచేశాయన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటేస్తే తెలంగాణాకు నిధులు తెచ్చే అవకాశం ఉందన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. ఈవిషయం సామాన్యులకు కూడా తెలుసునన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం ఈ విషయాన్ని ఆలోచించాలని, బిజెపికి మద్దతు ఇవ్వాలన్నారు.

# జల్సాలకు బానిసై పిల్లలను బేరం..
## రూ.9లక్షలకు విక్రయించేందుకు ప్లాన్
## కేసును ఛేదించిన జడ్చర్ల పోలీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 8, ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటు పడ్డ ఓ తండ్రి ఏకంగా తన పిల్లలను కూడా బేరం పెట్టిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో చోటుచేసుకున్నది. వివరాల్లో వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాడిపత్రికి చెందిన రఫీక్‌తో జడ్చర్ల మున్సిపాలిటీలోని నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన హాబీబున్నీసతో గత కొన్ని సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు జడ్చర్లలోని గౌరీశంకర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రఫీక్ తరుచు కుటుబంతో గొడవ పడేవాడని, చెడు అలవాట్లకు బానిస అయ్యాడని, తరుచు గోవాకు కూడా వెళ్తూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం పిల్లలకు చాక్లెట్లు ఇప్పిస్తానని చెప్పి తన ముగ్గురు సంతానం రుమానా బేగం,రమీజ్,షోయబ్‌ను ద్విచక్ర వాహనంపై తీసు కెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన భార్య తన కుటుంబ సభ్యులతో కలిసి జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు రఫీక్ హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబసభ్యులు వెళ్లి రఫీక్‌ను వెంబడించి పట్టుకున్నారు. పిల్లలు కారులో ఉండగా ఎందుకు కారులో ఉన్నారని సదరు వ్యక్తిని ప్రశ్నిం చగా తనకు పిల్లల కుటుంబసభ్యులు రూ.9లక్షలకు ఇవ్వాల్సి ఉందని ఇచ్చే వరకు ఉంచుకోమని రఫీక్ పిల్లలను వదిలివెళ్లినట్లు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.04/TS/ATO/EE/R&B/BCM/2023-2024/ తేది: 06.01.2024
క్ర.సం. పనిపేరు: (3) పనులు రోడ్డు పనులు. మొత్తం (రూ.లక్షల్లో) : ECV : 38 లక్షలు. (2) బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయం : 12.01.2024 మ.3.30గం. (3) తెరచు తేది: 12.01.2024 సా.4.00 గం.లు. ఫోన్ నెం: 9440818418. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్, భద్రాచలం.
DIPR.No. 2429-DP/CL/Advt/1/2023-24 తేదీ: 08.01.2024



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
ఖమ్మం జిల్లాలో 1 నం. CD పని మరియు 1 నం. RSI, 5 నం.ల రోడ్ మరమ్మతు కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. నిట్ నం.09/TS/TO/EE/R&B/SPL/2023-24/ తేది: 04.01.2024.
టెండర్ స్వీకరణకు చివరి తేది: 17.01.2024న ముందుగా మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్ సత్తుపల్లి
DIPR.No.2425-DP/CL/Advt/1/2023-24, తేది: 08.01.2024

వార్త

శాంతంగా, నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం.

- స్వామి వివేకానంద

# పెద్దలపాలవుతున్న పేదల బియ్యం!

దారిద్ర్య రేఖకు దిగువన వుండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్రాశయంతో ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోనని అనిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్క దారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు రాజకీయ నేతలు ప్రయత్నించడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవానికి ఎంత మంది పేదలున్నారో అంతు పట్టకుండా పోతున్నది. ఈ పార్టీ ఆ పార్టీ అని తేడా లేకుండా అధికారంలో వున్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులను పంపిణీ చేసి మొత్తం పౌర సరఫరా వ్యవస్థనే అస్తవ్యస్థం చేస్తున్నారు. ఒక పక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారిని దారిద్ర్య రేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్న అంకెలతో సహా వివరిస్తున్నా పెరుగుతున్నా తెల్ల కార్డుల సంఖ్య చూస్తే ఆ నిధులు ఏమైపోతున్నాయనే ఆందోళన కలగక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పెరుగుతున్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే పేదరికం ఏ స్థాయిలో రికార్డుల్లో పెరుగుతున్నదో బోధపడుతుంది. తెలంగాణ వరకు పరిశీలించిన ఎంతో ముందు చూపుతో పెద్దలు ఏర్పాటు చేసిన పౌర సరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పని చేస్తుండేది. 1952లో పౌర సరఫరాల శాఖ ఏర్పాటైనా 1958 జులై 1న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ మొదట్లో రెవెన్యూ బోర్డు అధీనంలో ఉండేది. రెవెన్యూ బోర్డు రద్దు కావడంతో పౌర సరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా వున్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధర కింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖ ప్రాముఖ్యత పెరిగింది. ముఖ్యంగా 2 రూపాయల కిలో బియం ప్రవేశపెట్టిన తరువాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. 1982–83లో కేవలం నాలుగు కోట్ల రూపాయల సబ్సిడీతో ప్రారంభమైన ఈ కంపెనీ వ్యవస్థ నేడు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీకి చేరుకున్నది. పార్టీలు మారినప్పుడు, ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా ఇష్టానుసారంగా విధానాలు మారుస్తున్నారు. కార్డుల పంపిణీ వ్యవహారం గందరగోళంగానే ఉంది. రాష్ట్రంలో లక్షలాది బోగస్ కార్డులు వున్నాయని, మరెన్నో కార్డులు అనర్హుల వద్ద, డీలర్ల వద్ద కూడా వున్నాయని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్నా పట్టించుకునే సాహసం చేయలేకపోతున్నారు. కళ్లముందే జరుగుతున్న ఈ దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలు ఉంటున్నారు. అందులో కొందరు రాజకీయ నాయకులు, మరికొందరు వారి అనుచరులు భాగస్వాములు కావడమే కారణమనేది అందరికీ తెలుసు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. గతంలో ఒకటి, రెండుసార్లు స్పష్టమైన ఫిర్యాదులు వచ్చినపుడు ఆనాటి ప్రభుత్వాలు బోగస్ కార్డుల ఏరివేతకు నడుం కట్టినా రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆలోచనతో ముందుకు అడుగు వేయలేకపోయారు. ఫలితంగా కోట్లాది రూపాయలు విలువైన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. దీనికితోడు ఇటీవల నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై దృష్టి సారించింది. ప్రతి నెలా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు పంపిణీ అవుతున్న లక్షా ఎనభై వేల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధిక శాతం బియ్యం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం అందింది. అయితే దీనిని అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామని సంబంధిత మంత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో కోటికి పైగా కుటుంబాలుంటే తొంభై లక్షల పధ్నాలుగు వేల ఆహార భద్రతా కార్డులతో రెండు కోట్ల ఎనభై మూడుమంది లబ్దిదారులున్నారు. ఈ బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా మూడు వేల అయిదు వందల ఎనభై కోట్ల రాయితీ ఇస్తున్నది. కిలో దాదాపు ముప్పై తొమ్మిది రూపాయలు వెచ్చించి కార్డుదారులకు అందిస్తున్నది. అయితే ఆ బియ్యం ముతక బియ్యం కావడంతో చాలామంది వెంటనే అయిదు, పది రూపాయలు కిలో చొప్పున అమ్ముకుంటున్నారు. ఇది మళ్లీ కొందరు దళారులకు చేరి రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్ముతున్నారు. ఈ వ్యవహారం ఏనాటి నుంచో జరుగుతున్నా ఫుల్‌స్టాప్ పెట్టించలేకపోతున్నారు. ఇటీవల పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఓ ఐపిఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశ పడుతున్నారు. అయితే దళారులకు రాజకీయ అండదండ వుండడంతో ఎంతవరకు నియంత్రించగలరో అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి, వారందరికీ తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించడకూడదు. ఒకపక్క వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటూ మరోపక్క ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం అనుమతించడం ఎంతవరకు సమంజసమో బాధ్యత కలిగిన నేతలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



అరిస్టాటిల్

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

# రైతు శోకం జాతికి శాపం!

**అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కి ళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి.**

మేకిరి దామోదర్

భారత జాతికి పట్టెడు అన్నం పెట్టి ఆకలి మంటలు చల్లార్చే కిసాన్‌లకు, సరిహద్దుల్లోశత్రువు దాడుల నుంచి దేశాన్ని రక్షించే జవాన్లకు ఏకవాక్యంలో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై కొట్టారు. రైతు అంటే జాతి ఆహార భద్రత కోసం రేయింబవళ్లు కంటికి రెప్పలా కాచుకునే జవాన్.త అలా దేశంలో కర్షక వీరుల ప్రాముఖ్యత ఎంతటిదో ఏనాడో ఘనంగా చాటారు. దేశానికి వెన్నముక, అన్నదాత అనే పాలకుల పల్లకి మోతలే కానీ ఆరుగాలం స్వేదం చిందించి పంట పండించినా.. చేతికందే దాకా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, మార్కెట్ దోపిడీలు, దళారుల మోసాలు, పంటపొలాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల విజృంభణలతో రైతన్నలపై ముప్పేట దాడులు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాల విధానాల పరమైన వైఫల్యాలను, ఎన్నోకష్టాలను అన్నదాతలు అనుభవిస్తూ అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు.వాస్తవంగా వ్యవసాయ రంగానికి సముచితమైన ప్రాధాన్యం, పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో వ్యవసాయం చేసేవారు నానాటికి తగ్గిపోతున్నారు.వ్యవసాయం లేనిదే మనుగడలేదన్న సోయి, సేద్యం చేసిపంటలు పండించే వారు లేకపోతే చక్రంతిప్పి దేశాన్ని పాలించే వారికి, పాలితులకు తిండి దొరకదు అన్న భావన ప్రస్తుత, భవిష్యత్ తరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. రైతు పచ్చగా ఉంటేనే దేశానికి సౌభాగ్యం అనే వాస్తవం నేటికీ విధాన నిర్ణేతల్లో కొరవడం దురదృష్టకరం. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో సుమారు మూడున్నర లక్షల రైతుల హత్యలు చోటు చేసుకున్నాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళికల లేమి,సేద్య ఉత్పత్తుల్లో పతనానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏమిటి? ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎండమావైన ఉదంతాలలో రుణాల్లో చిక్కుకున్న రైతులు మరో దారి లేక అర్థాంతరంగా జీవితాలు చాలిస్తున్నారు. వ్యవసాయంలో స్థానిక అనుకూలతలు, ఎగుమతి అవకాశాల ప్రాతిపదికన ఏ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏమేమి పంటలు సాగు చేపట్టగల వీలుందో! రైతాంగానికి సరైన మార్గనిర్దేశం చేసే పకడ్బందీ వ్యవస్థలు నేటికీ లేవు. పాలకులు ఎన్నికల వేళ రుణమాఫీ, రైతు బంధు, పనిముట్లు, పంటల మార్పిడి లాంటి ఉత్తుత్తి వాగ్దానాలు తప్ప రైతులకు నికరంగా ఆదాయం పెంచేలా భరోసా లేదు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలు వెనక్కి తీసుకున్న సందర్భంలో రైతు పంటలకు కనీస మద్దతు ధర వ్యవస్థ బలోపేతానికి 29మంది సభ్యుల ప్రత్యేక కమిటీ కొలువ దీరిన తర్వాత కూడా మన దేశంలో పంటలకు మద్దతు ధరల తీరు తెన్నులు మారనే లేదు. వాస్తవిక వ్యయాలన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా అరకొర మద్దతును ప్రకటిస్తూ, రైతాంగాన్ని యాచకులుగా భావిస్తూ పాలకులు క్రూర పరిహాసమాడడం భావ్యమా! వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ లో పంటలకు మద్దతు ధరల ఖరారులోని అశాస్త్రీయ విధానాలను ప్రక్షాళన చేయాలన్న ఎన్నోకమిటీలు ఏనాడో చెప్పాయి.అంతేకాదు ఇప్పుడిస్తున్న మద్దతు ధరను నిర్ధారించే పద్ధతిని తీవ్రంగా తప్పు పట్టినాయి. వ్యవసాయ రంగంలోని డాక్టర్ స్వామినాథన్ సిఫార సుల్లో ప్రధానంగా ..రైతాంగ వాస్తవిక వ్యవసాయానికి అదనంగా




50 శాతం జోడించి గిట్టుబాటు ధరను ప్రతి రైతు వర్తింప జేయాలన్న సిఫారసులను ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనికి తోడు విపణి శక్తుల మాయాజాలానికి రైతుల ప్రయోజనాలసంగతి కాదు కదా! వారి కుటుంబాలకు భరోసా లేకపోవడంతో జీవనం గడపలేక రోడ్డున పడుతున్నారు. నానాటికి రుణభారం పెరిగిపోతుంది. ఎవరినీ మోసం చేయలేని అన్నదాతలు ఆత్మాభిమానం మెండుగా ఉండడంతో కలత చెంది ఆత్మహత్యల పాలవుతున్నారు. జాతీన నేరరికార్డుల బ్యూరోరైతాంగ ఆత్మహత్యల వివరాలను ఈ మధ్య విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత తొమ్మిదేళ్లుగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపింది. మాటలకు, చేతలకు పోలికలేని ఘనమైన పాలకుల విధానాలే ఇందుకు నిదర్శనం. రైతులఉసురు తీస్తున్న ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న రుణభారం, వ్యవసాయం పథకాలకు తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులకు తోడు ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి.కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం ఇలా ఇవన్నీ రైతులకు ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుంచి ఉన్నకష్టాలు చాలవన్నట్టు ఖరీదైన విత్తనాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు, రైతులకు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, ఇటు మార్కెట్‌లోచోటు చేసుకున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల వేళ అన్నదాతపై అంతులేని ప్రేమను కురిపించింది. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. రైతుసంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర్లేదు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు గత సంవత్సరం ఎటా 33% తగ్గిపోయి, మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198శాతం మాత్రమే అటు వ్యవసాయ కార్మికులు ఇటు రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక ద్వారా వెల్లడైంది. ఈ నివేదికను మీడియా ఎంత మాత్రం పట్టించుకోలేదు. అంతేకాదు ఈ రైతు ఆత్మహత్యలపై వార్తా చానళ్లలో చర్చలు కూడా జరపలేదు. ఈ భావోద్వేగాల మరణాలపై ప్రభుత్వాలు నిలదీసి, ప్రజలవైపు నిలవాల్సిన మీడియా తప్పించుకోవడం దురదృష్టంగా భావించాల్సి వస్తుంది. ఎన్నికల్లో ఓట్లు దండుకునే హామీలు, ఆచరణను విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు ఇవన్నీ దేశంలో అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి, రుణభారంలోకి నెట్టివేశాయి. ఇలా ఓ పద్ధతి ప్రకారం వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.భారత దేశంలో గత ఏడాది స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా అభివృద్ధిగొప్పలు చెప్పుకున్నప్పటికీ ,రైతాంగం స్థితిగతులు మారక పాయే దీనికి పాలకులు బాధ్యులు కాదా! ఇన్నాళ్లు నిర్లక్ష్యం వీడి రైంతాంగాన్ని ఆత్యహత్యల బారినుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమీపకు..ఏ మూలకారణాన్ని అన్వేషించి దానిని పరిష్కరించడానికి బదులు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపైపూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో జాతి ఆహార భద్రతకే పెను ముప్పు పరిణమిస్తుంది. ప్రభుత్వా లోపభూయిష్ట విధానాలు, ప్రణాళికలు రైతాంగాన్ని, ప్రజానీకాన్ని,దేశ ఆర్థికాన్ని సుడి గుండంలోకి నెట్టివేస్తుంది. ప్రపంచంలోనే అధిక జనాభా ఎదిగిన భారతావని ఆకలి తర్చేదిఎవరు? అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి. ♦

# ప్రజాస్వామిక విలువలకు చేటుతెచ్చిన పెగాసస్ నిఘా!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ దేశానికి చెందిన 'పెగాసస్' నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్ర ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ 'యాపిల్' సంస్థ నుంచి ముందస్తు అప్రమత్తతో కూడిన హెచ్చరిక సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు అనుమానించి తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షలకు పంపగా, అవి పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురయ్యాయని తెలిసింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షలో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ప్రకటించింది. దీనితో ఆనాడు చాలా మందికి పొరపాటున అలాంటి అలర్టులు వచ్చాయన్న ఆపిల్ సంస్థ ఇచ్చిన వివరణ తప్పు అని తేలిపోయింది. 'పెగాసస్' తమ ' నిఘా సాఫ్ట్‌వేర్'ను కేవలం సార్వభౌమ దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తామని, వ్యక్తులకు, ప్రయివేట్ సంస్థలకు విక్రయించమని కూడా ఇజ్రాయెల్‌కు చెందిన ఆ సంస్థ స్పష్టంగా పేర్కొంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి కొంత హార్ట్‌వేర్‌ను 2017లో కొనుగోలు చేసినట్లు మనదేశ వాణిజ్య గణాంకాల్లో కూడా వివరాలు స్పష్టంగా గతంలోనే వెల్లడైంది. ఈ స్పైవేర్ సహాయంతో మన భారతదేశంలోని ప్రముఖుల




విపక్ష, అనుమానిత స్వపక్ష రాజకీయవేత్తల, సామాజిక కార్యకర్తల, న్యాయమూర్తుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేసి వారి వ్యక్తిగత సంభాషణలు, ఇతర గోప్యతగల సమాచారాన్ని అధికార వర్గాలు భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సేకరించారని 2021 జులై నెలలో అంతర్జాతీయ మీడియాలో సంచలన కథనాలు కూడా వెలువడిన విషయం తెలిసిందే. ఈ వివాదాన్ని కప్పిపుచ్చే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడిని తీసుకువచ్చి తప్పుడు అలెర్ట్‌లు ఇతర దేశాలకు కూడా వచ్చాయని చెప్పించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్ లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల ఐఫోన్ల యూజర్లకు ఇలా పొరపాటున అలర్టు వెళ్లాయి అని ఆపిల్ ఆనాడు బొంకింది. రాహుల్‌గాంధీతో సహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు సామాజిక కార్యకర్తల ఫోన్లహ్యాకింగ్ ఉదంతం గతంలో పార్లమెంటులోనూ కుదిపేసింది.ఇంత జరిగినా తాముస్పైవేర్‌ను కొనలేదు. వినియోగించలేదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో 'కాగ్నైసైట్' అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఏదిఏమైనా దేశపౌరుల విపక్ష నేతల,న్యాయమూర్తుల, జర్నలిస్టుల వ్యక్తిగత గోప్య సమాచారాన్ని సేకరించడం చట్టరీత్యా నైతికంగా కూడా క్షమించరాని నేరం.ఇలాంటి నీతిబాహ్య విషయాలకు కేంద్ర ప్రభుత్వమే పూనుకోవటం శోచనీయం. ♦

# పార్టీలో అంతరాలవల్లే ఎన్నికల్లో వైఫల్యం!


మోటె చిరంజీవి

స్వరాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కొత్త పథకాలు కొత్త కార్యక్రమాలతో రాష్ట్రం ముందుకు సాగుతున్న శుభ తరుణంలో కొత్త రాష్ట్రంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత టిఆర్‌ఎస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలో కెసిర్ ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి అంశాలను తీసుకుని తెలంగాణ రాష్ట్రంకోసం అనేక ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటుతో పాటు భూమికి నీళ్లు అందిస్తే భూతల్లి నుండి బంగారాన్ని పండించవచ్చు అనేవిషయాన్ని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించి తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి తెలంగాణ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచారు. నీటిని వృధా చేయకుండా చెరువులలో కాలువలలో ఉన్నటువంటి నీటిని సమృద్ధిగా వాడడానికి చెరువులను పూడిక తీసి మిషన్ కాకతీయ అనే పథకంతో చెరువుల మరమ్మత్తులు చేసి నీటి నిల్వలను పెంచారు. ఈ విధంగా నీటిని సమృద్ధిగా వాడుకున్నారు. నిధుల విషయానికొస్తే దేశంలోనే అత్యధికంగా నిధులు సమకూర్చేలా జిడిపి పెరిగినటువంటి విషయం అందరికీ విదితమే.నియామకాల విషయంలో1,60,000 పై చిలుకు ఉద్యోగాలను భర్తీచేసి, మిగతా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. కానీ టిఎస్పీఎస్సీ తప్పిదాలు, పేపర్ లీకేజీల ద్వారా ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది. దాన్ని బహిరంగంగానే తప్పు అని ఒప్పుకోకపోవడం టిఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం.బిఆర్‌ఎస్ నాయకుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వకపోవడం, కొంత మందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, జెండాలు మోసిఉద్యమం చేసినటువంటి ఉద్యమకారులను నాయకులను పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది.మొదటి ఐదేళ్లు బాగానే పర్వాలేదనిపించిన తర్వాత ఐదేళ్లు పాలన కెసిఆర్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడడం జరిగింది. 2018లో సరైన మెజారిటీ వచ్చిన పక్క పార్టీల నుండి చాలా మందిని పార్టీలో చేర్చుకొని, వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తూ అనేకపదవులు ఇచ్చారు. పార్టీ జెండాను నమ్ముకున్నటువంటి వారిని నట్టేటా ముంచారు. ఎమ్మెల్యేలు సైతం వారి క్యాడర్‌ను కాపాడుకోలేకపోయారు. వాళ్ల పరిధిలో ఉన్నగుడి, బడి,మార్కెట్, గ్రంథాలయం వంటి వాటిల్లలో కూడా నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేకపోయారు. తొమ్మిదేళ్ల పాలనలో కొన్ని మార్కెట్లలో, కొన్ని దేవాలయాల్లో 8 సంవత్సరాలు కమిటీ లేకుండా ఉండడం వారి, స్వార్థబుద్ధికి నిదర్శనం. వేరే నాయకుడు ఎదగకూడదు కార్యకర్త ఎదుగకూడదు అనే ఉద్దేశ్యంతో ఎటువంటి పదవులు ఇవ్వకుండా తాత్సారం చేస్తే,అలాంటి నాయకులను ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం మట్టికరిపించారు. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించ




లేక మాటలు చెప్పేవాళ్లకు పెద్దపీట వేశారు.పనిచేసే వాళ్లను పక్కన పెట్టారు. ముఖ్యమంత్రి మంత్రులతో పని ఉన్నప్పుడు వారిని కలిసేందుకు వెళ్లినప్పుడు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం, వారి సమస్యలను వినకపోవడం, వారి పనులను చేయకపోవడం కూడా నాయకులు జీర్ణించుకోలేకపోయారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాత్రమే ఇస్తూ, పార్టీ కార్యకర్తలను కాపాడుకోలేకపోయారు. అతి ముఖ్యమైన విషయమేమిటంటే 35 నియోజకవర్గాల్లో వ్యక్తులను మారిస్తే గెలిచేసీట్లను సైతం కోల్పోవడం బాధాకరమైన విషయం. అన్నీ తెలిసి ఉండి వ్యక్తులను మార్చలేదు. సిఎం రేవంత్‌రెడ్డి ఉచ్చులో పడి కెసిఆర్ సిట్టింగులకి సీట్లు ఇచ్చి, అధికారాన్ని కోల్పోయారు. సీట్లు మార్చిన దగ్గర ఫలితాలు వచ్చాయి. 100 మంది ఓటర్లకు ఒక బూతు ఇన్‌చార్జిని పెట్టి, మానిటరింగ్ చేయమంటే కూడా వారు సరిగా చేయకపోవడం, కొంత మందిని నమ్ముకొని పనులు అప్పగిస్తే వారు అసంపూర్తిగా పనిచేశారు. మీడియా వారిని సైతం చులకనగా మాట్లాడుతూ, చులకన చేస్తూ చూడడం వల్ల కూడా తప్పు జరిగిపోయి వారు ఓటమిచెందారు. కిందిస్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. అలాగే గత పది,పదిహేను సంవత్సరాల నుండి ఉన్నటువంటి ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కొంత మంది ఎమ్మెల్యేల పేర్లుచెప్పి అక్రమంగా సంపాదించుకోవడమే కాక, అనేక ఆక్రమణలు సైతం ఆక్రమించుకున్నారు. కుల సంఘాలతో సైతం చర్చలు జరపలేదు. పైపైకి మాత్రమే చర్చలు జరిపి వదిలేయడం జరిగింది. ఇక్కడ వ్యతిరేకతతోపాటు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, మిగతా ముఖ్య నాయకులు చెప్పినటువంటి సమస్యలను వినకుండా పెడచెవిన పెట్టడం జరిగింది. సమస్య ఉన్నదని చెప్పినా స్పందించలేదు. నాయకున్ని నమ్ముకున్నటువంటి వారు ఎన్నిసార్లు పదవులు కావాలని మొర పెట్టుకున్నప్పటికీ ఇవ్వకుండా ఆలస్యం చేయడం జరిగింది. ఇవన్నీ ఒక్కఎత్తు అయితే అనేక వర్గాలు ఏర్పడి,వర్గపోరు నడుస్తున్నటువంటి సమయం.ఇవన్నీ కూడా అభ్యర్థిఓడిపోవడానికి గల కారణాలు. ఇదే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెంచే వేతనంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వారు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వలేదని ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేశారు. వీటితోపాటు కర్ణాటకలో అమలు చేసిన ఆరు గ్యారంటీలు, తద్వారా ఏర్పడిన ప్రభుత్వం,ఆ అంశాలనే తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు వెళ్లి,సంపూర్ణమైన గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పులను వెతికే పనిలో నిమగ్నమైంది కాంగ్రెస్ ప్రభుత్వం.పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం కూడా అసెంబ్లీ వేదికగా విడుదల చేశారు. ఏదిఏమైనా 9ఏళ్ల పాలనలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ నాయకులను పట్టించుకోలేదు. నాయకుల సమస్యలను వినలేదు. సలహాలు సూచనలు చెబుతున్న బిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వినలేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలే బహిరంగంగా తెలుపుతున్నారు.కార్యకర్తలను కాపాడుకోలేని నాయకులు ఎంతోకాలం అధికారంలో నిలువరని విశ్లేషకులుఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలే ప్రధానంగా వినిపించాయి. అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా గురైనప్పటికీ వారిని ఆదుకునే నాధుడేలేడు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, వంటివి గత ప్రభుత్వాలలో నిరంతర ప్రక్రియలుగాఉండేవి. ఎప్పటికప్పుడు అప్లై చేసుకుని పొందేవారు. కానీ 9 ఏళ్ల నుండి ఒక్క కార్డు కూడా ఇవ్వని పరిస్థితి. డబుల్‌బెడ్‌రూమ్‌లను నిర్మించి అక్కడక్కడ ఇచ్చినప్పటికిని ఎక్కువ ప్రాంతాలలో ఇవ్వనటువంటి దుస్థితి కూడా ఏర్పడింది. కొంత మంది నాయకులు, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతాలలోని సమస్యలను వారికి తెలిపినప్పటికీ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లలేకపోయారు. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తల కోసం సమయాన్ని కేటాయించాలి. ♦

# ప్రజావాక్కు



## ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని రుజువైతే ఉద్యోగానికి అర్హుడిగా పరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడు పాలనకు బాధ్యత వహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారిబాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడంలేదు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాయకుల ఆరోగ్య వివరాలు వెల్లడించాలి. గతంలోజరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్య స్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఐదేళ్లపాటు రాజకీయ ఒత్తిడిని తట్టుకుని ప్రజాసేవ చేయగలరా లేదా అని తెలుసుకోవడం ప్రజల హక్కు. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలను పూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరిపి ఇంకో నాయకున్ని ఎన్నుకోవాలి.

-కె. శ్రావణి, హైదరాబాద్

## ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముందున్నవాహనాలు, రోడ్డు మార్జిన్లు స్పష్టంగా కనిపించడంలేదు. జాతీయ రహదా రులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమా దాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో కొంతమంది మృత్యువాతపడడం కలచివేస్తుంది. వీలైనంత వరకు పొగమంచులో ప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

## విలువలు నేర్పాలి

పాఠశాలల్లో సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఎథిక్స్,నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

## ఉచితాలతో ఖజానా ఖాళీ

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.చీరెలు,ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసాలేకుండా చేశారు. కానీ కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు మహాలక్ష్మిపథకం పేరుతో డబ్బులు ఇస్తున్నారు.అంతేకాకుండా బస్సులో ప్రయాణం కూడా ఉచితం చేశారు.అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆబంధు ఈ బంధు అని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు. ఓట్లకోసం అధికారంకోసం ఏమేమో చేస్తున్నారు.గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగుదేశం పార్టీలుకూడా ఎన్నో సంక్షేమ పథకాలు అందించాయి.

-రాశి, హైదరాబాద్

## రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి.మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## పేదరికంపై దృష్టిసారించండి

మనదేశం వేదభూమి. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి.దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్ర్యం,నిరుద్యోగ సమస్య, పేదరికం పెరిగిపో తుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గిరిజనుల అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే




## వికసిత్ సంకల్ప్‌యాత్రలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 8:** తమ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘర్‌కుచెందిన ఒక మహిళకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్దిదారులతో వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించినమోడీ గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవనాభ్యుదాయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, స్థానికప్రజాప్రతినిదులు సైతం పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోడీ గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. రాష్ట్రంలోని కాంకర్‌నుంచి పాల్గొన్న భూమిక భూరాయా మాట్లాడుతూ తాను మొత్తం 29 వన్‌ధన్‌గ్రూప్‌లలో ఒక గ్రూప్‌కు సెక్రటరీగా ఉన్నానని, వివిధప్రభుత్వ పథకాలు వినియోగించుకోగలిగానని, ఉజ్వల గ్యాస్,జల్‌జీవన్, ఎంఎన్‌రేగా కార్డు, రేషన్‌కార్డు, పిఎం కిసాన్‌వంటివి సాధించుకోగలిగానని చెప్పడంతో ప్రధాని అచ్చెరువొందారు. అలాగే వీరితో రేషన్ సకాలంలో అందుతున్నదీ లేనదీ కూడా విచారించారు.

ప్రభుత్వపథకాలపట్ల ఇంతపరిజ్ఞానం ఎలా వచ్చిందని ప్రశ్నించిన మోడీతో ఆమె తన కుటుంబ సభ్యులు, తల్లితండ్రులు సహకారంతో అవగాహన పెంచుకున్నట్లు తెలిపారు. తన తమ్ముడు ఇపుడు కళాశాలలో చదువుతున్నాడని, తమ గ్రామంలోని పిల్లల్ని కూడా చదివించాలని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వన్‌ధన్‌గ్రూప్‌లో తయారువుతున్న ఉత్పత్తులు మార్కెట్‌లో కిలో 700కి విక్రయిస్తున్నట్లు తెలిపింది.

తరచూ మత్తుకోసం వినియోగించే మహ్వానున సరైన పద్దతిలో తయారుచేయడాన్ని మోడీ అభినందించారు. వన్‌ధన్‌కేంద్రాలద్వారా గిరిజనులకు లబ్దిజరుగుతున్నదనడానికి భూమికి ప్రత్యక్ష నిదర్శనమని ఈసందర్భంగా మోడీ తెలిపారు. భగ్వాన్ బిర్సాముండా జయంతిరోజున పిఎం జన్‌మాన్‌యోజనను ప్రారంభించామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని నందానయలనుంచి సయీద్ ఖ్వాజా మొహియుద్దీన్‌తో కూడా మాట్లాడారు.

102 సంవత్సరాలుగా నడుస్తున్న సహకార గ్రూప్‌లో ఆయన సభ్యుడిగా కొనసాగుతున్నారు. తాను పనిచేస్తున్న గ్రూప్‌నకు నాబార్డు మూడు కోట్ల రూపాయల రుణం గోదాము వ్యవస్థకు ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు. ఈ మొత్తంతో ఐదు గోదాములు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వందేళ్లుగా గ్రామంలోని రైతులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి కొనసాగడం సంతోష కరమని మోడీ వారిని ప్రశంసించారు. ఎరువులు వినియోగం తగించాలని, సేంద్రీయ పద్దతుల్లో సాగు పెంచాలనికోరారు. యూరియా, నానో యూరియాను కూడా వినియోగించుకోవచ్చని, నానో యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో అక్కడ వినియోగించాలని సూచించారు. మిజోరమ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుంచి కూడా పలువురు లబ్దిదారులు ఈసందర్భంగా మోడీతో ముఖాముఖి ముచ్చటించారు. గత ఏడాది నవంబరు 15న ప్రారంభించినప్పటినుంచి వికసిత్ సంకల్ప్‌యాత్రపరంగా మోడీ దేశవ్యాప్తంగా పలువురు లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.



## ఖైబర్ ఫక్తుంక్వాలో పోలీస్ వ్యాన్‌పై బాంబుదాడి

### ఐదుగురు పోలీసులు దుర్మరణం

**ఇస్లామాబాద్, జనవరి 8:** పాకిస్థాన్ ఖైబర్ ఫక్తుంక్వాలో సోమవారం భారీ పేలుడు జరిగింది. ఘటనలో ఐదుగురు పోలీసులు దుర్మరణం చెందారు. మరో 20 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. పోలీసులే లక్ష్యంగా ఈ దాడి జరిగింది. బజౌర్ జిల్లాలో పోలియో వ్యతిరేక కార్యక్రమానికి బందోబస్తు కోసం ట్రక్కులో తరలిస్తుండగా ఈ దాడి ఘటన చోటుచేసుకున్నది. ఐఇడితో పేలుడు జరపగా.. ఐదుగురు పోలీసులు మృతి చెందారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. దాడి జరిగిన సంఘటనా స్థలం బజౌర్‌లోని మామూండ్ ప్రాంతం. ఈ ప్రాంతం అఫ్ఘానిస్తాన్ సరిహద్దును ఆనుకొని ఉంది.

## తమిళనాడుకు రూ.6.64 లక్షల కోట్ల పెట్టుబడులు

### రెండురోజుల ఇన్వెస్ట్ సదస్సులో గణనీయంగా ఒప్పందాలు: సిఎం స్టాలిన్

**చెన్నై, జనవరి 8:** తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన గ్లోబల్‌ఇన్వెస్టర్ల సదస్సులో రాష్ట్రానికి సుమారు 6.64 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. సదస్సు ముగింపుసభలో మాట్లాడుతూ తమ రాష్ట్రానికి గణనీయంగా అంతర్జాతీయ ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. 2030నాటికి తమిళనాడు రాష్ట్రం లక్షకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థఉన్న రాష్ట్రంగా మారుతుందన్నారు. సెమికండక్టర్, అడ్వాన్స్డ్ ఎలాక్ట్రానిక్స్ పాలసీ ద్వారా లెక్కకుమించిన పెట్టుబడుల ఒప్పందాలుజరిగాయని తెలిపారు. 6.64 లక్షల కోట్ల పెట్టుబడులతో 26,90,657 మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలుగుతామని చెప్పారు. అలాగే ప్రత్యక్షంగా 14,54,712 మందికి ఉపాధి లభిస్తుందని సీఎం తెలిపారు. తమిళనాడులో సింగపూర్ నుంచి 31వేల కోట్లపెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు.

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో కూడా కంపెనీలు స్థాపనకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారన్నారు. ఆదాని గ్రీన్‌ఎనర్జీ 24, 500 కోట్లు, అంబూజా సిమెంట్స్ 3500కోట్లు, ఆదాని కన్నెక్స్ 13,200 కోట్లు, ఆదాని టోటల్ గ్యాస్ సిఎన్జీ 1568 కోట్లరూపాయలు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. సెంబ్‌కార్ప్ 36,236 కోట్లు మేర తూత్తుకుడిలో పెట్టుబడిపెడుతున్నట్లు చెప్పారు.

## మళ్లీ తీవ్రమవుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

**కీవ్,జనవరి 8:**ఉక్రెయిన్‌పై రష్యా తాజాగా మరోసారి బాంబుల వర్షం కురిపించింది. సోమవారం జరిగిన ఈ దాడులు నివాసాలతోపాటు పరిశ్రమల భవనాలు లక్ష్యంగాసాగాయి. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడ్డారు. 'శత్రువు ప్రశాంత ప్రదేశాలనుకూడా వదిలిపెట్టడం లేదు' అని దేశంలో ప్రధాన పట్టణం కీవ్ మేయర్ తెలిపారు. 'రష్యన్లు దేనిని టార్గెట్ చేస్తున్నారో తెలియడం లేదు. ఈ దాడుల్లో పారిశ్రామిక వాడలు లక్ష్యంగా మిసైళ్లు పేల్చారు' అని కార్కివ్ మేయర్ తెలిపారు. మరోవైపు సోమవారం ఉక్రెయిన్ జరిపిన దాడుల కారణంగా తమతమ దేశంలోని బెల్గార్డ్ పట్టణంలోని 300 మంది స్థానికులను అక్కడి నుంచి వేరే ప్రదేశాలకు తరలించినట్లు రష్యాలోని బెల్గార్డ్ గవర్నర్ తెలిపారు. బెల్గార్డ్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దులోనే ఉండడం గమనార్హం.

## హైకమిషనర్లతో భారత్, మాల్దీవులు సంప్రదింపులు



### రాజుకుంటున్న వివాదం.. భారత్ సార్వభౌమత్వంపై దాడిగా ప్రకటన

### బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్న లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్

**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్ పర్యటనలపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు చేసిన అసందర్భ వ్యాఖ్యలపై దుమారం రేగింది. భారతరాయబారిని మాల్దీవుల ప్రభుత్వం సంప్రదింపులకు పిలిస్తే భారత విదేశాంగశాఖ ఇక్కడి మాల్దీవుల రాయబారిని సంజాయిషీకోరింది. తమ ప్రభుత్వ నిరసనను వ్యక్తంచేసింది. ఇప్పటికే మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు డిప్యూటీ మంత్రులను సస్పెండ్‌చేసినా ఈ నిరసనలు ఆగలేదు. ఈజ్‌మైట్రిప్ అయితే మాల్దీవులకు తమ టికెట్ల బుకింగ్‌ను నిలిపివేసింది. అనేకమంది పర్యాటకులుకూడా భారత్‌నుంచి మాల్దీవులకు వెళ్లడం మానుకున్నారు. చలనచిత్రాల షూటింగ్‌లు కూడా నిలిచిపోయేపరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పర్యాటక ఆదాయమే కీలకవనరుగా ఉన్న మాల్దీవుల ప్రభుత్వానికి భారత్‌నిర్ణయం షాక్ ఇచ్చింది. సాలీనా మూడులక్షలమందికి తగ్గకుండా మాల్దీవులకు భారత్‌నుంచి పర్యాటకులు వెళుతుంటారు. ఇక లక్షద్వీప్‌ల అడ్మినిస్ట్రేటర్ అయితే మాల్దీవుల మంత్రుల తరహా ధోరణులను ఎప్పటికీ భారత్ అంగీకరించదని ప్రఫుల్‌ఖోడా పటేల్‌పేరొనకన్నారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు భారత్‌పై ఎప్పటికీ అనుమతించబోమని, దేశం మొత్తం ప్రధాని నరేంద్రమోడీ వెంట నడుస్తున్నదని పేర్కొన్నారు. మాల్దీవుల ప్రభుత్వం ఈ వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. మా విలువలు ప్రత్యేకమని, భారతీయులు అపరిశుభ్రంగా ఉంటారనిచెప్పడం దేశానికే అవమానకరమని, పరిశుభ్రత అనేది భారత్‌నుంచే ప్రపంచదేశాలకు వ్యాపించిందని ఆయన గుర్తుచేసారు. బాలివుడ్‌నటులు, క్రికెటర్లుసైతం మాల్దీవుల మంత్రుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. మాల్దీవులనుంచి ఎవరు తమ వద్దకు వచ్చినా గౌరవంగా స్వాగతిస్తామని లక్షద్వీప్ అంటేనే పర్యాటక దీవులని ఎవరు వచ్చినా గౌరవిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ పర్యటించిన తర్వాతనుంచి అక్కడి పర్యాటక వివరాలను తెలుసుకునేందుకు ఆన్‌లైన్‌లో లక్షలాదిమంది శోధించినట్లు తేలింది. ఇప్పటికీ 3400శాతం ఇంటర్నెట్‌లో మాల్దీవులు, భారత్ మధ్య నెలకొన్న వివాదాన్ని శోధించినట్లు మేక్‌మైట్రిప్ వెల్లడించింది. అయితే తాము మాత్రం ఆద్వీపదేశానికి బుకింగ్‌లను నిలిపివేసామన్నారు.

**మాల్దీవులకు ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేసిన ఈజ్‌మైట్రిప్**

భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేయాలని సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సంస్థ ఢిల్లీ కేంద్రంగా సేవలు అందిస్తోంది. నిషాంత్ పిట్టి, రికాంత్ పిట్టి, ప్రశాంత్ పిట్టి దీనికి 2008లో స్థాపించారు. ప్రధాని మోడీ గత వారం లక్షద్వీప్‌లో పర్యటించి సాహసాలు చేయాలనుకునే వారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. ఆ వెంటనే ఈజ్‌మైట్రిప్ స్పందించింది. 'లక్షద్వీప్‌లోని బీచ్‌లు కూడా మాల్దీవులు, సీషెల్స్‌లో వలే బాగుంటాయి. మన ప్రధాని ఇటీవల వెళ్లిన ప్రాంతంలో పర్యటనల నిమిత్తం మా సంస్థ క్రూజీ ఆఫర్లు తీసుకురానుంది' అని వెల్లడించింది.

## అయోధ్య ప్రాణప్రతిష్ట వేడుకకు ఏడువేలమంది అతిథులు!



**అయోధ్య, జనవరి 8:** అయోధ్యలోని రామమందిరంలోప్రాణప్రతిష్ట కార్యక్రమానికిగాను రామజన్మభూమి తీర్థట్రస్టు ఏడువేల మందికి ఆహ్వానాలు పంపించినట్లు ప్రకటించింది. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, పారిశ్రామికవేత్తలు ముకేష్ అంబాని, గౌతమ్ ఆదాని వంటివారికి కూడా ఆహ్వానాలు వెళ్లాయి. ఆహ్వానపత్రాలను కూడా విభిన్న రీతిలో డిజైన్‌చేసారు. మొత్తం అలనాటి రామమందిర చరిత్రను స్పష్టం చేసేవిధంగా ఆహ్వానపత్రికలనురూపొందించారు. వీరితోపాటు విభిన్న రంగాలకు చెందినప్రముఖులను కూడా ఆహ్వానించారు. అనేక గిరిజన సంతతికి చెందిన ప్రతినిధులు, రూపశిల్పులు కూడా ఎందరో వస్తున్నారు. రామమందిరంలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22వ తేదీ జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీసైతం ఈకార్యక్రమంలోపాల్గొంటారు. పోస్టల్, కొరియర్లద్వారానే కాకుండా టెంపుల్‌ట్రస్టుకు ఉన్న వలంటీర్ నెట్‌వర్క్‌ను ఈ ఆహ్వానాల పంపిణీకి వినియోగిస్తోంది. రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, సోనియా గాంధీలకు వ్యక్తిగతంగా ఆహ్వానాలను టెంపుల్‌ట్రస్టు ప్రతినిధి స్వయంగా అందించారు. అలాగే ఈకార్యక్రమానికి దేశవ్యాప్తంగా నాలుగువేల మంది సాధుపుంగవులు కూడా వస్తున్నారు. విదేశాలనుంచి 50మందికిపైగా విశిష్ట అతిథులు వస్తున్నట్లు ప్రకటించింది. విదేశీ అతిథులకు కూడా స్వయంగా కలిసి ఆహ్వానాలు అందించినట్లు ట్రస్టు ప్రకటించింది. రామజన్మభూమి, బాబ్రిమసీదుకేసులో ముఖ్య లిటిగెంట్ అయిన ఇక్బాల్ అన్సారికి సైతం ఈ ప్రతిష్టాపన ఉత్సవానికి ఆహ్వానం అందించారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని, రామ్‌జన్మభూమి వివాదాన్ని పరిష్కరించి శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసారన్నారు. అరుణ్‌గోవిల్, దీపికా చిక్లియా వంటి వారు రామాయణ్‌సీరియల్‌లో ముఖ్యపాత్రలు పోషించారు. వీరిని కూడా ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆహ్వానాలు హిందీ, ఇంగ్లీషుభాషల్లో ముద్రించారు. ఆహ్వానంతోపాటే ఒకబుక్లెట్‌ను కూడా అందిస్తున్నారు. ట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మాట్లాడుతూ 50 మంది కర్‌సేవకుల కుటుంబాలనుకూడా ఆహ్వానించారు. రామమందిర్ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరుల కుటుంబీకులను ఆహ్వానించామన్నారు. న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలు, కవులు కూడా ఆహ్వానాలు అందుకున్నవారిలో ఉన్నారు. నగారా శైలిలో రామమందిరం నిర్మించామని, 380 అడుగులు పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం జరిగిందని, 392 స్తంభాలతోపాటు మొత్తం 44 గేట్లు ఏర్పాటుచేసారన్నారు.

## 44,015 కోట్లమేర బోగస్ ఐటిసి క్లెయిమ్



**న్యూఢిల్లీ, జనవరి 8:** బోగస్ సంస్థలను స్థాపించి జీఎస్టీని ఎగవేయడమేకాకుండా 44,015 కోట్లరూపాయలు ఐటిసిని క్లెయిమ్‌చేసినట్లు జీఎస్టీ సెంట్రల్ అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి మొత్తం 29,273 బోగస్ సంస్థలు అవినీతికి పాల్పడానడయి. అయితే ఇలాంటి బోగస్ రిజిస్ట్రేషన్లను కట్టడిచేయడంద్వారా ఇప్పటివరకూ 4646 కోట్లరూపాయలు ఆదాచేయడం జరిగింది. అక్టోబరు డిసెంబరుత్రైమాసికంలో 4153 బోగస్‌సంస్థలు ఐటిసి పొంది, పన్నులు ఎగవేసినట్లు తేలింది. 12,036 కోట్లరూపాయలు ఈ విదంగా అక్రమ కైంకర్యం జరిగిందని తేల్చారు. సెంట్రల్ జీఎస్టీ అధికారులు 2358 బోగస్ సంస్థలను గుర్తించినట్లు తెలిపారు.

మహారాష్ట్ర ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 926 బోగస్ సంస్థలు గుర్తించారు. రాజస్థాన్‌లో 507, ఢిల్లీలో 483, హర్యానాలో 424 సంస్థలు గుర్తించారు.

ఈ త్రైమాసికంలోనే 1317 కోట్లు అక్రమ ఐటిసిలను గుర్తించారు. 319 కోట్లరూపాయలను రికవరీచేస్తే 997 కోట్లరూపాయలను ఐటిసి బ్లాక్ చేయడంద్వారా అక్రమ మార్గంలోకి వెళ్లకుండా నిరోధించారు. ఇప్పటివరకూ ఈత్రైమాసికంలో 41 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. గత ఏడాది మే నెలనుంచి చేపట్టిన రికవరీ డ్రైవ్‌తో మొత్తం 29,273 సంస్థలు ఇలా బోగస్ ఐటిసి క్లెయిమ్‌చేసినట్లు గుర్తించారు. మొత్తం 44,015కోట్లు అక్రమంగా అనుచితలబ్దిపొందినట్లు గుర్తించారు. అలాగే రికవరీలద్వారా 4646 కోట్లు రాబట్టారు.

మరో 3802 కోట్లను ఐటిసి బ్లాక్‌చేయడంద్వారా కట్టడిచేసారు. 121 మందిని అరెస్టుచేసినట్లు కూడా జీఎస్టీ సెంట్రల్ అధికారులు గుర్తించారు. అదే మహారాష్ట్రలో అయితే 926 బోగస్‌సంస్థలను గుర్తించారు. 2201 కోట్ల బోగస్ క్లెయిమ్‌లుచేసారని ఈసందర్భంగా 11 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీలో కూడా 483 బోగస్‌సంస్థలు 3028 కోట్ల ఐటిసి క్లెయిమ్‌చేస్తే 11 మందినిఅరెస్టుచేసారు. ఆంధ్రప్రదేశ్‌లోకూడా 19 బోగస్‌సంస్థలు 765కోట్ల ఐటిసిని క్లెయిమ్‌చేసాయి. హర్యానాలో 424 బోగస్‌సంస్థలు 624కోట్లమేర ఐటిసి క్లెయిమ్‌చేసాయి.

ఉత్తరప్రదేశ్‌లోకూడా 443 బోగస్‌సంస్థలు జిఎస్టీ ఎగవేయడంతోపాటు 1645 కోట్లు ఐటిసి క్లెయిమ్‌చేసాయి. ఐదుగురిని అరెస్టుచేసారు. జిఎస్టీ రిటర్నులు సకాలంలో రాకుంటే జరిమానాలు, రద్దుచేయడం వంటి వాటివల్లపన్ను వసూళ్లు మరింతగా మెరుగుపడ్డాయి. దీనితో ఎక్కడికక్కడ ఆన్‌లైన్‌లోనే నిఘావ్యవస్థ పటిష్టం కావడంతో జిఎస్టీ ఎగవేతకు కళ్లెం పడిందనే చెప్పాలి.



## మళ్లీ జాబిల్లిపైకి అమెరికా ల్యాండర్

**వాషింగ్టన్,జనవరి 8:** దాదాపు 50ఏళ్ల తర్వాత అగ్రరాజ్యం అమెరికా మరోసారి జాబిల్లిపైకి ల్యాండర్‌ను పంపించింది. వచ్చే నెలాఖర్లో ఇది చంద్రుడిపై అడుగు పెట్టనుందని తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో నాసా..అర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్‌ను నిర్వహించింది. సోమవారం.. లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్‌ను పంపించడం దాదాపు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్‌ను ఓ ప్రైవేట కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం. ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'వల్కన్' రాకెట్ ఈ ల్యాండర్‌ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్నీ సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేదిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టు ఇచ్చింది. పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు అస్ట్రోబోటిక్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. 1969లో అపోలో 11 రాకెట్‌లో వెళ్లిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బుజ్ ఆల్డ్రింగ్, బుజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరు సార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది.

తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్‌కు ఇది కీలకం కానుంది. చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అంతకంటే ముందుగానే మరో కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్‌ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్ట తొలిదేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగానూ నిలిచింది. అంతకు ముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.

## 'అయోధ్య' విరాళాలు మొత్తం ఎంత?

**అయోధ్య,జనవరి 8:** అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి విరాళాల రూపంలో ఇంతరకూ ఎంత మొత్తం వచ్చిందానే ప్రశ్న చాలా మంది మదిలో మెదిలే ఉంటుంది. అలాగే ఎవరు అత్యధిక మొత్తంలో విరాళం సమర్పించారనేది దానిపై కూడా చాలా మంది ఆలోచించే ఉంటారు. ఇప్పుడు ఆ ప్రశ్నకు ఏ మీడియా దగ్గరున్న సమాధానం తెలుసుకుందాం.

అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి దేశంలోని 11 కోట్లమంది ప్రజల నుంచి రూ.900 కోట్లు సేకరించాలని రామమందిర్ ట్రస్ట్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే డిసెంబర్ ఆఖరి వరకు రామాలయ నిర్మాణానికి ఐదువేల కోట్ల రూపాయలకు పైగా విరాళాలరూపంలో అందింది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం రామమందిర నిర్మాణం కోసం ఇప్పటి వరకు 18 కోట్ల మంది రామభక్తులు నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాలలో సుమారు 3,200కోట్ల రూపాయల మొత్తాన్ని జమచేశారు. ఈ బ్యాంకు ఖాతాలలో విరాళంగా వచ్చిన మొత్తాన్ని ట్రస్ట్ ఫిక్సిడ్ డిపాజిట్ చేసింది. దానిపై వచ్చిన వడ్డీతో ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంజరిగింది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఆధ్యాత్మిక గురువు, కథకులు మొరారీ బాపు అయోధ్యలో నిర్మితమవుతున్న రామాలయానికి అత్యధిక విరాళం అందించారు. మొరారీ బాపు నూతన రామాయల నిర్మాణానికి 11.3 కోట్ల రూపాయల విరాళం ఇచ్చారు. దీనికి తోడు యూఎస్ఏ, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న అతని అనుచరులు సమిష్టిగా, విడివిడిగా ఏనిమిది కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారు. గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ఢోలాకియా రామమందిర నిర్మాణానికి 11 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అయోధ్యలోని రామాలయానికి తొలివిదేశీ విరాళం అమెరికానుంచి వచ్చింది.

అమెరికాలోఉన్న ఒక రామభక్తుడు ఆలయట్రస్ట్‌కు విరాళంగా రూ.11,000 పంపాడు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విరాళాలు సేకరించే ప్రచారాన్ని అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2021, జనవరి 14న ప్రారంభించారు. రామ మందిరానికి విరాళం ఇచ్చిన మొదటి వ్యక్తి రామ్‌నాథ్ కోవింద్. ఆయన శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు చెక్కు రూపంలో రూ. 5లక్షలు విరాళంగా అందించారు.

## 500 మంది విద్యార్థినులపై వర్సిటీప్రొఫెసర్ లైంగిక వేధింపులు!

### పిఎంఒ, సిఎంఒలకు ఆకాశరామన్న ఫిర్యాదులు

**సిర్సా(హర్యానా), జనవరి 8:** సిర్సాలోని చౌదరి దేవిలాల్‌యూనివర్సిటీలో పనిచేసునతన్న ప్రొఫెసర్ ఒకరు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆయన జాబితాలో ఐదు వందలమంది విద్యార్థినులు ఈ తరహా లైంగింక వేధింపులకు పాల్పడిన వారేనని చెపుతూ వారంతా ప్రధానికార్యాలయానికి, హర్యానా సీఎం మనోహర్‌లాల్‌ఖట్టర్‌కు ఫిర్యాదులుచేసారు. వెంటనే ఆతడిని సస్పెండ్‌చేసి రిటైర్డ్ జడ్జితో విచారణజరిపించాలని డిమాండ్‌చేసారు. ఈ ఫిర్యాదు కాపీలను వైస్‌ఛాన్సలర్ డా.అజ్మీర్‌సింగ్ మాలిక్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హర్యాన హోంమంత్రి అనిల్‌విజ్ జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖాశర్మ ఇతర సీనియర్‌ప్రభుత్వ అధికారులు, మీడియా సంస్థలకు కూడా విడుదల చేసారు. ప్రొఫెసర్ తమపై ఎప్పుడూ అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపించారు. తమను ఆయన కార్యాలయానికి పిలిపించుకునే వాడని, వారిని బాత్‌రూమ్‌లకు తీసుకెళ్లి ప్రైవేటు భాగాలను స్పృశిస్తూ అసభ్యంగా ప్రవర్ధించేవాడని ఆరోపించారు. వారు నిరసన తెలిపినా, ప్రతిఘటించినా వారికి పరిస్థితి తీవ్రంగా ఉంటుందని బెదిరించేవాడన్నారు. కొన్నినెలల తరబడి ఇలా జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ ఆయన పైకి మాత్రం అందరికీ గౌరవప్రదమైన వ్యక్తిగాకనిపిస్తాడని, లోపల మనిషి వేరని అన్నారు. ఆయనకు రాజకీయ పలుకుబడి కూడా దండిగాఉందని, ఎదిరిస్తే తమను సస్పెండ్ చేయిస్తామని బెదిరించేవాడని అన్నారు. వైస్‌ఛాన్సలర్‌కూడా తాముచేసే ఆరోపణలను అణిచివేసారని, తమకు మార్కులు ఎక్కువ వేస్తామని, లిఖిత పరీక్షలు, అభ్యాసపరీక్షల్లో మార్కులు ఎక్కువ వేస్తామని భ్రమలు కల్పించారన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.రాజేశ్‌కుమార్ బన్సాల్ తనకుఈ ఫిర్యాదు అందిందని, అయితే ఎవరు రాసిందీ ఎవరిపేరిట వచ్చింది కూడా లేఖలో లేదన్నారు. మరోపక్క పోలీసులు విచారణప్రారంభించారు. యూనివర్సిటీలో కూడా ఇలాంటి ఫిర్యాదులపై ఏర్పాటుచేసిన కమిటీ విచారణచేస్తోందని తెలిపారు. ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, లేఖలో ఎవరిపేరు లేదని, అయినా తాము విచారణచేస్తామని వరిసటీ అదికారులు తెలిపారు.

## అక్రమ మైనింగ్ కేసులో ఐఎన్‌ఎల్‌డి పార్టీ నేత దిల్‌బాగ్‌సింగ్ అరెస్టు

**చండీగఢ్, జనవరి 8:** అక్రమ మైనింగ్ కేసులో హర్యానా మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహాయకుడు కుల్వింధర్‌సింగ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డి)కు చెందిన దిల్‌బాగ్ సింగ్, సోనిపట్‌లోని కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంర్ పన్వార్ ప్రాంగణాలపై ఈ నెల 4వ తేదీ నుంచి ఇడి దాడులు నిర్వహించింది. దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహచరుల ఆవరణలో విదేశీ ఆయుధాలు, 300 కాట్రిడ్జులు, 100కుపైగా మద్యం సీసాలు, రూ. 5 కోట్ల విలువైననగదు, సుమూరు 5 కిలోల ఆభరణాలను ఇడి స్వాధీనం చేసుకుంది. దిల్‌బాగ్ సింగ్, కుల్వింధర్‌సింగ్‌లను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. లీజు గడువు ముగిసినప్పటికీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా యమునానగర్ పరిసర జిల్లాల్లో అక్రమ మైనింగ్ చేపట్టినట్టు దర్యాప్తులో తేలింది.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు



హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

## యాసంగికి 19.24 లక్షల టన్నుల ఎరువులు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎరువులకు ప్రధానంగా యూరియాకు ఎక్కడా కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,67,788 టన్నుల మేర యూరియా లభ్యత ఉంద న్నారు. హైదరా బాద్‌లోని సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజనుకు గాను 19.24 లక్షల టన్నుల మేర వివిధ రకాల ఎరువులు అవసరం ఉంటుందనే అంచనాతో ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. గత యాసంగిలో 7.01 లక్షల టన్నుల వివిధ రాకాల ఎరువులు నిల్వ ఉండగా, ప్రస్తుత సీజనుకు గాను 9 లక్షల టన్నుల ఎరువులను సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.

గత ఏడాదితో పోలిస్తే ఇది 28 శాతం అధికకమ న్నారు. గత యాసంగిలో ఈ సమయానికి 3.57 లక్షల టన్నులు నిల్వ ఉండగా, ఇప్పుడు 4.68 లక్షల టన్నుల మేర నిల్వ ఉంచినట్లు పేర్కొన్నారు. ముందస్తుగా రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం నెల వారీగా రాష్ట్రానికి కేటాయించిన వివిధ రకాల ఎరువులను ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో ముందుగా వేసే పంటల ప్రణాళికకు అనుగుణంగా రైతుల అవసరాల మేరకు సరఫరా చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయి రైతాంగం వరకూ ఈ ఎరువులను సకాలంలో చేరేలా మార్క్‌ఫెడ్ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘు నందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాటేసిన కల్తీ వరి విత్తనాలు

### భారీగా నష్టపోయిన రైతాంగం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో కల్తీ విత్తనాలతో పలువురు రైతులు భారీగా నష్టపోయారు. రాష్ట్రంలో ఎంటియు పేరుతో ఉన్న వరి విత్తనాలను సాగు చేసిన రైతులు నష్టపోయి రోడ్డున పడ్డారు. ఖమ్మం, ఆదిలాబాద్, సూర్యాపేట్, వరంగల్ తదితర ఉమ్మడి జిల్లాల్లోని పలు చోట్ల రైతులకు కొందరు ఏజెంట్లు, విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలను అంటగట్టినట్లు తెలియ వచ్చింది. నాటిన రెండున్నర నెలలకే వరి కంకు లన్నీ తాలుగా మారడంతో నకిలీ విత్తనాలతో మోసపోయినట్లు రైతులు గ్రహించారు. ఈ రకం వరి పంట 5 నెలల 15 రోజులకు కోతకు రావాల్సి ఉండగా, నాలుగు నెలల లోపే కోతకు వచ్చిందని పలువురు రైతులు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోనే 400 ఎకరాల్లో కల్తీ విత్తనాలతో రైతులు ఆర్థిక నష్టాలకు గురైనట్లు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## కెసిఆర్ కుటుంబాన్ని ఓడించాలని జనం ఆశించారు!

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సిట్టింగ్‌లను కొంత మంది మార్చితే ఓడిపోయే వాళ్లం కాదని కెటిఆర్ భాష్యం చెప్పు కుంటు న్నారు కానీ ప్రజలు కెసిఆర్ కుటుంబంను ఓడించాలని జనం ఆశించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజులుగా ప్రజలు సంతోషంగా వున్నారని నియంతల పాలన ఇక మళ్లీ కోరుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ అప్రతిష్ట పాలైందని కెటిఆర్ అనడం విడ్డురంగా వుందని ఆయన అన్నారు. మాది జాతీయ పార్టీ అయినా రాష్ట్ర స్థాయిలో విభాగంకు తెలంగాణ ఉంది కానీ మీ పార్టీలో తెలంగాణ పదమే లేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ పదం మార్చి బిఆర్ఎస్ ను పెట్టి తెలంగాణ ఉనికి లేకుండా చేశారని విమర్శించారు. జిల్లాల భౌగోళిక సరిహద్దులు శాస్త్రీయంగా నిర్ణయించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేయాలని భావించడంలో తప్పేమి ఉందని ఆయన అన్నారు. 33 జిల్లాలను సాపేక్షంగా ఉండేలా చూస్తామని ముఖ్యమంరతి చెప్పారని ఆయన అన్నారు. సమీక్షల పేరుతో కెటిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారు. సిట్టింగ్‌లను మార్చినా బిఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం నిరంకుశ పాలన మార్చాలని ప్రజలు భావించి మార్చివేశారు అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన వీళ్ళు ఓటమి పాలైన తరువాత కూడా అసలు విషయం గుర్తించడంలేదని ఆయన ఎగతాళి చేశారు.

## వైఎస్ మరణంపై అవాస్తవాలు ప్రచారం..

# ఎపి డిప్యూటీ సిఎంపై ఫిర్యాదు

### ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి మరణంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న ఎపి ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామిపై కఠినచర్యలు తీసుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం ప్రమాదం కాదని సోనియాగాంధీ కారణమని ఆదివారం నారా యణ స్వామి ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో కూడా ప్రసారం కాకుండా అడ్డుకోవాలని మల్లురవి పోలీసులను అభ్యర్థించారు. వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి నికార్సైన కాంగ్రెస్ వాది అని ఆయనకు సోనియాగాంధీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని చివరిశ్వాస వరకు ఆయన కాంగ్రెస్ వాదిగా బ్రతికారని అన్నారు.

రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలనే ఆకాంక్షతో ఆయన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కృషిచేశారని తెలిపారు. వైఎస్ తుఫాను కారణంగా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారని ఆయన మృతదేహం వెతకడానికి యుద్ధవిమానాలతో అడువులు జల్లెడ పట్టించింది ఆనాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం అని ఆయన గుర్తుచేశారు.

సోనియాగాంధీ ఆయన మృతదేహంకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయించారని రాజశేఖర్ రెడ్డికి ఇప్పటికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం ఉందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ ఆమె కుటుంబం కూడా వైఎస్ పట్ల ఎనలేని గౌరవ వుందని అన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మధుయాష్కీగౌడ్, పల్లం రాజు తదితరులు

# శాంపిట్రోడా నాకు రోల్‌మోడల్

### డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** టెలికమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికిన ప్రముఖ రచయిత శాంపిట్రోడా తనకు రోల్ మోడల్ అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క అన్నారు. ఈమేరకు సోమవారం బంజారా హిల్స్‌లోని ఓ హోటల్‌లో శాంపిట్రోడా రచన చేసిన 'రీడిజైన్ ద వరల్డ్' తెలుగులో అనువాదం చేసిన 'ప్రపంచానికి కొత్తరూపం ఇద్దాం' అనే పుస్తకాన్ని మాజీ కేంద్రమంత్రి ఎం.ఎం పల్లం రాజు, పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధయాష్కీ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రచయిత శాంపిట్రోడా రచన చేసిన ప్రపంచానికి కొత్తరూపం ఇద్దాం కదలిరండి అనే పుస్తకం దేశంతోపాటు సమాజాన్ని మార్చి వేస్తుందన్న నమ్మకం తనకు ఉందని తెలిపారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అసమానతలు పెరగడం సమాజానికి హానికరమని రచయిత ఈ పుస్తకంలో విశ్లేషణాత్మకంగా పొందుపరిచారన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో గత పదిసంవత్సరాలుగా ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న పాలన అందించడానికి తమవంతుగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రయత్నానికి సాంకేతికంగా, మేధోపరంగా మద్దతు సహకారం అందించడానికి రాష్ట్రానికి రావాల్సిందిగా శ్యాంపిట్రోడాకు విజ్ఞప్తి చేశారు. దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ ఈదేశంలో టెలికమ్యూనికేషన్ రంగాన్ని తీసుకువచ్చేందుకు అమెరికాలో ఉన్న శ్యామ్‌పిట్రోడా మెదస్సును గుర్తించి అడ్వైజర్‌గా సేవలు తీసుకున్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. మనుషుల మధ్య ఉన్న దూరాన్ని చాలా దగ్గరగా తీసుకురావడానికి టెలి కమ్యూనికేషన్ ద్వారా భారీ విప్లవాన్ని పిట్రోడా తీసుకువచ్చారని పేర్కొన్నారు. క్వాడ్‌జెన్ వైర్‌లెస్ సొల్యూషన్ చైర్మన్ సిఎస్‌రావు మాట్లాడుతూ రీడిజైన్ దివరల్డ్ పుస్తకం ప్రపంచ క్రమం ఎలా ,ఎందుకు మారాలి, హైపర్ కనెక్టివిటీ ప్రపంచాన్ని ఎలా మార్చగలదో సూచిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు అనువాద కర్త పోలదాసు నర్సింహ్మారావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వరున్ల, ఐపిఎస్ వివి లక్ష్మీనారాయణ, సాంబశివరావు, కె.ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హారితహారం పేరిట కోట్లు దండుకున్న కెసిఆర్ ప్రభుత్వం

### ఆటోడ్రైవర్ల నిరసన వెనుక బిఆర్ఎస్ నేత ప్రమేయం

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారద

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** హరితహారం పేరుతో బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్ళలో కోట్ల రూపాయలు దండుకున్నారని టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ళ శారద ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులారా మీ అవినీతి అంతా బయటికి తీస్తాం ముందున్నది ముసళ్ళ పండుగా అని ఆమె చమత్కరించారు. ఇరిగేషన్‌శాఖలో కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీటిని అదనంగా కొత్తగా ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. మిషన్ భగీరథ ఉపరిత శిరోభాండగారాలు శిథిలావస్థలో వున్నాయని వాటి పక్కన ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ నిర్మించిన ఓహెచ్‌ఆర్‌లు బలంగా వున్నాయని అన్నారు. గ్రామాల్లో అవి ఎప్పుడు కూలుతాయో అనే భయంతో ఉన్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలు అధికారంలో వుండి తెలంగాణవాసులకు కనీసం పెద్దపెద్ద సంస్థలు నిర్మించే అవకాశం కూడా కల్పించలేదని తెలంగాణ ప్రజలుకు ఏం చేశారని ఇప్పుడు మీకు తెలంగాణ వాదం గుర్తుకొచ్చిందని ప్రశ్నించారు. ప్రజలందరికి ఆరు గ్యారెంటీ స్కీములు అందుతాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అడ్డుకోవడానికి ఆటోడ్రైవర్లతో బిఆర్ఎస్ నాయకులు కలిసి కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేశారాఅని ఆమె ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించలేదు. పబ్లిక్ సర్వీసు కమీషన్ పేపర్‌లీకేజిలు చివరికి స్కూల్ పిల్లలు రాసే వార్షిక పరీక్షలు పేపర్లు కూడా రహస్యంగా ఉంచడంలో విఫలమైన అసమర్థలు బిఆర్ఎస్ పాలకులు అని ఆమె దుయ్యబట్టారు. పోలీసు శాఖలో కూడా ఉద్యోగులు మీ నిర్వాకం వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.

# అభయ హస్తం దరఖాస్తుదారులపై సైబర్ నేరగాళ్ల నజర్

### గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఒటిపి అడిగితే వివరాలు చెప్పవద్దు: పోలీసుల సూచన

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు బరితెగించారు. ఇప్పటి వరకు సంపన్నవర్గాలతో పాటు ఉద్యోగులను టార్గెట్ చేసిన సైబరాసురులు ఇప్పుడు రా ష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అభయ హస్తం దరఖాస్తులపై దాడులకు సిద్ధమైనట్లు పోలీసులు గుర్తించారు. అభయ హస్తం దరఖాస్తుదారుల్లో 90 శాతం వరకు బీద, మధ్య తరగతి ప్రజలే వుండడం, ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే అధికంగా వుండడంతో వీరికి టోకరా వేసి వారి బ్యాంకుల్లో వున్న సొమ్మును కాజేసేందు కు సైబర్ నేరగాళ్ల పథకం పన్నారని పోలీసులకు సమాచారం అందింది, అభయ హస్తం దరఖాస్తులో రేషన్ కార్డు, గ్యాస్ సిలిండర్‌పై 500 రూపాయల సబ్సిడి, ఫించన్, ఇందిరమ్మ ఇల్లు వగైరా ఎక్కువగా వుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల తెలివిగా రంగంలో దిగి వీటి వివరాలు సేకరించి, దరఖాస్తుదారులకు నేరు గా ఫోన్‌లు చేస్తూ మీకు రేషన్ కార్డు మంజూరైందని, ఇందిరమ్మ ఇల్లు వచ్చేసిందని, రేషన్ కార్డు ఇచ్చేస్తున్నారని, ఫించన్ వస్తుందని నమ్మించి బ్యాంకు ఖాతాల వివరా లతో పాటు ఇంటి చిరునామా తెలుసుకుంటున్నారని, ఆ తరువాత మీ సెల్ ఫోన్‌కు ఒక ఓటిపి వచ్చిందని అడిగి అది చెప్పగానే బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును కాజేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం దరఖాస్తులు కోటీ 25 లక్షల వరకు వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించడం తెలిసిందే. వీటి వివరాలను ఆయా ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాల నుంచి సైబర్ నేరగాళ్ల ఇప్పటికే సేకరించినట్లు పోలీసులకు సమాచారం అందింది. వీటిని గోప్యంగా వుంచే అవకాశం లేదుకాబట్టి నేరగాళ్ల తెలివిగా కాజేసి, ఇందులోని సెల్‌ఫోన్ నంబర్ల ఆధారంగా దరఖాస్తుదారులకు ఫోన్లు చేసి తెలివిగా బురిటికొట్టించి ఆనక బ్యాంకుల్లోని ఖాతాల నుంచి సొమ్మును కొల్లగొట్టేందుకు పథకం వేశారని పోలీసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కర్నాటకతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో ఇటువంటి మోసాలు జరిగాయని, ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేసే ప్రమాదం వుందని పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో అభయ హస్తం దరఖాస్తుదారులు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లు చేసి ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దని కోరసాగారు.

## ఇంటర్ సర్కిల్ కబడ్డీలో ఎస్‌బిఐకి శ్రీనివాస్ నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ముంబైలో ఈ నెల 10వ తేదీ నుండి ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్‌కు వై శ్రీనివాసరావు నాయకత్వం వహించనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుండి మొత్తం 16 సర్కిల్స్ జట్లు పాల్గొం టున్నాయి. ఇందులో ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ జట్టులో వై శ్రీనివాసరావు, ఎం నర్సింగ్‌రావు, సికె సాగర్‌యాదవ్, సి విజయ కుమార్‌యాదవ్, ఎం సునీల్‌కుమార్, బి తరుణ్, ఎం మల్లికార్జున్‌యాదవ్, రమేశ్‌బానోత్, ఎ సెయిలర్‌మోసెస్, బి రవికుమార్, కె అరవింద్, బివై ధన్‌కిషోర్‌లు ఉన్నారు.

## తప్పుడు ప్రచారంచేస్తే సహించేది లేదు

### ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు హెచ్చరించారు. తనపై తప్పుడు, లేనిపోని వార్తలు రాస్తున్న పలు వెబ్ సైట్‌లకు ఈ వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో పక్కన ఉంటూనే మనపై రాళ్లు వేస్తారన్నారు. ప్రతీ సంక్రాంతికి చిన్న సినిమాలు విడుదల అవుతుంటాయని, ఏదో ఒక రకంగా తనపై ప్రతీ సంక్రాంతికి కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి తనపై మాట్లాడిన మాటలను కొన్ని వెబ్ సైట్లు తప్పుగా వక్రీకరించాయన్నారు. అటువంటి లేనిపోని దుష్ప్రచారం చేస్తే వాటిని సహించేది లేదని స్పష్టం చేశారు. వ్యాపార పరంగా వచ్చే విమర్శలను వాళ్లకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్నారు. హనుమాన్ సినిమా విడుదల చేయాలని చెప్పినట్లు తెలిపారు. నైజాంలో హనుమాన్, గుంటూరు కారం సినిమాలకు థియేటర్లు ఉన్నాయన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో లక్ష కోట్ల అవినీతి

### కెసిఆర్‌ను రక్షించాలని బిజెపి తాపత్రయం

### మురళీధర్‌రావును తొలగిస్తేనే కాళేశ్వరం వాస్తవాలు బయటకొస్తాయి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణను పదేళ్ల పాలించిన కెసిఆర్ పాలనలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవినీతిపై న్యాయ విచారణ అడ్డుకోవాలని భారత రాష్ట్ర సమితి చూస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ 'కాళేశ్వరంపై న్యాయ విచారణను అడ్డుకోవాలని తన మిత్రపక్షమైన బిజెపిని భారత రాష్ట్ర సమితి సాయం కోరింది. జ్యుడిషల్ విచారణ చాలా పారదర్శకమైంది. పారదర్శక విచారణ కోసమే ప్రభుత్వం ఆ విచారణ జరిపిస్తోంది, జ్యుడీషియల్ విచారణలో అవసరమైతే సిబిఐ సహాయం తీసుకోవచ్చు. సిబిఐతో విచారణ చేపట్టాలనే బిజెపి నేతల డిమాండ్‌లో కెసిఆర్ రక్షించాలనే తాపత్రయం కనిపిస్తోంది" అని విమర్శించారు. తెలంగాణ పదాన్ని చెరిపి వేయాలని కాంగ్రెస్ కుట్రచేసిందని కెటిఆర్ అనడం ఆశ్చర్యంగాను హాస్యాస్పదంగాను వుంది, పార్టీ పేరులోనే తెలంగాణను తొలగించినారు. తెలంగాణ పదాన్ని చెరిపేసింది మీ నాయన కెసిఆర్ అని జీవన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం లక్ష్యాలను నీరుగార్చిందే కెసిఆర్ అని జీవన్‌రెడ్డి దుయ్యబట్టారు. మీరు అధికారంలో ఉన్నపుడు మీకు అవినీతి తప్ప ప్రజలు పట్టలేదుని అని ఎద్దేవా చేశారు. న్యాయ విచారణను అడ్డుకొనేందుకు బిజెపి బిఆర్ఎస్ రెండు ఒక్కటైనాయి. సిబిఐ విచారణ కన్నా న్యాయవిచారణ గొప్పది, సిబిఐ కేంద్రం అజమాయిషీలో పనిచేసే సంస్థ నిష్పాక్షితపై అనుమానాలు వుంటాయి. అదే జ్యుడిషియల్ విచారణ పారదర్శకంగా కొనసాగుతుంది. కేంద్ర అజమాయిషీలో పనిచేసే ఇడి కవిత లిక్కర్ కేసును మరుగున పరిచిన సంఘటన మన కళ్ళముందే ఉందికదా అని ఆయన బిజెపి నాయకులకు గుర్తుచేశారు. కవిత ఇడి కేసు మాదిరిగా కేసిఆర్ లక్షకోట్ల అవినీతిని మరుగున పెట్టడానికి సిబిఐ విచారణ కోరుతున్నారా? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరంలో అధికారుల పాత్ర వుంది. మురళీధర్‌రావును తొలగిస్తేనే నిజానిజాలు బయటకు వస్తాయి గత ప్రభుత్వ నిర్ణయాలను సవరించే ప్రయత్నాలు ఆయన చేస్తున్నాడని జీవన్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరంతో పాటు యాదాద్రి, మిషన్ భగీరథలో 50 వేల కోట్లకు మించి అవినీతి జరిగింది. బిసిబంధు,మైనార్టీ బంధు పథకాలు ప్రకటించారు కానీ వాటిని గ్రౌండింగ్ చేయలేదని ఇప్పుడు వాళ్ళు ప్రకటనలకు పరిమితమైన బంధులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని మొసలికన్నీరుతో కెటిఆర్ నిందలు వేస్తున్నాడని దుయ్యబట్టారు.

## 'వ్యూహం' సినిమా సెన్సార్ సర్టిఫికెట్, రికార్డులు

# కోర్టుకు సమర్పించిన బోర్డు

### నేడు మళ్లీ విచారణ.. అన్ని రికార్డులు పరిశీలించాకే నిర్ణయం: హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** 'వ్యూహం' సినిమా వివాదంపై సోమవారం హైకోర్టులో మరోమారు విచారణ జరిగింది. ఈ సందర్భంగా సినిమాకు మంజూరు చేసిన సెన్సార్ సర్టిఫికెట్ ఇతర రికార్డులను సెన్సార్ బోర్డు సమర్పించింది. వాటిని పరిశీలించి తమ నిర్ణయం ప్రకటిస్తామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. సినిమా విడుదలకు అనుమతించాలని వ్యూహం చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు ఇలా ఉన్నాయి. చిత్రం విడుదలను నిలిపివేయడం వల్ల రూ. కోట్లు నష్టం వచ్చిందని. అంతేగాక సంబంధం లేని వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారని నివేదించారు. సెన్సార్ బోర్డు తరపున అధికారుల చిత్రానికి సంబంధించిన రికార్డులను సమర్పించారు. వాటిని పరిశీలించాల్సి ఉందని, ఆ తర్వాతే తమ నిర్ణయం ప్రకటిస్తామని కోర్టు పేర్కొంది. విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా , తెలుగుదేశం పార్టీతో పాటు ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబును టార్గెట్ చేసుకుని నిర్మించిన 'వ్యూహం' సినిమాకు జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరుతూ టిడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబును రాజకీయంగా నష్టం కలిగించేందుకు దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారని పిటిషన్ వేశారు.

# పప్పులే కాదు.. బిర్యాని కూడా ఉడుకుతుంది!

### కెటిఆర్, హరీశ్‌లకు అలవికాని ఈర్ష్య

### పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు

### కాంగ్రెస్ సీనియర్ నేత బండ్ల గణేష్



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సీనియర్ కాంగ్రెస్ నేత బండ్ల గణేష్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ వంద రోజుల పాలనలో మా పప్పులు ఉడకడం కాదు ఏకంగా బిర్యాని కూడా ఉడుకుతుంది పది సంవత్సరాలు ఏం చేశారు హారీశ్‌రావు అని సీనియర్ కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు విభజన హామీలు సంపాదించడానికి గత పదేళ్ల కేంద్రంతో ఏమైనా కొట్లాడారా అని హారీశ్‌రావును బండ్ల గణేష్ నిలదీశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని, కేంద్రమంత్రులను కలిసి తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నిధులు విభజన హామీలు అమలు చేయాలని కోరినారు. మీ నిర్వాకంతో దివాళా తీసిన ఖజానాను కాసులతో కలకలాడించి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి నిధులు సంపాదించడానికి కేంద్రంతో అవసరమైతే పోరాటం చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ సన్నద్ధమైందని ఆయన వివరించారు. ప్రజాపాలనకు ఆదివారంతో 30రోజులు పూర్తైంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు మెచ్చుకొనే విధంగా ప్రజాపాలన సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రజా పథంవైపు దూసుకు పోతున్నారు.ప్రగతి భవన్‌ను మా దళిత ఉపముఖ్యమంత్రికి ఇచ్చాడు మా ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి అని గణేష్ సగర్వంగా తెలిపారు. అవినీతి అధికారులను పక్కకు తప్పించి నిజాయితీ అధికారులతో పరిపాలన చేయడానికి మా ముఖ్యమంత్రి కసరత్తు చేస్తున్నారు. మాజీ రాష్ట్రపతి వస్తే మా ముఖ్యమంత్రి వెళ్లారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో వుంటున్నది. ఏ సమస్య ఉన్నా ప్రజలు సచివాలయంలోకి వెళ్ళుతున్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు మరింత చేరు అవుతుం డటంతో హారీశ్‌రావుకు కెటిఆర్‌కు ఈర్ష్య పీక్ స్టేజికి వెళ్ళింది. హారీశ్‌రావు, కెటిఆర్ ఎందుకు ఆగం అవుతున్నారని ప్రశ్నించారు. అసూయ ద్వేషంతో కెటిఆర్ హారీష్‌రావు మాట్లాడుతున్నారు. ఒకరోజు హారీష్‌రావు, మరోరోజు కెటిఆర్ ఇంకోరోజు గ్యాప్ ఇచ్చి కవిత మాట్లాడుతారని ఆయన వివరించారు.

# 13 నెలలు గడుస్తున్నా పెండింగ్‌లోనే బిల్లులు

## ఆర్‌టిఐ యాక్ట్‌తో వెలుగులోకి వచ్చిన వివరాలు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** జలమండలిలో చిన్న కాంట్రాక్టర్లు తీవ్రస్థాయిలో ఇబ్బందుల పడుతున్నారు. చిన్నచిన్న పనులు పూర్తిచేసి బిల్లులు పెట్టినప్పటికీ నెలల తరబడి తిప్పించుకుంటున్నారు. తమను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఒక్కోక్క డివిజన్ పరిధిలో రూ.50లక్షల నుంచి కోటిన రూపాయల వరకు పనులు చేసి జలమండలి చుట్టూ తిరుగుతున్నా అధికారుల నుంచి స్పందన మాత్రం కరువైంది. కావాలని ఇబ్బందులు పెడుతున్నారు వాపోతున్నారు. పనులు చేసి అధికారుల వివరాలు అందించనప్పటికీ ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఆర్‌టిఐ యాక్ట్‌ద్వారా వివరాలు బయటకు వచ్చాయి. జంగంమెట్ సెక్షన్ పరిధిలో శివగంగానగర్‌లో 100 డయా వాల్వ్‌కు సంబంధించిన పనులను ఓ కాంట్రాక్టరు పూర్తిచేశారు. 0.983లక్షల పనులకు సంబంధించిన వివరాలను అందించారు. ఈ మొత్తానికి సంబంధించిన బిల్లులను పూర్తి చేసి 01.12.2022 అందిస్తే ఇప్పటి వరకు మొత్తం రాలేదు. దీనికి సంబంధించి వివరాలు ఇంకా డిఓపి 1 వద్దనే ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా నీటి కాలుష్యానికి సంబంధించి 150/100 ఎంఎం డయాకు సంబంధించి పనులను డివిజన్ 2బి దానయ్యనగర్‌లో పనులు పూర్తిచేశారు. రూ.0.801లక్షలకు సంబంధించి బిల్లులను 29.11.2022 రోజున అందిస్తే ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఇలా జలమండలి పరిధిలో వందలాది బిల్లులను పెండింగ్‌లో ఉన్నాయి.

జలమండలి పరిధిలో పలువురు అధికారులు చిన్న కాంట్రాక్టర్లను కావాలని ఇబ్బంది పెడుతున్నారన్న ఆరోపణలు సైతం వెల్లువెత్తున్నాయి. దాదాపు 13 నెలలు గడిచినప్పటికీ చేసిన పనులకు మంజూరు ఎందుకు కావడం లేదని అధికారులను ప్రశ్నిస్తే అధికారుల నుంచి సమాధానం భిన్నంగా వస్తుందని అంటున్నారు. ప్రధానంగా పెద్దపెద్ద కాంట్రాక్టర్లు ఇచ్చిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అంటున్నారు. ఈ విషయంలో ఎండిని కలిసి విన్నవించుకునేందుకు ప్రయత్నిస్తే మరింత ఇబ్బంది పెడతారని, అందుకే తాము ఏం చేయలేకపోతున్నామని అంటున్నారు. తమకు సంబంధించిన బిల్లులను విడుదల చేయాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం మాత్రం శూన్యం అంటున్నారు.

# మేడారం జాతరలో వైద్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి

## అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ మేడారం జాతరలో వైద్య, ఆరోగ్యపరంగా పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, ఆయుష్, ఫుడ్‌సేఫ్టీ శాఖ ఉన్నతాధికారులతో మేడారం జాతర ఏర్పాట్లకు సంబందించిన ఆరోగ్య పరిరక్షణపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఆయూష్ డైరక్టర్ ప్రశాంతి, ఫుడ్‌సేఫ్టీ డైరక్టర్ శివలీల, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, డీఎంఈ డాక్టర్ త్రివేణి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ రవీంద్ర నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల నుండే వివిధ వారాలలో యాత్రికులు లక్షలాదిగా వస్తున్న నేపథ్యంలో ఇప్పటినుండే ప్రధాన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. మందులు, పరీక్ష పరికరాలు, నోటీసు బోర్డులు తదితర ఏర్పాట్లను చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. వచ్చే నెల 15వ తేది నుంచి ప్రధాన జాతర తేదిలైన ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు పూర్తిస్థాయిలో మూడు షిఫ్ట్‌లలో మెడికల్ క్యాంపులను సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు పలు టీమ్‌లుగా పనిచేస్తూ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# జంపన్నవాగులో నీళ్లు లేక భక్తుల స్నానాలకు అవస్థలు

## పనులు తొందరగా చేపట్టాలి: ఐటిడిఎ పిఒ అంకిత్

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సమీపిస్తుండగా భక్తుల రద్దీ పెరుగుతుందని ఈ ఆదివారం నాడు భక్తులు ఇసుక పోస్తే రాలని విధంగా తరలి వచ్చారు. అధికారులు కూడా సహాయ చర్యలు చేయని విధంగా భక్తుల రద్దీ పెరిగింది. ఈ క్రమంలో లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులు చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై సాగునీటి అధికారులు పనులు చేపట్టాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఐటిడిఏ పీవో అంకిత్ హెచ్చరించారు. సోమవారం మేడారాన్ని సందర్శించి జంపన్నవాగులో చేస్తున్న ఇసుక లెవెలింగ్ పనులను పరిశీలించారు. అంతేకాకుండా జంపన్నవాగు పొడుగునా కొత్తూరు నుండి ఊరట్టం కాజ్వే వరకు భక్తులు స్నానాలు చేసేందుకే ఏర్పాట్లు చేయాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జంపన్నవాగు వద్దకు ఐటిడిఏ పీవో సందర్శించిన విషయం తెలుసుకున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎం.ఐ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయంపై ఐటిడిఏ పీవో అధికారులతో మాట్లాడారు. భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాల ఏర్పాట్లు లేవని, ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చాలా మంది భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వాగులోకి దిగితే నల్లాలు లేకపోవడంతో అరకొరగా ఉన్న వాగు నీళ్ళల్లో స్నానాలు తడిపుకోవాల్సి వస్తుందని, ఇదేమి పద్ధతి అని మండిపడ్డారు.

**ఇసుక లారీలను ఆపండి:**

**మంత్రి సీతక్క ఆదేశం**

మహాజాతర సందర్భంగా వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేసిన క్రమంలో అధికారులు కూడా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో ముందస్తు మొక్కులు చెల్లిస్తూ లక్షలాది మంది భక్తులు తరలి వస్తున్నారని, ఇసుక లారీలు, నిమిషానికి 100 వంతున వేలాది లారీలు అధిక వేగంతో హద్దు అదుపు లేకుండా పోతున్నాయని అన్నారు. మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల నుండి ఇసుకను తరలిస్తూ కాంట్రాక్టర్‌లు లారీలను పంపిస్తున్నందున అధికారులు కూడా వారికి వంత పాడకుండా లారీలను అదుపు చేయాలన్నారు. పోలీసు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుని రేపటి నుండి ఇసుక లారీలను అదుపు చేయాలన్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థిని మృతిపై

# మానవ హక్కుల కమిషన్ సుమోటో విచారణ

**సిఎస్, డిజిపికి నోటీసులు**

**4 వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నగరానికి చెందిన ఒక ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) స్పందించింది. విద్యార్థిని మృతి ఘటనను విచారణను విచారణకు స్వీకరించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపీలకు నోటిసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది. ఈ నెల 5 వ తేదీ రంగారెడ్డి జిల్లా గీతం కళాశాల రుద్రారం బ్రాంచ్‌లో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న మోటపర్తి రేణుశ్రీ కళాశాల 5 వ అంతస్తు నుంచి కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. విద్యార్థిని ఆత్మహత్యపై పత్రికలు, మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించి కమిషన్ నోటీసులు ఇచ్చింది. మూడు నెలల క్రితమే విద్యార్థిని ఇంజినీరింగ్ చేరారని, ప్రతిరోజు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కూకట్‌పల్లి నుంచి కళాశాలకు వచ్చేదని, ఇంతలోనే అమ్మాయి ఆత్మహత్య చేసుకునేంతటి పరిస్థితులు ఎందుకు వచ్చాయి ? కళాశాల యాజమాన్యం బాధ్యత ఉందా ? ఈ విషయంలో పూర్తి స్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని నోటీసులో ఆదేశించింది. విద్యార్థుల ఆత్మహత్యలకు గల కారణాలను పరిశీలించాలని కోరింది.

# బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌పై షోలాపూర్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నగరంలోని గోషామహల్ ఎంఎల్‌ఎ, బిజెపి నాయకుడు రాజాసింగ్‌పై మహారాష్ట్రలోని షోలాపూర్‌లో కేసు నమోదయ్యింది. ఆది వారం సాయంత్రం షోలాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఆయన వక్ఫ్‌బోర్డును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై స్థానిక కాంగ్రెస్ ఎంఎల్‌ఎ చేసిన ఫి ర్యాదుపై షోలాపూర్ పోలీసులు ఐపిసి 295ఎ, 153ఎతో పాటు పోలీసు యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. వక్ఫ్‌బోర్డును కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు రాజాసిం గ్‌పై ఈ కేసు నమోదు చేసినట్లు షోలాపూర్ పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజాసింగ్‌తో పాటు మరికొందరు కూడా నిందితులుగా వున్నారని, దీనిపై విచారణ చే స్తున్నామని వారు వెల్లడించారు.

# అసెంబ్లీ ఫ్లోర్‌లీడర్‌పై కసరత్తు

## బిసి నేత పాయల్ శంకర్ వైపు మొగ్గు?

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ఫ్లోర్‌లీడర్ ఎంపికపై బిజెపి కసరత్తు మొదలు పెట్టింది. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్‌లు ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశం అయ్యారు. ఫ్లోర్ లీడర్ అంశంపై అభిప్రాయాలు సేకరించారు. బిసి సిఎం హామి నేపథ్యంలో కనీసం బిసి ఫ్లోర్ లీడర్‌ను నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు అవకాశం ఇవ్వాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి కోరగా, కెసిఆర్, రేవంత్‌రెడ్డిలను ఓడించిన తనకు అవకాశం ఇవ్వాలని మరో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోరారు. మరోవైపు ఎమ్మెలేన రాజాసింగ్ మాత్రం ఫ్లోర్ లీడర్ నిర్ణయాన్ని అధిష్టానికి వదిలేసినట్లు తెలిపారు. కాగా అసెంబ్లీలో మొత్తం ఎనిమిది ఎమ్మెల్యేలకు గానూ మూడు సార్లు గెలిచింది ఒక్క రాజాసింగ్ మాత్రమే. అయితే అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# ఐఎఫ్ఎస్ అధికారులు బదలీ

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ఇండియన్ ఫారెస్టు సర్వీస్‌కు సంబంధించిన ఇద్దరు అధికారులు బదిలీ అయ్యారు. పంచాయతీరాజ్‌శాఖలో స్పెషల్ కమిషనర్‌గా ఉన్న ఎస్‌వి ప్రదీప్‌కుమార్‌ను హెచ్ఎండిఎలో అర్బన్ ఫారెస్టు విభాగానికి బదిలీ చేయగా, హెచ్ఎండిఎలో డైరక్టర్‌గా ఉన్న డా.బి.భాస్కర్‌ను ఫారెస్టు విభాగంలో రిపోర్టు చేయాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# సంక్రాంతి కానుకగా.. విలీన డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ప్రకటించండి

## సిఎం రేవంత్‌కు టిజెఎంయు విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సంక్రాంతి కానుకగా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వంలో విలీన డేట్ ఆఫ్ అపాయిట్మెంట్ ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డికి టీజేఎంయూ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీజేఎంయూ కేంద్ర కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆర్టీసీ ఉద్యోగులంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు.

# మెగా డిఎస్సీలో 40వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీలో 40వేల టీచర్‌పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో నిరుద్యోగుల సంఘం అధ్యక్షలు నీలవెంకటేష్, సి.రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి పెద్దఎత్తున ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశాలు ఇస్తుంటే కొందరు విద్యాశాఖ అధికారులు 10వేలు, 12వేల పోస్టులు అంటూ సాగదీస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ ఖాళీలపై గత పదేళ్లుగా ఎంతమంది రిటైర్డ్ అయ్యారు. ఎంతమంది ప్రమోషన్లు పొందారు ,ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి అనే అంశాలను లెక్కించి పోస్టులను భర్తీ చేస్తే అవి సుమారు 40వేలకు చేరుతుందన్నారు. గతప్రభుత్వంలో పిఆర్ఎస్ ఇచ్చిన రిపోర్టు ప్రకారమే 25వేల ఖాళీలు ఉన్నాయన్నారు. అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్ ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయన్నారు. టీచర్‌పోస్టుల భర్తీ లేకపోవడంతో రాష్ట్రంలోని చాలా పాఠశాలల్లో మాథ్స్, సైన్స్, పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.

# దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వమే

## బిజెపిలో చేరిన ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లా నేతలు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త:** దేశంలో బిజెపికి సానుకూల వాతావరణం ఉందని, మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లా నేతలు చేరారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఆప్ నేత డా.హరిచరణ్ అనుచరులు, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సిని స్టార్ అభినవ్ కేతావత్ అనుచరులు పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆవారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడికి పోటీ లేదని, మోరసారి మోడి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. దేశ ప్రజలంతా మోడి మరోసారి అని కోరుకుంటున్నారన్నారు. మోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నారన్నారు.

గత పది సంవత్సరాలలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన అద్భుతంగా జరిగిందన్నారు. మోడి నూతన భారతాన్ని నిర్మించారని, దీంతో ప్రపంచంలో దేశ వ్యాతి పెరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేశారన్నారు. పేదలకు ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత మోడిప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కరోనా కట్టడి చేసి వ్యాక్సిన్‌ను ప్రపంచానికి అందించారన్నారు. పొదుపు సంఘాలకు 20 లక్షల రుణాలు అందించిన ఘనత మోడి ప్రభుత్వానిదే. ప్రాంతీయ, కుటుంబ అవినీతి పార్టీలు ఫ్రంట్ పెట్టి పగతి కలలుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కాదు, అవినీతి లేని స్థిరమైన మోడి ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# లోకసభ ఎన్నికలకు బిజెపి ఇన్‌చార్జిల నియామకం

## 8 మంది ఎమ్మెల్యేలు, ఎంపి, ఎమ్మెల్సీకి చోటు

## 17 ఎంపి స్థానాలకు పొలిటికల్ ఇన్‌చార్జులను ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి బిజెపి రాష్ట్ర కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే పార్లమెంటు స్థానాలకు సంబంధించిన ఇంచార్జ్‌లను ప్రకటించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీచేసింది. ఒక ఎంపి, 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పాటు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ ఇంచార్జ్‌గా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సిట్టింగ్‌ల స్థానాలను కదిలించేది లేదని, వారే పోటీ చేస్తారంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో గెలచి తీరాలన్న లక్ష్యంతో ఇంచార్జ్‌లను నియమించారు.

| పార్లమెంటు | ఇన్‌చార్జి |
|---|---|
| ఆదిలాబాద్ | పాయల్‌శంకర్ |
| పెద్దపల్లి | రామారావు పవార్ |
| కరీంనగర్ | ధన్‌పాల్ సూర్యనారయణగుప్తా |
| నిజామాబాద్ | ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి |
| జహీరాబాద | వెంకటరమణారెడ్డి |
| మెదక్ | పాల్వాయి హరీష్‌బాబు |
| మల్కాజిగిరి | పైడి రాకేశ్‌రెడ్డి |
| సికింద్రాబాద | డా.కె.లక్ష్మణ్ |
| హైదరాబాద్ | రాజాసింగ్ |
| చేవెళ్ల | వెంకటనారాయణరెడ్డి |
| మహబూబ్‌నగర్ | ఎన్.రాంచందర్‌రావు |
| నాగర్‌కర్నూల్ | మారం రంగారెడ్డి |
| నల్గొండ | చింతలరాంచంద్రారెడ్డి |
| భువనగిరి | ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ |
| వరంగల్ | మర్రిశశిధర్‌రెడ్డి |
| మహబూబ్‌నగర్ | గరకికపాటి మోహన్‌రావు |
| ఖమ్మం | పొంగులేటి సుధాకర్‌రెడ్డి |

# నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లపై కఠినచర్యలు తీసుకోవాలి

## మేయర్ గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నాణ్యత ప్రమా ణాలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అధికా రులు దృష్టిసారించాలని ఆదేశించారు. సోమవారం అద నపు కమిషనర్ స్నేహ శబరీష్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆయా సర్కిళ్లలో రెస్టారెంట్‌లు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై క్రమం తప్పకుండా తనిఖీ చేసి శాంపిల్స్‌ను సేకరించి వాటిని పరీక్షిస్తున్న నేపథ్యంలో ఆయా హోటళ్లపై నిర్దేశించిన ప్రమాణాలు పాటించని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్‌లలో కిచెన్ పరిశుభ్రంగా ఉండేలా, అందులో వాడే పదార్థాలు నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించని వాటిపై కటిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా కల్తీ ఆహారంపై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ ఆహారంపై ఫిర్యాదు అందిన వెంటనే పరీక్షించి సంబంధింత సంస్థను మూసివేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు, ఈవిడిఎం విభాగం సహకారంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ సహాయ సంచాలకులు బాలాజీ, నర్సింహారెడ్డి, కార్పోరేటర్లు సివిరెడ్డి, శ్రవణ్, రాజశేఖరెడ్డి, బన్నాలగీత, ప్రవీణ్, పద్మవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు**

నగర ప్రజలను వీధికుక్కల బెడద నుంచి సురక్షితంగా ఉంచడానికి జిహెచ్ఎంసి పటిష్టమైన చర్యలు చేపడుతుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యలయంలో అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, వెటర్నరీ అధికారులు, వీధి కుక్కల బెడద, కుక్కకాటు నివారణకు ఏర్పాటైన హైలెవల్ కమిటీ సభ్యులైన కార్పోరేటర్లతో మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా వీధి కుక్కల ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించడానికి హై లెవల్ కమిటీ సూచన మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు, వారి సూచనల మేరకు వెటర్నరీ శాఖ వీధి కుక్కలను స్టెరిలైజేషన్, యాంటి బర్త్ కంట్రోల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో పలు చోట్ల వీధి కుక్కల దాడి సంఘటనపై మేయర్ సమీక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విస్తృతంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీధి కుక్కలకు రెగ్యులర్‌గా రేబిస్ వ్యాక్సిన్ అందించేందుకు వెటర్నరీ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిహెచ్ఎంసికి చుట్టుపక్కల ఉన్న 16 మున్సిపాలిటీలలో యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్‌కు చర్యలు తీసుకున్నామన్నారు. శేరిలింగంపల్లిలో ఒక ఎకరం విస్తీర్ణంలో వీధి కుక్కలకు షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీధి కుక్కల బెడతపై ప్రసార మాధ్యామాల ద్వారా అవగాహన కల్పించాలని హైలెవల్ కమిటీ సభ్యులకు సూచించారు. వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసి ఆరు సెంటర్లలో రెగ్యులర్‌గా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, కార్పోరేటర్లు, సివి రెడ్డి, శ్రవణ్, రాజశేఖర్‌రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, పద్మా వెంకటరెడ్డి, డిప్యూటీ డైరక్టర్లు, పలువురు డైరక్టర్లు పాల్గొన్నారు.

# కేడర్ స్ట్రెంత్ నిర్ణయించి ప్రమోషన్లు ఇవ్వాలి

## మంత్రికి పంచాయతీ కార్యదర్శుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖలో పని చేస్తున్న కార్యదర్శులకు క్యాడర్ స్ట్రెంత్ నిర్ణయించి ప్రమోషన్లు ఇవ్వాలని ఆ సంఘం మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసింది. సోమవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ నేతలు పి.మధుసూధన్‌రెడ్డి, ఇ.శ్రీనివాస్, వాణి, పండరీనాథ్, రమేష్, ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 1272 గ్రామ పంచాయతీలను జనాభా ఆధారంగా నాలుగు గ్రేడ్లుగా విభజించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు స్థానికత ఆధారంగా ఎవరి జోన్లో వారిని తిరిగి పంపించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాలు ప్రొబెషన్ డిక్లేర్ చేసి రెండు సంవత్సరాలు నోషనల్ పీరియడ్‌గా పరిగణించాలన్నారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ప్రస్తుతం పని చేస్తున్న ఓపిఎస్‌లను జేపీఎస్‌లుగా మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చి రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు.

# సిఎంఆర్ఒ పిడిగా లచ్చిరెడ్డి నియామకం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణ రెవెన్యూ శాఖలో రెండు కీలక పదవులలో బదిలీలు జరిగాయి. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ వి.లచ్చిరెడ్డి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో సీఎంఆర్‌వో ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమితు లయ్యారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డిని తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యార్థి సంఘాల ఆందోళన

## నూతన హైకోర్టు భవనానికి వ్యవసాయ వర్సిటీ భూకేటాయింపులపై

## జిఒ ఉపసంహరించుకోవాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా నూతన హైకోర్టు భవనం నిర్మాణం కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయంకి చెందిన భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వర్సిటీ భూములను హైకోర్టు భవనం కోసం కేటాయించడాన్ని రాష్ట్రంలోని పలు విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) డిమాండ్ చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబర్ 55 ద్వారా నూతన హైకోర్టు భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలు కేటాయింపు చేశారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు గుర్తు చేశారు. హైకోర్టు భవనం కోసం వర్సిటీ భూమని తీసుకుంటున్నట్టు సమాచారాన్ని యూనివర్సిటీ అధికారులకు చెప్పలేదని మండిపడ్డారు. 100 ఎకరాల్లో వ్యవసాయ యూనివర్సిటీ భూమి42.5 ఎకరాలుగా కాగా.. ఉద్యానవన వర్సిటీ భూమి 57.5 ఎకరాలు ఉందన్నారు.

వర్సిటీ భూమిని హైకోర్టుకు కేటాయించడం అంటే విద్యార్థుల చదువులకు నష్టం చేయడమేనని అన్నారు. విద్యార్థుల పరిశోధనల కోసం, అభివృద్ధి కోసం వర్సిటీ భూములను ఉపయోగించాలని.. ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవోను ఉపసంహరించు కోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని మూర్తి, నాగరాజు హెచ్చరించారు.

తెలంగాణ నూతన హైకోర్టు భవనం కోసం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను నంబర్ 55ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలోని వీసీ ఛాంబర్ ముందు ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ రంగానికి మేలు చేయకూర్చి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా మార్చాలని రైతులకు.. వర్సిటీ విద్యార్థులకు నష్టం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఝాన్సీ డిమాండ్ చేశారు.

**కింగ్ నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి... శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాసచిట్టూరి హైబడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు..మీకోసం..**

# ప్రెసిడెంట్‌గారి పెళ్లాం.. అంతటి ఘనవిజయం సాధిస్తుంది:

**మీరు చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తుంటారు.. ఇలాంటి సమయంలో 'నా సామిరంగ' ఒక సర్‌ప్రైజ్ ప్యాకేజ్‌లా వస్తోంది కదా.. ఆస్కార్‌తోవచ్చిన హైప్ వలన నా సామిరంగ..పై దానిప్రభావం ఎలా ఉంటుంది?**

నేను మొదటి నుంచి సెలక్టివ్‌గానే చేస్తున్నాను. దీన్ని అందరూ అంగీకరిస్తారు.. .ఒక సినిమాకు హైప్ అనేది రిలీజ్ అయ్యే పాట ల ద్వారా వస్తుంది.. ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్‌కు కొంచెం కూడ పనిచేయదని భావిస్తాను.. నావరకూ బాగా వర్క్ చేయాలి.. డైరెక్టర్ బాగా తీయాలి..అది జనాలకి కనెక్ట్ కావాలి.

**నా సామిరంగ.కు పనిచేయటానికి ఆసక్తిని కనబర్చిన అంశాలు?**

నాగార్జునగారితో పనిచేయటం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎపుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈసినిమా కూడ మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది... కొత్త దర్శకుడు బిన్నీ ఈసినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితోపనిచేస్తారు.. అలాంటి కొత్త దర్శకులతో పనిచేయటం ఆసక్తిగా ఉంటుంది.

**నాగార్జునగారితో ప్రెసిడెంట్‌గారి పెళ్లాం.. అల్లరి అల్లుడు, నుంచి అన్నమయ్య, శ్రీరామదాసు ఇలా అన్ని వైవిధ్యమైన చిత్రాలు చేశారు.. నా సామిరంగ ఎలాంటి కొత్త అనుభూతి నిచ్చింది?**

ప్రెసిడెంట్‌గారి పెళ్లాం ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే... నా సామిరంగ కూడ అలాంటి విజయం అందుకుంటుంది. ప్రెసిడెంట్‌గారి పెళ్లాం విలేజ్ నేపథ్యం ఉన్న సినిమా.. ఇది కూడ అంతే.. అందులో ఎన్ని రకాల వినోదాత్మక అంశాలు ఉంటాయో ఇందులో కూడ అన్నీ ఉంటాయి.. ఇది మరో ప్రెసిడెంట్‌గారి పెళ్లాం అవుతుందని ఆశిస్తున్నాను. నా సామిరంగ నాగార్జునగారికి యాప్ట్ టైటిల్... తెలుగు సాంప్రదాయం, మన కట్టుబాట్లు, నేటివిటీ, సంక్రాంతి పండుగ కళ ఉట్టిపడేలా ఈచిత్రాన్నిరూపొందించారు.. సంగీతం కూడ ఫ్రెష్‌గా ఉంటుంది.

**ఇందులో మీరు కూడ ఒక పాట రాశారు కదా?**

ఈచిత్రానికి సింగిల్ కార్డ్ చంద్రబోస్‌గారే... అయితే అన్నం తిన్నపుడు కొంచెం పచ్చడి నంచుకుంటాం... అలా అని పచ్చడి తిన్నామని ప్రత్యేకంగా చెప్పం కదా (నవ్వుతూ)... ఇదీ అంతే.. నేను ప్రొఫెషనల్ లిరిక్ రైటర్‌ను కాదు. ఎవరైనా వచ్చి రాయమని అడిగినా రాయను.. కానీ రీరికార్డింగ్ చేసినపుడు ఒక సందర్భం పుడుతుంది.. అలాంటి సందర్భంలో నుంచి ఆలోచన వస్తుంది.. సందర్భం వచ్చింది కాబట్టి రాశాను.. అవసరమైతేనే రాస్తాను.

**కొత్త దర్శకుడు విజయ్ బిన్నీలో మీరు గమనించిన అంశాలు ఏంటి?**

చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు.. దానివల్లే ఎక్కడా క్వాలిటీ తగ్గకుండా త్వరగా ఈ సినిమా తీయగలిగాడు. క్వాలిటీ తగ్గకుండా తొందరగా సినిమా తీయంటం తన పధానబలం అని భావిస్తున్నాను. తను డ్యాన్స్ మాస్టర్ కాబట్టి ప్రతి పాట డ్యాన్స్ కోణంలో ఆలోచించటం సహజం. కానీ దానికి భిన్నంగా ఇందులో చాలా మంచి మూడు మెలోడీస్ చేయించారు.. తను పరి పక్వత ఉన్న దర్శకుడని అన్పించింది.

**ఇపుడు పాట ఎంతలా వైరల్ అయ్యిందనేది పాట విజయానికి కొలమానం అయిపోయింది కదా.. కొన్ని మంచి పాటలు కొన్నిసార్లు వైరల్ కావు..దీన్ని ఎలాచూస్తారు?**

పాట వైరల్ అవ్వటం అనేది మన చేతిలో లేదు. ఒకపుడు పాట హిట్ అయ్యిందా? లేదా?న తెలుసుకోవాలంటే ఏదైనా పెళ్లికి వెళ్లి. అక్కడ బ్యాండ్‌లో ఆ పాట ప్లే చేస్తున్నారా? లేదా ? అన్నదాని బట్టి తెలుసుకునేవాళ్లం.. ఇపుడు వ్యూస్‌ను బట్టి తెలుస్తోంది.. నిజాయితీగా పనిచేయ ంటం మాత్రమే మన చేతిలో ఉంది.. వైరల్ అనేది మనచేతిలో లేదు.

**ఈ మధ్యకాలంలో మ్యూజిక్ పరంగా మీకు నచ్చినచిత్రాలు?**

యానిమల్ బావుంది.. జైలర్ నేపథ్య సంగీతం నచ్చింది.. ఆ మ్యూజిక్ డైరెక్టర్‌కు మెసేజ్ కూడ పెట్టాను.

**మీరు చేసిన పాటల్లో మిమ్మల్ని వెంటాడే పాట?**

ఒక యాభై, వంద వరకూ ఉంటాయి.

**రాజమౌళితో చేయబోయే కొత్త సినిమా వర్క్ ఎపుటి నుంచి ఉంటుంది?**



**ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్‌కు కొంచెం కూడ పనిచేయదని భావిస్తాను..**

దాని గురించి తెలుసుకోవాలంటే రాజమౌళికి ఫోన్‌చేసి కనుక్కోవాలి.. ఫోన్‌చేస్తే అది ఆఫ్‌లో ఉంటుంది (నవ్వులు). అంటే ఇంకా వర్క్ నా వరకూ రాలేదని అర్థం

**హరిహర వీరమల్లు పాటల గురించి?** ప్రస్తుతానికి మూడు పాటలు రికార్డుచేశాం.

**చిరంజీవి సినిమా వర్క్ ఎంతదాకా వచ్చింది?**

షూటింగ్ జరుగుతోంది.. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టార్ట్ అయ్యాయి.

# 'హను-మాన్' సూపర్ డూపర్ హిట్ అవుతుంది: చిరంజీవి

క్రియేటివ్ న డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... తేజ సజ్జ హీరోగా నటించారు. ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో మెగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు.. హనుమాన్ నా ఆరాధ్యదైవమని, మా



ఇలవేల్పు అన్నారు. ఆ స్వామి గురించి తెలిపేకథ ఈ హనుమాన్ అన్నారు. మరొకటి తేజ సజ్జ అన్నారు.. కచ్చితంగా ఇది గొప్ప సినిమా అవుతుందని అన్పిస్తోందన్నారు. భగవంతుడు బాహ్యంగా ఉండడని, మన అంతరాత్మలో ఉంటాడని అన్నారు.. హనుమాన్ మనకు ఆశీస్సులు అందిస్తూ జీవితాంతం వదలడు అని అన్నారు. మనల్ని నిరంతరం రక్షిస్తూ, మార్గనిర్దేశం చేస్తుంటాడని తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని అన్నారు. ప్రశాంత్ వర్మ విజన్, హీరో తేజ సజ్జ కష్టం వృద్ధా పోవని అన్నారు. ఎన్ని సినిమాలు వచ్చినా కంటెంట్‌లోసత్తా ఉంటే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జ, హీరోయిన్ అమృత అయ్యర్, నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి,వరలక్ష్మీ శరత్‌కుమార్, డైరెక్టర్ కేవీ అనుదీప్, బివిఎస్ రవి తదితరులు మాట్లాడారు.

# ఫ్యామిలీ మొత్తం చూసేలా 'సైంధవ్'ను తీశాం: వెంకటేష్


విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్...పాన్‌ఇండియా మూవీగా రాబోతోంది.. శైలేష్‌కొలను దర్శకత్వం వహిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో వైజాగ్‌లోతాజాగా ప్రిరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. వెంకటేష్ మాట్లాడుతూ, నా తొలిసినిమా నుంచి వైజాగ్‌తో అనుబంధంఉందన్నారు.. కలియుగ పాండవులు, సుందరకాండ, మల్లీశ్వరి, సీతమ వాకిట్లో సిరిమల్లెచెట్టు, గోపాలగోపాల ఇలా చాలా చిత్రాలు ఇక్కడ చిత్రీకరణ జరుపుకున్నాయని గుర్తుచేశారు.. సైంధవ్ చిత్రీకరణ కూడ చాలా రోజులు ఇక్కడే చేశాం.. అభిమానులు, ప్రేక్షకులు, నాపైచూపించిన ప్రేమకు ధన్యవాదాలు అని అన్నారు. కుటుం



బంలోని ప్రతిఒక్కరూచూసేలా నా 75వ చిత్రంగా న్యూఏజ్ యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా సైంధవ్‌ను తీశామన్నారు.. దర్శకుడు శైలేష్ అద్భుతంగా ప్రజెంట్ చేశారన్నారు. మీకు నచ్చే యాక్షన్ చాలా కొత్తగా చేశానని అన్నారు. మంచిసినిమా ఇవ్వాలని అందరం కష్టపడి పనిచేశామని తెలిపారు. ఇది పండుగ రోజు వసునందని, పండగే పండగ..అన్నట్టుగా ఉంటుందన్నారు. జనవరి 13న మీ ముందుకు వస్తుందని అన్నారు. బ్రహ్మాండంగా ఉంటుందన్నారు. తప్పకుండా చూడాలని అన్నారు. ఈసినిమాకు హీరో సారా పాపే అని, చాలా అద్భుతంగా నటించిందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శైలేష్‌కొలను, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, నిర్మాత వెంకట్ బోయినపల్లి, రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు.

# అంతర్జాతీయ ప్రమాణాలు...

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తాజా భారీ చిత్రం.. దేవరతో మాస్ అవతార్‌లో మరోసారి తన సత్తా చాటటానికి సిద్ధమవుతున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోందిఇ.. మరో బాలీవుడ్‌స్టార్ సైఫ్ ఆలీఖాన్ కీలకపాత్రలో అలరించనున్నారు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈచిత్రం రెండు భాగాలుగా రానుంది.. అందులో తొలిభాగం దేవర పార్ట్1 ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 5న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. దేవరసినిమా కోసం తారక్ అభిమానులతోపాటు సినీ ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు. ఆ అంచనాలను దృష్టిలోపెట్టుకుని ఈచిత్రాన్ని అద్భుతంగా



తెరకెక్కిస్తున్నారు. ఈనేపథ్యంలో సోమవారం ఈసినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు.. పాన్ ఇండియా భారీ బడ్జెట్ మూవీ గ్లింప్స్‌లోని సన్నివేశాలను చూస్తుంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోందని తెలుస్తోంది. వీడియో గ్లింప్స్‌ను గమనిస్తే అందులోసముద్రం, ఓడలతోపాటు రక్తంతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేశారు.. ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ అవతార్‌లో దేవరగా ఎన్టీఆర్ నటన, లుక్ చూస్తుంటేన పులి గాండ్రిస్తున్నట్టు అన్పిస్తోంది.. లుక్ . ఎన్టీఆర్‌ను చూస్తుంటే వావ్ అన్పిస్తుంది. గ్లింప్స్‌లోని ప్రతిఫ్రేమ్ చూస్తుంటే కొరటాల శివ రూపొందించిన సరికొత్త భారీ ప్రపంచం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది.. టైగర్ నటన అద్భుతం అంటూ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ అంతర్జాతీయ స్థాయిసంగీతం అందించారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ ప్రొడక్షన్ బ్యానర్లు అంచనాలను మించేలా ఎక్కడా తగ్గకుండా అన్‌కాంప్రమైజ్డ్‌గా సినిమాను రూపొందిస్తున్నాయి. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.



**న్యూ ఫొటో లుక్: నిధిఅగర్వాల్**

# ఫాంటసీ ప్రపంచంలోకి..

కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న తన తాజా చిత్రం యుఐ ది మూవీ యూనిక్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. ఈచిత్రానికి లహరి ఫిల్మ్స్, జిమనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలుగా , నవీన్ మనోహరన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తన విలక్షణమైన స్టోరీ టెల్లింగ్‌తో ప్రసిద్ధిచెందిన ఉపేంద్ర ఈసినిమా ఫస్ట్‌లుక్ టీజర్‌తో




ముందుకు వచ్చారు. బర్త్‌డే గ్లింప్స్ ద్వారా తన క్రియేటివ్ విజన్ ప్రదర్శించిన ఆయన వీక్షకులను ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎటుచూసినా చీకటి... దాన్నుంచి తప్పించుకోవటం ఎలా? అని ఉపేంద్ర వాయిస్‌తో టీజర్ ఓపెన్‌గా.. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ అద్భుతంగా అన్పిస్తూ ఆసక్తి పెంచింది.. చివరగా, ఎద్దుపై హీరోయిక్ ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర, ఇందులోఎలాంటి వీరోచిత పాత్ర పోషిస్తున్నారో తెలియజేస్తోంది... గ్రాండ్ విజువల్స్, ప్రపంచస్థాయి విఎఫ్ఎక్స్ ఆకట్టుకునే సంగీతం సరికొత్త అనుభూతిని అందిస్తాయి... మేకర్స్ చెప్పినట్టుగా మొత్తం సీక్వెన్స్ వర్చువల్ రియాలిటీ పైప్‌లైన్‌లో చిత్రీకరించారు.. ఇండస్ట్రియల్ లైట్ అండ్ మ్యూజిక్ క్రియేషన్ టెక్నాలజీని కూడ ఉపయోగించారు.. మేకర్స్ దాదాపు 90శాతం చినరతంలో విఎఫ్ఎక్స్ ఉంటుంది. నాలుగు వేర్వేరు స్టూడియోల్లో జరుగుతుంది.. అజనీష్ బి.లోక్‌నాథ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తునానరు. రీష్మా నానయ్య, నిధి సుబ్బయ్య, మురళీశర్మ,పి.రవిశంకర్‌ప ముఖ్యపాత్రల్లో నటించారు.

# 'పోలీసు వారి హెచ్చరిక'

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్నచిత్రం పోలీసు వారి హెచ్చరిక... చిత్రం ప్రస్తుతం పోరాట సన్నివేశాల చిత్రీకరణ జరుపుకుంటోంది. పాన్‌ఇండియానటుడు రవి కాలె, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, అఖిల్ సన్నీలతోపాటు హీరో, హీరోయిన్‌ల బృందంపై టాలీవుడ్ స్టూడియో, చిత్రమందిర్ స్టూడియోస్, చందానగర్, బీరంగూడా, ఘణపూర్, సామీర్‌పేట్ ప్రాంతాల్లో భారీగా వేసిన సెట్స్‌లో ఫైట్స్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నామనిమేకర్స్ తెలిపారు. అక్టోబర్ 23న ప్రారంభమైన ఈచిత్రం చిత్రీకరణను సింగిల్ షెడ్యూల్‌లోపూర్తిచేస్తామని తెలిపారు. జనవరి నెలాఖరుకు చిత్రీకరణ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు బాబ్జీ తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత బెల్లి జనార్ధన్ తదితరులు మాట్లాడారు.



# సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో యశస్వి

ప్రతిభగల కళాకారులను,సాంకేతిక నిపుణులను ప్రోత్సహించటంలో క్రియేటివ్ జీనియస్‌దర్శకుడు సుకుమార్ ముందు వరుసలో ఉంటారు. ఆయన వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసి తొలిచిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్న దర్శకులుకొందరైతే,,, ఆయనను తమ గురువుగా భావించిన ఏకలవ్య శిష్యులుగామారిపోయి సినిమా తెరకెక్కించే దర్శకులు మరికొందరున్నారు.. అలాంటి జాబితాలో దర్శకుడు యశస్వి.. వి. దీపక్ సరోజ్ హీరోగా యశస్వి సిద్ధార్థ్ రాయ్ పేరతో ఓ వైవిధ్యమైన ప్రేమకథా చినరతాన్ని రూపొందించారు.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



సిద్దార్థ్ రాయ్ చిత్రం విషయంలో యశస్వి ప్రతిభను చూసి ఎంతోఇంప్రెస్ అయ్యారు దర్శకుడు సుకుమార్... అందుకే సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థలో యశస్వి తదుపరి చిత్రం చేసే అవకాశం ఇచ్చారు.. ఇప్పటికే సుకుమార్ రైటింగ్స్‌లో పలు బ్లాక్ బస్టర్ చిత్రాలు నిర్మించిన సంగతి తెలిసిందే.. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ పలు అగ్ర నిర్మాణ సంస్థతో కలిసి పాన్‌ఇండియా చిత్రాలతోపాటు విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# 'జగజ్జీవన్‌రామ్' బయోపిక్ 'బాబూజి'

భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జీవిత కథ ఆధారంగా ప్రముఖ టివి, చలన చిత్ర దర్శకుడు దిలీప్‌రాజా తెరకెక్కిస్తున్న జగజ్జీవన్‌రామ్ బయోపిక్ 'బాబూజి' సినిమా షూటింగ్ తెనాలికి సమీపంలోని పెదరావూరులో శరవేగంగా జరుపుకుంటోంది.. ఈనేపథ్యంలో దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడారు.. జగజ్జీవన్‌రామ్ స్వగ్రామం బిహార్‌లోని చాంద్వాలో జరిగిన ఒక సన్నివేశాన్ని ప్రస్తుతం చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు..వందేళ్ల క్రితం జరిఇన యదార్థ జీవితకథ కాటంతో తెరకెక్కించాలంటే అప్పట్లో విద్యుత్, రోడ్లు, పక్కా భవనాలు లేనందున విశాఖ బీచ్ సమీపంలోని ఎర్రకొండల్లో కళా దర్శకుడు అన్నా రీ ఆధ్వర్యంలో అప్పటి కాలం గుర్తుకొచ్చేలా సెట్స్‌వేశామని తెలి పారు. రెండో షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందని, గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రిలతో జగజ్జీవన్‌రామ్‌కు ఉన్న సంబంధాలకు సంబంధించిన చిత్రీకరణను తెనాలిలోనే తెరకెక్కించినట్టు తెలిపారు. టైటిల్ పాత్రలో మిలటరీ నరపసాద్, ఆయన కుమార్తె మీరాకుమార్‌గా సీనియర్ నటి తాళ్లూరిరామేశ్వరితోపాటు యుపికి చెందిన నటుడు మీర్‌చోద్రి,కేఆర్‌డి, ముంబై నటి కావ్యకీర్తి,పూజా కఠారి, సుజాత,భాను మున్నంగి, చదలవాడ హరిబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. అనుపమ ఆర్ట్స్ పతాకంపై ఆలూరి సుందర రామయ్య, ప్రదీప్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



# పిల్లలు నెట్‌లో ఏం చూస్తున్నారు!



**ఇంటర్నెట్ యుగం.. ఆటలు, నేర్చుకోవడం అన్ని ఆన్‌లైన్‌లోనే! వేగాన్ని అందిపుచ్చుకుంటున్నారు అనుకుంటున్నాం. కానీ ఓ అమ్మ కోణంలో చూడండి. పిల్లల కళ్లు ఎక్కడ పాడవుతాయో.. అసలు వాళ్లు చేసే కంటెంట్ వయసుకి తగ్గదేనా అన్న భయం! తల్లిగా అది రిచాకీ పరిచయమే. అందుకే పరిష్కారం చూపి.. అమ్మల మనసునీ గెలుచుకుంటోంది.**

ఓ రోజు తనతో పనిచేసే సహోద్యోగి. చాటుగా కళ్లు తుడుచుకోవడం చూసింది రిచా. ఏమైందని కదిలిస్తే.. 'నా పాప నాకు దూరమవుతోంది' అంటూ భోరుమందామె. ఆమెకి పన్నెండేళ్లమ్మాయి ఉంది. ఆన్‌లైన్ తరగతుల కోసమంటే ట్యాబ్ కొనిచ్చారు. ఆటలు, సినిమాలు అన్నీ దానిలోనే! కొన్ని అభ్యంతరకర సీన్లు వగైరా వస్తే ఇబ్బంది పడేదా తల్లి. సోషల్ మీడియాలో తెలియని వాళ్లతో మాట్లాడుంతోంటే భయమేసి, అలాంటివేం రాకుండా తీయించేసింది. నాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారంటూ ఆ అమ్మాయి గోల. తను టీనేజర్. చిన్న పిల్లలూ తెలిని వెబ్‌సైట్లలోకి వెళుతున్నారు. కట్టడి చేయడం తెలియట్లేదని మరికొందరు బాధపడటం చూసి రిచాకి భయమేసింది. తనూ ఓ తల్లే మరి. బ్లాకింగ్ ఏసేప్పుడు నెగెటివ్ కామెంట్లు ఆమెనీ పలకరించేవి. తను పట్టించుకునేది కాదు. కానీ పిల్లలు అలా కాదు. ఆటలు, కార్టూన్లలో హింస, స్కామ్‌లు, అభ్యంతరకర సన్నివేశాలు, నెగెటివిటీ చూశాక ప్రమాదం అనిపించిందామెకు. దీనికి పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది రిచా. ఏడాదిపాటు ప్రమాదం అనిపించిందామెకు. దీనికి పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది రిచా. ఏడాదిపాటు పరిశోధనలు, ప్రయోగాలు చేశాక 2022లో 'హ్యాపీనెట్జ్ ప్రారంభించింది. కేవలం సాఫ్ట్‌వేర్, యాప్‌లు సరిపోవడం లేదని నా పరిశోధనలో అర్థమైంది. అందుకే యూజర్ ఫ్రెండ్లీగా నేరుగా ఇంటర్నెట్ రూటర్‌కి అమర్చేలా ఒక పరికరాన్ని తయారుచేశా. ఇది ఎఐ, మెషిన్ లెర్నింగ్ సాయంతో నాలుగు దశల్లో వెబ్‌సైట్లను వడపోస్తుంది. అన్ని విధాలా క్షేమం అనుకున్నవే కనిపిస్తాయి. పెద్దవాళ్ల ఫోన్‌కి కనెక్ట్ అయ్యుంటుంది కాబట్టి, పిల్లలు ఏదైనా యాప్‌ని ప్రయత్నించాలన్నా వాళ్ల అనుమతి కావాలి. పిల్లలు వినియోగించే సమయాన్ని నిర్దేశించొచ్చు. దీంతో పిల్లలు ఏం చూస్తున్నారో అన్న బెంగ. ఎక్కువ సేపు ఫోన్ చూస్తున్నారు. మాన్పించడం ఎలాగన్న తలనొప్పి ఉండవు. చాలామంది తల్లులకు పిల్లలు దూరమవుతారన్న బెంగ పోయింది. మామధ్య ఇంటర్నెట్‌కి సంబంధించి గొడవలు తగ్గాయి అని వాళ్లు అంటోంటే చాలా ఆనందమేస్తోంది అంటోంది రిచా. ఈ పరికరం 11 కోట్లకుపైగా వెబ్‌సైట్లను మానిటర్ చేయడమేకాదు సురక్షితం కాని రెండు కోట్ల వెబ్‌సైట్లను బ్లాక్ చేసిందట. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన సమాచారం అందించాలన్న ఆమె ప్రయత్నం మంచి ఆలోచనే కదూ ! అంతర్జాలాన్ని అందిపుచ్చుకున్న తొలి తరం వాళ్లలో రిచా సింగ్ ఒకరు. సాంకేతిక విద్యను అభ్యసించిన అమ్మాయి. దీనిలో భవిష్యత్తు తప్పక ఉంటుందని గ్రహించింది. ఆ నమ్మకమే దేశవ్యాప్తంగా ఆమెకి గుర్తింపును తెచ్చిపెట్టింది. రిచాది పుణె. చదివింది మెకానికల్ ఇంజినీరింగ్ అయినా కోడింగ్‌నీ నేర్చుకుంది. పుస్తకాలు చదవడం అన్నా.. వ్యాసాలు రాయడమన్నా రిచాకి ఇష్టం. ఆ ఆసక్తితోనే బ్లాగర్‌గా ఎదిగింది. లక్షల మంది ఫాలోయర్లను సంపాదించుకుంది. ఈమె టెడెక్స్ స్పీకర్ కూడా, దేశవ్యాప్తంగా ప్రముఖ కళాశాలలు, వేదికలపై ప్రసంగాలనీ ఇచ్చింది. అంతేకాదు. బ్లాగర్ల ఇన్‌ఫ్లుయెన్సర్లను ఒక వేదిక మీదకి తెచ్చేలా 2016లో బ్లాగ్‌చాటర్‌ని ప్రారంభించింది. దేశంలోనే అతిపెద్ద బ్లాగర్ల కమ్యూనిటీ ఇది. బ్లాగింగ్‌పై ఆసక్తి ఉన్నవారికి మెంటార్‌షిప్, సోషల్ మీడియా సంపాదన అవకాశాలు చూపడం, ఈ-బుక్ పబ్లిషింగ్, ఆన్‌లైన్ ఫెస్ట్‌ల నిర్వహణ వంటివెన్నో చేస్తుందీ సంస్థ. ఈ క్రమంలో ఎన్నో పురస్కారాలనీ అందుకుంది రిచా. ఓవైపు ఉద్యోగం చేస్తూనే ఇక్కడా విజయం సాధించిందీమె.




# 24వ పాశురం



**అన్ఱి ఇవ్వులకమళన్దాయ్! అడిల్‌పోత్తి,
చ్చెన్ఱంగు తెన్నిలంగై శెత్తాయ్! తిఱల్ పోత్తి,
పొన్ఱ చ్చగడ ముత్తెతాయ్! పుకళ్‌పోత్తి
కన్ఱు కుణిలా వెఱిందాయ్! కళల్‌పోత్తి
కున్ఱు కుడైయా వెడుత్తాయ్! గుణమ్‌పోత్తి
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్‌కైయిల్ వేల్‌పోత్తి.
ఎన్ఱెన్ఱున్ శెవగమే యేత్తిప్పఱై కొళ్వాన్,
ఇన్ఱు యామ్ వన్దోం ఇరంగేలో రెమ్బావాయ్!**

## తిరుప్పావై


ఇరవై నాల్గవ పాట

**ఆనాడు ఈ భూమినంత కొల్చి
అద్భుతంబునముంచె, ఆ దివ్యపాదమున శ్రీమంగళం
శౌర్య రూపము దాల్చి స్వర్ణలంకను చేరి,
రాక్షసాదులు తుంచె,
ఆ భుజ బలమునకు జయమంగళం
కపటి శకటాదుల కాలితో తన్ని
బంతులాడిన ఆ పైడి పాదములకు శుభమంగళం
గోవర్ధనంబెత్తి గోటిపై నిలిపి
గొడుగుగా పట్టిన గొప్పగుణదామునకు శ్రీమంగళం
నీ చేతిబల్లెమునకు శుభమంగళం
నీలిమేఘశ్యామ! నినుకోరి వచ్చితిమి
కరుణతో మము చూడు కమలనాభ
మేము నోచిన మా నోము పండునట్లు.**

**భావం:** బలి చక్రవర్తి దగ్గర నుండి మూడడుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామావతారములో దక్షిణ దిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము. కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్షసుని కాలితో తన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము. అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్లతో పట్టుకుని వడిసెలలో రాయివలె విసిరి వెలగచెట్టు రూపమున నున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం. గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము. గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము. శత్రువులనందరిని చంపిన నీచేతిలోని వేలాయుధమునకు మంగళము. నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. 'పర'యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము. **ఫలం:** శుభప్రదమైన జీవితం. ❑


# ముత్యాల ముగ్గు

15చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు
సరి చుక్కలు





యర్ర, పద్మావతి
బుచ్చిరెడ్డి పాలెం
నెల్లూరు జిల్లా



పద్మావతి గరిమాల



15 చుక్కలు
5 వరుసలు
అటు ఇటు వదిలి
5 వచ్చే వరకు

# కాటుక ఇలా పెట్టుకోవాలట !



**కాటుక వల్ల కంటి అందమే కాదు.. మోము సౌందర్యం కూడా ద్విగుణీకృతమవుతుంది. మరి అలాంటి కాటుక వల్ల కళ్లకు ఎలాంటి ప్రయోజనాలున్నాయి? అసలు కళ్లకు కాటుక ఎలా పెట్టుకోవాలి. పెట్టుకునేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన అంశాలేంటి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి.**

**కంటికి చల్లదనం....** కాటుక.. కళ్లను హైలైట్ చేయడమే కాదు. కంటికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది. రాత్రి పూట కళ్లకు కాటుక పెట్టుకొని పడుకోవడం వల్ల కంటిలో ఉండే మలినాలు తొలగి కళ్లు శుభ్రపడతాయంటున్నారు నిపుణులు.

**పెట్టుకునేటప్పుడు ఇలా .....** కళ్లకు కాటుక పెట్టుకోవడం కూడా ఓ కళే! కాటుక పెట్టుకునేటప్పుడు కొన్ని నియమాలు పాటిస్తే మరింత ఆకర్షణీయంగా కనిపించచ్చంటున్నారు నిపుణులు.

- కాటుక పెట్టుకునే ముందు కళ్లను శుభ్రంగా కడుక్కోవాలి.
- తర్వాత కళ్లను పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజింగ్ క్రీమ్‌తో కళ్ల చుట్టూ మసాజ్ చేసుకోవాలి. ఒకవేళ మీది ఆయిల్ చర్మం అయితే క్రీమ్‌కి బదులు ఫేస్ పౌడర్ ఉపయోగిస్తే సరిపోతుంది. లేదా టిష్యూ పేపర్‌తోనైనా కళ్ల చుట్టూ నీట్‌గా తుడుచుకోవాలి.
- మొదట కంటి కింది రెప్పకు. తర్వాత పై రెప్పకు కాటుక అప్లై చేసుకోవాలి. దీనికోసం మనం ఉపయోగించే కాజల్ టిప్ గట్టిగా, గరుకుగా, కఠినంగా ఉండకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే గరుకుగా ఉంటే కంటి లోపల గుచ్చుకునే ప్రమాదం ఉంది.
- కొంతమందికి కాటుక చేత్తో పెట్టుకునే అలవాటు ఉంటుంది. అలాంటివారు కాటుక పెట్టుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం మరచిపోవద్దు. అలాగే వేళ్లకు గోళ్లు పొడవుగా లేకుండా చూసుకోవాలి.లేదంటే అవి కళ్లల్లో గుచ్చుకుంటాయి.
- బ్లాక్ జెల్ లైనర్ పెట్టుకుంటే కంటి అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసుకోవచ్చు.
- తక్కువ నాణ్యత గల కాటుకను ఉపయోగించడం వల్ల అందులో ఉండే హానికారక రసాయనాలు వివిధ రకాల కంటి సమస్యలను కలుగజేస్తాయి. కాబట్టి నాణ్యమైన కాటుకను ఎంచుకోవడం మంచిది.
- . కాటుక పెట్టుకునే ముందు కళ్లకు ఫేస్‌పౌడర్ అప్లై చేసుకోవాలి. దీనివల్ల కాటుకను ఫేస్ పౌడర్ గ్రహించి మరెక్కడా అంటుకోకుండా, కంటి చుట్టూ ముఖమంతా విస్తరించకుండా జాగ్రత్తపడచు .
- కనురెప్పలు ఆయిలీగా ఉండటం వల్ల కూడా కాటుక విస్తరించే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా ఉండాలంటే కాటుక పెట్టుకునే ముందే ఒక ఇయర్ బడ్‌ని తీసుకున్న కనురెప్పలపై తుడవాలి. ఫలితంగా అక్కడ జిడ్డుదనం పోయి కాటుక విస్తరించకుండా. కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.
- కాటుక పెట్టుకున్న తర్వాత కళ్లను నలపకూడదు. అలాగే కాటుక మరెక్కడా అంటుకోకుండా ఉండాలంటే కాటుక పెట్టుకున్న భాగానికి కాస్త కింది భాగంలో లిక్విడ్ లైనర్‌ని అప్లై చేసుకోవాలి. ఫలితంగా కళ్లకు మంచి లుక్ కూడా వస్తుంది. ❑

# వాకింగ్‌కి వెళ్తున్నారా ?



**కొత్త ఏడాదిలో వ్యాయామం చేయాలి అన్న నియమం పెట్టుకున్నారా? మనలో చాలామంది ఎంపిక నడకే కదూ! శరీరమంతటికీ చక్కని ఎక్సర్‌సైజ్. అయితే ఈ పొరపాట్లు చేయొద్దు మరి.**

- నడకే కదా అని ఏవో ఒక చెప్పులు పర్లేదు అనుకోవద్దు. సౌకర్యంగా ఉండే బూట్లను ఎంచుకోండి. లేదంటే కాళ్ల నొప్పులు వేదిస్తాయి. అంతేకాదు. ఈ ప్రభావం మడమలు, మెకాలి కీళ్లపైనా పడుతుంది. అంటే లాభం లేకపోగా నష్టమన్నమాట.
- ఎలా నడుస్తున్నారు? దాన్ని కూడా చూసుకోవాలి. లేదంటే వెన్నునొప్పి వంటివి బాధిస్తాయి. ముందుకు వంగకుండా శరీరం, తల నిటారుగ ఉండాలి. చేతులను పట్టినట్లుగా ఉంచక కదిలిస్తూ మీ నడక సాగాలి.
- వేగంగా నడిస్తేనే ప్రయోజనం అనుకోకండి. అందుకోసమని పెద్ద పెద్ద అడుగులు వేస్తూ వెళితే కీళ్లు, నడుము నొప్పులొస్తాయి. మరీ నెమ్మదిగా కాకుండా మీకు సౌకర్యంగా ఉన్నంత వేగంలో నడిస్తే చాలు. ఒకేసారి ఎక్కువ దూరాలనూ ఎంచుకోవద్దు. కావాలనుకుంటే క్రమంగా పెంచుకుంటే సరిపోతుంది.
- వ్యాయామాలకు ముందు వార్మప్‌లు చేస్తా కదా! ఇది నడకకీ వర్తిస్తుంది. వాకింగ్‌కి ముందు చిన్నపాటి స్ట్రెచ్‌లు చేయండి. ఇది శరీరాన్ని సిద్ధం చేయడమే కాదు. నొప్పులు వంటివి దరిచేరకుండానూ కాపాడుతుంది. అలాగే వెంట నీళ్లసీసాని మరవొద్దు. మధ్యమధ్యలో కొన్ని నీళ్లని తాగితే నడక పూర్తయ్యాక నీరసం వంటివి దరిచేరకుండా ఉంటాయి. ❑

# తేనె మిఠాయి



**కావలసిన పదార్థాలు:**
బియ్యం- కప్పు,
మినపప్పు-పావుకప్పు
బేకింగ్‌సోడా-
పావుటీస్పూను, ఆరెంజ్
రెడ్‌వుడ్‌కలర్- పావు
టీస్పూను, పంచదార-
పావుటీస్పూను,
నూనె-వేయించడానికిసరిపడా, పంచదార
లేదా కొబ్బరితురుము- పావుకప్పు

**తయారుచేసే విధానం:** బియ్యం, పప్పు కడిగి మూడునాలుగు గంటల నానబెట్టాలి. నీళ్లు వంపేసి మరీ మెత్తగా కాకుండా రుబ్బాలి. అందులోనే బేకింగ్ సోడా, ఫుడ్ కలర్ వేసి కలపాలి. ఓ గిన్నెలో పంచదార వేసి, నీళ్లు పోసి మరిగించాలి. సిమ్‌లో పదిమినిషాలు ఉంచి, నిమ్మరసం కలిపి దించాలి. మరో స్టవ్‌మీద బాణలి పెట్టి నూనెపోసి వరిగాక పిండి ముద్దని చిన్న ఉండల్లా చేసి బూరెల మాదిరిగానే వేయించి తీసి పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి పంచదార లేదా కొబ్బరితురుమలో దొర్లించి తీయాలి. ❑


# వ్యాధినిరోధకంగా హోమియో..

**వ్యాధినిరోధకంగా హోమియో మందు వేసుకున్నా, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహార పానీయాలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. అందులో భాగంగా మిటమిన్-సి సమృద్ధిగా లభించే బత్తాయి. కమలా పండ్లు తినాలి. అల్లం రసం, నిమ్మరసం తరచుగా తాగాలి.**



కొత్త వైరస్ ఏదో వచ్చి ప్రాణాలు తీసేస్తోం దని తెలిస్తే చాలు.. అందరూ బెంబేలెత్తి పోతుంటారు. కానీ, ప్రాణాంతక పరిస్థితి ఏర్పడటానికి వచ్చిపడిన వైరస్ కాదు, మనుషుల్లో వ్యాధినిరోధక శక్తి బాగా తగ్గిపోవడమే అసలు కారణం. ఆ శక్తిని నిలకడగా ఉంచుకోవడం, ఇంకా పెంచుకునే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగానే ఉంటున్నారు. ఆ మాటకొస్తే కలుషితమైన ఆహార పానీయాలు, వాతావరణ కాలుష్యం వ్యాధి నిరోధక శక్తిని బాగా తగ్గిస్తున్నాయి. విదేశాల్లో అయితే సూర్యరశ్మి కూడా సరిగా లభ్యంకాక వ్యాధినిరోధక శక్తి తగ్గిపోతోంది. దాని పరిణామంగానే కొన్ని రకాల వైరస్‌లకు వణికిపోయే పరిస్థితి ఏర్పడు తోంది. ఇప్పుడు మానవాళిని భయాందోళలనకు గురిచేస్తున్న కరోనా వైరస్ విషయంలో అదే జరుగుతోంది. ఈ స్థితిలో ఎవరైనా చేయవలసింది ఒక్కటే. వ్యాధినిరోధక శక్తిని బాగా పెంచుకోవడం. కరోనా వైరస్ సోకిన వారిలో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ప్రధానంగా కనిపిస్తాయి. అయితే, శ్వాసకోశానికి సంబంధించిన వ్యాధి సోకినా ఈ లక్షణాలే కనిపిస్తాయి. అందువల్ల వ్యాధి నిర్ధారణ పరీక్షల కనిపిస్తాయి. అందువల్ల వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా వైరస్‌ను గుర్తిస్తే తప్ప అది కరోనాయే అని నిర్ధారణకు రావడం సాధ్యం కాదు. వైరస్ సోకిన తర్వాత చికిత్సలు తీసుకోవడం అంతా వేరు. అసలు వైరస్ సోకకుండా నిరోధించే ప్రయత్నం అన్నింటికన్నా ముఖ్యం. ఆ దృష్టితోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక హోమియో మందును ఆమోదించింది. ❑

# ప్రేమో.. మోసమో గుర్తించండి..



**తమ ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా, మానసికంగా కుంగదీసేలా ఉండటంతో ఇక ఆ బంధానికి ముగింపు పలకాలనుకుంటోంది. కొందరు అమ్మాయిలు. .** ఇదే పరిస్థితి మీకు ఎదురైనా ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడొద్దంటారు నిపుణులు.

మనసుకి ముసుగేసుకోవద్దు. స్వేచ్ఛగా ప్రేమ పక్షుల్లా ఎగురుదామని కబుర్లెన్నో చెప్పిన స్నేహితుడు నెమ్మదిగా ఆ స్వేచ్ఛనే హరించడం మొదలుపెడతాడు. తను చెప్పినట్లే వినాలని, లేదంటే మాట్లాడుట, కలవడం మానేస్తానని బ్లాక్‌మెయిల్ ప్రారంభిస్తాడు. లేదా అప్పటివరకూ ఎంతో ప్రేమ చూపించిన వ్యక్తి ఆకస్మాత్తుగా దూరం పెడతాడు. అయినా సరే, ఆ బంధాన్ని వదులుకోలేక, మనసుకి ముసుగేసుకునే ప్రయత్నం చేస్తారు కొందరు. ఇలా చేయొద్దు. ఇది మీ భవిష్యత్తుకి మరింత ప్రమాదం. వాస్తవాల్ని అంగీకరించండి. వీలైనంత త్వరంగా అతడి ఆలోచనల నుంచి బయటపడటానికి ప్రయత్నించండి.

**ఆత్మాభిమానాన్ని వదిలిపెట్టొద్దు..** అప్పటివరకూ ప్రేమ కురిపించన వ్యక్తి.. తిరస్కరిస్తుంటే తట్టుకోవడం కష్టమే. అలాగని అవమానాలు పడుతూ, ఆత్మాభిమానాన్ని చంపుకంటూ ఎందుకుండాలి? ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఇష్టమే కాదు. నమ్మకమూ ఉండాలి. అప్పుడే ఏ బంధమైనా నిలుస్తుంది. మీ భావోద్వేగాలు, ఆలోచనలకు విలువ నివ్వకపోవడం, మీ పట్ల అనుచితంగా ప్రవర్తించడం వంటివి చేస్తోంటే బేలగా మారి ఏడవకండి. మీ ఆత్మాభిమానాన్ని వీడకుండ ఏదైనా వ్యాపకంపై మళ్లించుకుని అతడికి దూరమవ్వండి. మిమ్మల్ని మీరు కాపాడుకోండి .

**హద్దులు గీయండి....** మానసికంగా ఒకరికొకరు దగ్గర ఉన్నప్పుడే ప్రేమ నిలబడుతుంది. తాత్కాలిక ఆకర్షణలు, మూలమవుతాయి. మీ రిలేషన్ ఎలాంటిదో తరచి చూసుకోండి. ఎంత అభిమానం పెంచుకున్నా.. హద్దులు దాటొద్దు ఎమోషనల్‌గా మిమ్మల్ని నియంత్రించాలనుకునే అవకాశాన్ని ఇవ్వొద్దు. అవతలివారి ప్రవర్తన ఇందుకు భిన్నంగా ఉంటే నిక్కచ్చిగా గిరి గీయండి. అలాకాకుండా ప్రతి తప్పునీ క్షమిస్తూ, మీ మనసుకి కారణాలు చెప్పుకొంటూ మిమ్మల్ని మీరు మభ్యపెట్టుకుంటే మీ భవిష్యత్తు ఇబ్బందుల్లో పడొచ్చు. ఒకవేళ మీరు ఈ విష వలయం నుంచి బయటపడాలనుకుంటే కౌన్సెలర్ల సాయమూ తీసుకోవచ్చు. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com



## వరల్డ్‌కప్‌కు ముందు అఫ్ఘాన్‌తో టి20 సిరీస్

### 11న మనాలిలో తొలి టి-20

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను ముగించిన టీమిండియా సొంతగడ్డపై ఈనెల 11నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టి20ల సిరీస్‌కు తలపడుతోంది. రోహిత్‌కెప్టెన్సీలోజట్టు ఇప్పటికే సిద్ధం అయింది. జూన్‌లో టి20 ప్రపంచకప్ జరగనున్న క్రమంలో ఆఫ్ఘన్‌సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. మెగాటోర్నీకి ముందు ఆడే ఏకైక టి20 సిరీస్ ఇదేకావడంతో ఆఫ్ఘనిస్తాన్‌లోకూడా ఉత్కంఠ ఉంది. 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయ్యారు. అజిత్ అగార్కర్ ఆధ్వర్యంలోని బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ప్రకటించింద.ఇ కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలక్షన్‌కమిటీ వీరితోపాటే సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండాన, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలకు కూడా విశ్రాంతి ఇచ్చింది. ఇషాన్‌కిషన్‌కూడా దూరంగానే ఉన్నాడు. ఆతనిస్థానంలో వికెట్‌కీపర్‌సంజూశాంసన్ వచ్చాడు. కోహ్లీ రోహిత్‌ల రీ ఎంట్రీ నేపథ్యంలో తుదిజట్టు ఎలా ఉంటుందనేదే ఆసక్తిగా ఉంది. 11వ తేదీ మొహాలి వేదికగా జరిగే తొలిటి20లో ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి దిగవచ్చని అంచనా. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తోపాటు తొలిబంతినుంచే హిట్టింగ్‌చేసే సామరథ్యం యశస్వికి ఉండటంతో గిల్‌కు బదులు ఆతడికే ఛాన్స్ ఇస్తారు. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీన ఆలుగోప్లేస్‌లో గిల్‌తోపాటు తిలక్‌వర్మ, శివమ్‌దూబేల్లో ఒకరు ఆడతారు. తుది అంచనా జట్టుగా చెప్పుకుంటే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్/శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శివమ్‌దూబే/తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేష్‌శర్మ, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్‌లు ఉంటారని చెప్పుకోవచ్చు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇద్దరు యువషూటర్లు



**న్యూఢిల్లీ:** భారత యువ షూటర్లు వరుణ్ తోమర్, ఈషాసింగ్‌లు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. ఇండోనేసియాలోని జకార్తాలో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో భారత యువషూటర్లు వరుణ్‌తోమర్, ఈషా సింగ్‌లు బంగారుపతకాలు సాధించారు. పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ ఈవెంట్‌లోపురుషులవిబాగంలో వరుణ్, మహిళల విభాగంలో ఈషా మొదటిస్థానంలో నిలిచి ఒలింపిక్స్ బెర్త్‌లు ఖరారుచేసుకున్నారు. ఈ ఏడాదిజులై ఆగస్టునెలల్లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేభారత షూటర్ల సంఖ్య వీరిద్దరితో 15కి పెరిగింది. 20 ఏళ్ల వరుణ్ 239.6 పాయింట్లతో తొలిస్థానంలోన ఇలిచాడు. అర్జున్‌సింగ్ చీమా 237.3 పాయింట్లుతో రజతం అందుకున్నాడు. మంగోలియా షూటర్ ఎంక్‌తైవాన్ 217.2 పాయింట్లతో కాంస్యపతకాన్ని గెలిచాడు. ఈషాసింగ్ 243.1 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకుంది. పాక్‌కు చెందిన షూటర్ కిష్మలాతలత్ 236.3 పాయింట్లుతో రజతం భారత్‌కు చెందిన రిథమ్ సాంగ్వాన్ 214.5 పాయింట్లతో కాంస్యపతకాలుసాధించారు. 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ టీమ్ విబాగంలో తోమర్ 586, అరుట్జన్ 579, ఉజ్వల్‌మాలిక్ 575 పాయింట్లతో మొత్తం 1740 పాయింట్లు సాధించి బంగారుపతం అందుకున్నారు. ఇరాన్‌జట్టుకు రజతం, కొరియా బృందానికికాంస్యపతకాలు దక్కాయి. ఈషాసింగ్, రిథమ్, సురభిరావుబృందం 1736 పాయింట్లుతో కూడా టీమ్ విభాగంలో స్వర్ణం అందుకుంది. సోమవారం ఒక్కరోజే భారత్ ఆరుపతకాలు సాధించింది.

### అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ-ఆర్డిటి, ఫౌండేషన్ లాలిగా సహకారంతో

## ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్


### అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్-ఇన్‌స్పైర్ కప్, బాలికలకు ఒక జాతీయ స్థాయి వేదికను అందించడమే లక్ష్యం

**ఫాస్ట్ అండ్ అఫ్ న్యూట్రిషన్ భాగస్వామి బ్యాంకు ఆఫ్ బరోడా నగదు బహుమతి భాగస్వామి**

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్డిటి యొక్క అభివృద్ధి కోసం క్రీడల విభాగం అయిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఫౌండేషన్ లాలిగా సహకారంతో, భారతదేశం అంతటా అభివృద్ధి చెందుతున్న బాలికల కోసం అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఇన్‌స్పైర్‌కప్ మూడవ ఎడిసన్‌ను అనంతపురం క్రీడా గ్రామంలో 2024 జనవరి 3 నుంచి 7వ తేది వరకు నిర్వహించింది. ఆర్డిటి, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ద్వారా నిర్వహించబడే ఇన్‌స్పైర్ కప్ వార్షిక ఫుట్ టోర్నమెంట్‌ను లాలిగా ఫౌండేషన్ భాగస్వామ్యంతో, ప్రతిభావంతులైన బాలికలకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించడానికి వేదికను సృష్టించి, చాలా మంది బాలికలను ఫుట్‌బాల్‌ను కొనసాగించేలా ప్రోత్సహిస్తుంది. ఇన్‌స్పైర్ కప్‌మొదటి ఎడిషన్‌ను 2022 లో ఐదు జట్లతో నిర్వహించగా, గత సంవత్సరాలుగా టోర్నమెంట్ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ మూడవ ఎడిషన్‌లో భారతదేశం నలుమూలల నుంచి 8 జట్లు పాల్గొన్నాయి. ఇన్‌స్పైర్ కప్ యొక్క మొదటి రెండు ఎడిషన్‌లలో కంపాషన్ ఎఫ్‌సి ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మూడవ ఎడిషన్ ఫైనల్స్‌లో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టు కంపాషన్ ఎఫ్‌సిజట్టుని 3-0తో ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీలో ఎఫ్‌సి (గోవా), లిబర్టీ లేడీస్ (తమిళనాడు), లైఫ్‌స్పోర్ట్స్ (తమిళనాడు), నాంది (గుజరాత్), గుజరాత్ స్పోర్ట్స్ స్కూల్ గుజరాత్), అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఆంధ్రప్రదేశ్), మహిళ జన్ అధికార సమితి (రాజస్థాన్), అనంతపురం యునైటెడ్ (ఆంధ్రప్రదేశ్) అనే 8 జట్ల నుంచి మ ఒత్తం 144 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఇన్‌స్పైర్ కప్ యొక్క మూడవ ఎడిషన్‌లో నగదు బహుమతి భాగస్వామి, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు భారతదేశంలోని ప్రముఖ పోషకాహార రబాండ ఫాస్ట్ అండ్‌ఆఫ్ న్యూట్రిషన్ భాగస్వా మిగా టోర్నమెంట్‌కు సహకారం అందించాయి. భారతదేశం అంతటా బాలికల అకాడమీలు, బాలికల క్లబ్‌ల కోసం నాణ్యమైన పోటీ వేదికను సృష్టిస్తూ, ఇన్‌స్పైర్‌కప్ భారతదేశంలోని మహిళల ఫుట్‌బాల్‌ను అభి వృద్ధి చేయడంలో అడుగులు వేస్తోంది. రౌండ్-రాబిన్ లీగ్, నాకౌట్ ఫైన ల్ ఫార్మాట్‌లలో నిర్వహించబడే ఈటోర్నమెంట్ సాంస్కృతిక మార్పి డి యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పడానికి 4-ఎ-సైడ్ మినీ- ఫుట్‌బాల్‌గేమ్, అనంతపురంజిల్లా, రాప్తాడు గ్రామంలోని ఆమె హస్త కళల కేంద్రంలోని వస్తువుల సందర్శన వంటి పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా అవకాశం కల్పిస్తుంది. టోర్నీ గురించి ఏఎస్ఏ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో జట్ల శక్తి వంతమైన, అద్భుతమైన ఆటను చూసి చాలా సంతోషిస్తున్నాము. ఇన్‌స్పైర్ కప్ రెండు సంవత్సరాల క్రితం 5 జట్లతో ప్రారంభమైంది. కొత్త జట్ల కొత్త జట్ల చేరికతో ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతూ ఉంది. క్రీడాకారిణుల నాణ్యతలో చాలా మంది మెరుగుదలని చూస్తున్నాము. సవాళ్లు ఉన్నప్పటికీ ప్రతి జట్టు ఎంతో కృషి చేసి భాగస్వామ్యులు అయినందుకు, నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గెలుపొందిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ టీమ్‌కి అభినందనలు అని అన్నారు. విజేత : అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ 3-0తో కంపాషన్ ఎఫ్‌సిని ఓడించి టోర్నమెంట్‌ను గెలుచుకుంది. ఏఎస్ఏ జట్టుకు చెందిన సాయి వర్షిత 3 గోల్స్ చేసింది. బెస్ట్ గోల్ కీపర్-స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ టీమ్ నుంచి ప్రిషా ఠాక్కర్, బెస్ట్ డిఫెండర్-అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుకు చెందిన యష్నశ్రీ, బెస్ట్ ప్లేయర్-కంపాషన్ ఎఫ్‌సి టీమ్ నుంచి ఫాతిమా, టాప్‌స్కోర్ర్-కంపాషన్ ఎఫ్‌సి జట్టు నుంచి పర్ల్ ఫెర్నాండెజ్ టోర్నమెంట్ మొత్తంలో 17 గోల్స్ చేసింది.



ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్ కార్యక్రమంలోని దృశ్యం



## ఐపిఎల్2024 కోసం హార్ధిక్ కఠోర శ్రమ

**బెంగళూరు:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ గాయం కారణంగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీ మధ్యలోనే తప్పుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి జట్టుకు హార్దిక్ దూరంగానే ఉన్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌కు, దక్షిణాఫ్రికా పర్యటన కూడా పాండ్యా వదిలేసాడు. జనవరి 11నుంచి ఆఫ్ఘన్‌సిరీస్‌కు కూడా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. చీలమండ గాయంనుంచి హార్ధిక్ ఇపుడిపుడే కోలుకుంటున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్‌తో రీ ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఎన్సీయేలో ఉన్న హార్ధిక్ పూర్తిఫిట్‌నెస్‌నున తిరిగిపొందేందుకు తీవ్రంగా కష్టపడుతున్నాడు. తాజాగా జిమ్‌లో కసరత్తులుచేసునతన్న విడియోను హార్ధిక్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై విడుదలచేసాడు. బరువులు ఎత్తుతూ కఠోర సాధనచేస్తున్నాడు. ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా వ్యవహరించనున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్ మినీవేలానికి ముందు హార్ధిక్‌నను గుజరాత్‌నుంచి ముంబయి ఫ్రాంచైజీట్రేడ్‌చేసిఅందరినీ ఆశ్చర్యపరిచింది.

## ఐపిఎల్‌కు సూర్యకుమార్ దూరం

### జర్మనీలో ఆపరేషన్‌కు వెళుతున్న స్టార్‌క్రికెటర్

**ముంబయి:** ఐపిఎల్ 2024 ప్రారంభానికి ముందు ముంబయి ఇండియన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. టి20 టీమిండియా తాత్కాలిక కెప్టెన్ ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ గాయంతో ఐపిఎల్‌లో కొన్ని మానయచ్‌లకు దూరం అయ్యే ఛాన్స్ ఉంది. దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌సందర్భంగా సూర్యకుమార్ చీలమండకు గాయమయింది. గాయం తర్వాత దక్షిణానరఫికాలో మిగిలినమ్యాచ్‌లకు దూరం అయిన సూర్య ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరం అయ్యాడు. ఆతడు లేకుండానే టీమిండియా ఆఫ్ఘనిసానతన్‌తో టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం హెర్నియాతో బాధపడుతున్న సూర్యకుమార్ త్వరలో జర్మనీలో ఆపరేషన్ చేయించుకోనున్నట్లు తేలింది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు వైద్యనిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఆతడు కోలుకుంటున్నాడు. రెండుమూడురోజుల్లోనే జర్మనీకివెళ్లి శస్త్రచికిత్స చేయించుకుంటాడని అంచనా. ఆతడు కోలుకునేందుకు రెండుమూడునెలల వ్యవధి పడుతుంది. దీంతో ఆతడు రంజీట్రోఫీలో ముంబయి తరపున ఆడటంలేదు. ఐపిఎల్ 2024లో కొన్ని మ్యాచ్‌లు కూడా దూరం అయ్యే ఛాన్స్ ఉందని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి.





## బంగ్లా ఎంపిగా క్రికెట్ కెప్టెన్ షకీబ్

**ఢాకా:** బంగ్లాదేశ్‌క్రికెట్ జట్టు కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌రెండో ఇన్నింగ్స్ ప్రారంబించాడు. బంగ్లాదేశ్‌పార్లమెంటుకుజరిగిన ఎన్నికల్లో షకీబ్ అల్‌హసన్ గెలిచాడు. షేక్ హసీనా ఆధ్వర్యంలోని అవామీ లీగ్‌పార్టీతరపున మగురా-1 నియోజకవర్గంనుంచి పార్లమెంట్‌కు పోటీచేసి విజయం సాధించారు. 36 ఏళ్ల షకీబ్‌కు ఈ ఎన్నికలోన 1,85,388 ఓట్లువచ్చాయి. సమీపప్రత్యర్థి బంగ్లాదేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కాజీ రెజాల్‌హుస్సేన్‌కు 45,993 ఓట్లుమాత్రమే వచ్చాయి. ఎన్నికల్లో గెలిచిన షకీబ్ ఇకక్రికెట్‌కు గుడ్‌బై చెపుతాడా లేదా అనేది అతడే స్వయంగాప్రకటించాలి. అయితే షకీబ్‌కు హసీనా ప్రభుత్వంలో మంత్రిపదవి సైతం లభించవచ్చన్న ఊహాగానాలు వెలువడ్డాయి.

## డ్రగ్స్ ఆరోపణలు అవాస్తవం: మస్క్

**వాషింగ్టన్, జనవరి 8:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తరచుగా డ్రగ్స్ తీసుకుంటారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. అనేకసార్లు పరీక్షలు చేయించుకున్నానని, ఇప్పటి వరకూ తన శరీరంలో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లను గుర్తించలేదని తెలిపారు. అసలేం జరిగిందంటే.. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో ఎలాన్ మస్క్ తరచుగా పాల్గొంటూ, నిషేధిత డ్రగ్స్‌ను తీసుకుంటున్నారని అమెరికాకు చెందిన నివేదికలు కొన్ని కథనాలు వెలువరించాయి. ఈ కథనాన్ని మస్క్ ఎక్స్ ఖాతాలో ట్యాగ్ చేస్తూ 'గతంలో రోగన్‌తో ఒకసారి సేవించానని అంగీకరిస్తాను. నాసా అభ్యర్థన మేరకు మూడేళ్లుగా నేను పరీక్షలు చేయించుకుంటున్నా. ఇప్పటి వరకు నా శరీరంలో డ్రగ్స్, మద్యానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదు' అని ట్వీట్ చేశారు. 2018లో అమెరికన్ పాడ్‌కాస్టర్ జో రోగన్ షోలో మస్క్ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన గంజాయి పీల్చిన ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై స్పేస్‌ఎక్స్ సంస్థను నాసా లిఖితపూర్వక వివరణ కోరింది. ఫెడరల్ చట్టాల ప్రకారం తమ సంస్థను డ్రగ్స్ రహిత కార్యాలయంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ స్పేస్ ఎక్స్ లేఖ రాసినట్లు వార్తలు వెలువడ్డాయి.



## కేజీ బేసిన్‌లో ఓఎన్‌జిసి చమురు ఉత్పత్తి షురూ

**న్యూఢిల్లీ, జనవరి 8:** ప్రభుత్వ రంగ సంస్థ 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జిసి)' బంగాళాఖాతంలోని 'కృష్ణా గోదావరి బేసిన్ డీప్ సి' ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తి ప్రారంభించింది. కేజీ- డీడబ్ల్యు ఎస్- 98/2 బ్లాక్‌లోని క్లస్టర్-2 ప్రాజెక్ట్ నుంచి ఉత్పత్తి మొదలైనట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ వెల్లడించారు. దీన్ని క్రమంగా పెంచుతామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నుంచి ప్రస్తుతం రోజుకు ఎంత ఉత్పత్తి జరుగుతోందనే విషయాన్ని మాత్రం హర్దీప్ సింగ్ వెల్లడించలేదు. కానీ రోజుకు 45వేల బ్యారెళ్ల చమురు, 10 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. 'కేజీ-డీడబ్ల్యుఎన్--98/2 బ్లాక్ ప్రాజెక్ట్‌తో జాతీయ చమురు ఉత్పత్తిలో 7శాతం, సహజవాయువు ఉత్పత్తిలో 7శాతం అదనంగా జతవుతుంది' అని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం దేశ ఇంధన రంగంలో గొప్ప ముందడుగని ప్రధాని మోడీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్లస్టర్-2లో చమురు ఉత్పత్తి 2021 నవంబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కొవిడ్ మహమ్మారి వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. సముద్రగర్భం నుంచి చమురును వెలికి తీసేందుకు అర్మడ స్టెర్లింగ్-4 అనే 'ఫ్లోటింగ్ వెసెల్'ను ఓఎన్‌జిసి రంగంలోకి దింపింది. ఈ వెసెల్ యాజమాన్యంలో 70శాతం 'షాపూర్‌జీ పల్లోంజీ ఆయిల్ అండ్ గ్యాస్', 30శాతం మలేసియాకు చెందిన బుమి అర్మడ కంపెనీ చేతిలో ఉంది. దీన్ని 2023 జనవరి 2 నుంచే సిద్ధంగా ఉంచారు. కేజీ బేసిన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కేజీ-డీ6 బ్లాక్ పక్కనే ఓఎన్‌జిసికి చెందిన కేజీ-డీడబ్ల్యుఎన్-98/2 బ్లాక్ ఉంది. ఇక్కడ పలు ప్రాంతాల్లో చమురు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని మూడు క్లస్టర్లుగా విభజించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు ఈ వారంలో వెలువడబోయే టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 670 పాయింట్లు క్షీణించగా, నిఫ్టీటన 197 పాయింట్లు కోల్పోయింది. ఉదయం 72,113 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచి కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 71,301 పాయింట వద్ద కనిష్టస్థాయికి పడిపోయింది. చివరికి 670.93 పాయింట్లు కోల్పోయి 71,355.22 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 21,492-21,492 పాయింట్ల మధ్య ట్రేడయి, చివరికి 197.80 పాయింట్లు నష్టపోయి 21,513 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.14గా నిలిచింది. అదానీ పోర్ట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఓఎన్‌జిసి, హీరోమోటోకార్ప్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు పుంజుకున్నాయి. యుపిఎల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, దివీస్ ల్యాబ్స్, బ్రిటానియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## తమిళనాడులో హ్యూండాయ్ పెట్టుబడులు

**చెన్నై, జనవరి 8:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యూండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా భారీ పెట్టుబడులను ప్రకటించింది. తమిళనాడులో హైడ్రోజన్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ కార్యకలాపాల కోసం తాజాగా 6,180 కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నట్లు సోమవారం వెల్లడించింది. ఇదివరకు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వచ్చే పదేళ్ల కాలంలో 20వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఇది అదనమని పేర్కొంది. తాజా పెట్టుబడులకు సంబంధించి తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్-2024 కార్యక్రమంలో




ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు కంపెనీ తెలిపింది. 'ఈ పెట్టుబడి దేశ స్వావలంబనకు, రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కంపెనీ కట్టుబడి ఉందనేందుకు నిదర్శనమని' హ్యూండాయ్ మోటార్ ఇండియా ఎండి, సిఇఒ అన్సూ కిమ్ అన్నారు. అలాగే హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి, గ్రీన్ ఎనర్జీ భవిష్యత్తుకు ఈ పెట్టుబడులు అవసరమని అన్నారు.

## ఫోన్‌పే, గూగుల్‌పే యూజర్లకు ఎన్‌పిసిఐ చీఫ్ ఝలక్!

**ముంబై, జనవరి 8:** చెల్లింపుల వ్యవస్థలో భారత్ ఓ కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. యుపిఐ ద్వారా కేవలం సెకన్ల వ్యవధిలో నగదు బదలీ చేయడం సులభతరం అయింది. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ వంటి పేమెంట్ మోడ్స్‌కు ధీటుగా నిలబెట్టింది. అయితే ఈ సేవలు ఉచితంగానే అందుకోగలగడం ఓ పెద్ద బెనిఫిట్‌గా చెప్పుకోవచ్చు. దేశ ప్రజలకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చీఫ్ దిలీప్ తాజాగా షాక్ ఇచ్చారు. యుపిఐ ఆధారిత చెల్లింపుల కోసం భవిష్యత్తులో ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని బాంబ్ పేల్చారు. కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి, వినియోగదారుల సంఖ్యను పెంచడానికి, క్యాష్‌బ్యాక్‌ల వంటి ప్రోత్సాహకాలను అందించడానికి సహేతుకమైన ఛార్జీలు విధించబడవచ్చని పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో వారు యుపిఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అందరూ నగదుకు ప్రత్యామ్నాయ చెల్లింపులను అందించడం ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఆమోదాన్ని పెంచడంపై దృష్టిసారించాయన్నారు. బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎన్‌పిసిఐ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఈ లావా దేవీల కోసం ఇండస్ట్రీ ప్లేయర్స్‌కు పరిహారం చెల్లిస్తోంది. దీంతో ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. ఇది వ్యవస్థ వృద్ధికి ఎంతగానో సహాయపడింది. అయితే యుపిఐ సేవలపై ఛార్జీలు విధిస్తే వివాదాలు చెలరేగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పేమెంట్ వ్యవస్థలో లేనిపోని అవరోధాలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## వాణిజ్యం

### పన్ను చెల్లింపులకు క్రెడిట్, డెబిట్ కార్డులు

**ముంబై, జనవరి 8:** దేశంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి విధానాన్ని వ్యాపారులు కూడా విస్తృత స్థాయిలో స్వీకరిస్తున్నాయి. చిన్న వ్యాపారుల నుంచి పెద్దవారి వరకు అనేక మంది ఇప్పటికే దీని కింద నమోదయ్యారు. తాజాగా మోడీ ప్రభుత్వం పన్ను చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా చేసేందుకుప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే వ్యాపారులు తమ పన్నును క్రెడిట్‌కార్డు, డెబిట్ కార్డు ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం దేశంలో 10 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లోని వ్యాపారులకు ఈసౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిఎస్‌టిఎన్ వెల్లడించింది. తర్వాతిదశలో మిగిలిన రాష్ట్రాలకు కూడా దీనికి ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యాపారులు జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఆన్‌లైన్,




ఆఫ్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ పద్ధతుల్లో నెట్ బ్యాంకింగ్, తక్షణ చెల్లింపు సేవలు, యుపిఐ విధానాలు ఉన్నాయి. గత ఐదేళ్లలో దేశంలో జిఎస్‌టి రిజర్న్ దాఖలు చేసేవారి సంఖ్య 65శాతం పెరిగింది. ఏప్రిల్ 2023 నాటికి జిఎస్‌టి రిటర్న్‌లను దాఖలుచేసే వారి సంఖ్య 1.13 కోట్లకు చేరుకుంది. గత నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.64 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన జిఎస్‌టి వసూళ్లు 10 శాతం పెరిగాయి. వ్యాపారులు చెల్లింపులు చేసేందుకు రూపే, మాస్టర్ కార్డు, వీసా, డైనర్స్ కార్డులను జిఎస్టిఎన్ అనుమతిస్తోంది. ఢిల్లీ, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒడిశా, అస్సోం రాష్ట్రాల్లో తొలివిడత కార్డు పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ రాష్ట్రాల్లో ఇకపై జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఇ-చెల్లింపు ఎంపికలో క్రెడిట్, డెబిట్‌కార్డు ఎంపికలు అందుబాటులోకి వస్తున్నాయి. రూ.5కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీలు, వ్యాపారులకు ఇ-ఇన్‌వాయిస్ తప్పనిసరి. ఈ విధానం మార్చి 1, 2024 నుంచి అమల్లోకి రానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.